Pubilshed from Vijayawada

PRGI NO : APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




| విజయవాడ | సంపుటి : 15 | సంచిక : 115 | శుక్రవారం | ఆగస్టు 7, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 15 | Issue No : 115 | Friday | 7 AUGUST 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/- |

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## చేనేతలకు అండగా
# ప్రజా ప్రభుత్వం

- ‘నేతన్న సేవలో’ పథకం కింద ఒక్కో కుటుంబానికి రూ.25 వేలు
- జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చీరాలలో నిధులు విడుదల చేయనున్న సీఎం
- రూ.179 కోట్లతో 71,536 చేనేత కుటుంబాలకు లబ్ధి
- నేతన్న కుటుంబాలతో ముఖాముఖి కానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : నేతన్నల కుటుంబాలకు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ఇప్పటికే ఉచిత విద్యుత్, రాయితీలు, 50 ఏళ్లకే పింఛన్ అందిస్తూ దన్నుగా ఉంటోన్న ప్రభుత్వం... తాజాగా వారి సంక్షేమానికి మరో అడుగు ముందుకేసింది. నేతన్న సేవలో పథకం కింద ఒక్కో చేనేత కుటుంబానికి రూ.25 వేల చొప్పున ప్రభుత్వం జమ చేయనుంది.

2 లో..

7వ తేదీన ‘12వ జాతీయ చేనేత దినోత్సవం’ ను పురస్కరించుకుని ‘నేతన్న సేవలో’ పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నారు. ఈ పథకంలో భాగంగా అర్హత కలిగిన ప్రతి నేతన్న కుటుంబానికి రూ.25 వేల సాయం దక్కనుంది. రాష్ట్ర వ్యాప్తంగా 71,536 కుటుంబాలకు రూ.179 కోట్లను ప్రభుత్వం అందించనుంది. మేనిఫెస్టోలో హామీ ఇవ్వకపోయినా చేనేతల సంక్షేమాన్ని, వృత్తి వారసత్వాన్ని పరిరక్షించే లక్ష్యంతో సర్కారు సాయం అందిస్తోంది.






## స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కండి

### బ్రేకకఫాస్ట్ మీట్‌లో మంత్రులకు లోకేశ్ పిలుపు

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని మంత్రులకు విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. స్థానిక ఎన్నికల్లో కూటమి జయకేతనం ఎగరేసేలా మంత్రులంతా కష్టపడాల్సి ఉంటుం దన్నారు. గురువారం కేబినెట్ సమావేశానికి ముందు మంత్రులతో లోకేశ్ బ్రేక్ ఫాస్ట్ సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల్లో మెజారిటీ స్థానాలను కూటమి అభ్యర్థులు కైవసం చేసుకోవాలన్నారు.

- మిగతా 2లో..

## మాకు అండగా
# ఉండండి..

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి : రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోలీస్ ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ విద్యార్థి, నిరుద్యోగ, యువజన జేఏసీ ప్రతినిధులు మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైయస్ జగన్‌ను గురువారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో కలిశారు.



- పోలీస్ ఉద్యోగాల భర్తీపై వైయస్ జగన్‌ను కలిసిన విద్యార్థి, నిరుద్యోగ, యువజన జేఏసీ
- కనీసం 10 వేల పోలీస్ పోస్టులు భర్తీ చేయాలి
- అభ్యర్థుల వయోపరిమితి 35 ఏళ్లకు పెంచాలి
- నిరుద్యోగులకు అండగా ఉంటాం.. ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం : వైయస్ జగన్ భరోసా

పోలీస్ శాఖలో దాదాపు 20 వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిలో కనీసం 10 వేల పోలీస్ ఉద్యోగాలైనా వెంటనే భర్తీ చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఏపీఎస్‌యూ జేఏసీ కన్వీనర్ ఎంబేటి రామచంద్ర ఆధ్వర్యంలో జేఏసీ ప్రతినిధులు వైయస్ జగన్‌కు వినతిపత్రం అందజేశారు. అదే విధంగా పోలీస్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల వయోపరిమితిని 35 సంవత్సరాలకు పెంచేలా ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలని కోరారు.రాష్ట్రంలో లక్షలాది మంది

2 లో

## విద్యార్థులతో రాహుల్ గాంధీ సభకు
# అనుమతి రద్దు..



- యూపీలో రాజకీయ దుమారం
- విద్యార్థులతో రాహుల్ సభకు అనుమతి నిరాకరణ
- ప్రయాగ్‌రాజ్‌లో రాజకీయ వివాదం
- వర్షాలు, భద్రత కారణమని వివరణ
- బీజేపీపై కాంగ్రెస్ ఆరోపణలు
- భయపడే అనుమతులివ్వడం లేదని వ్యాఖ్య
- నిర్ణయాన్ని తప్పుబట్టిన విపక్షాలు

న్యూఢిల్లీ : ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విద్యార్థులతో నిర్వహించనున్న ‘ఛాత్రోన్ కీ గూంజ్’ కార్యక్రమం చుట్టూ రాజకీయ వివాదం చెలరేగింది. ఆగస్టు 8న ప్రయాగ్‌రాజ్‌లోని కేపీ గ్రౌండ్‌లో జరగాల్సిన సభకు ఇచ్చిన అనుమతిని చివరి నిమిషంలో రద్దు చేయడంతో కాంగ్రెస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. కేపీ గ్రౌండ్ నిర్వ హణ బాధ్యతలు చూసే కాయస్థ పాఠశాల ట్రస్ట్.. భారీ వర్షాలు, భద్రతా పరిస్థితులు, కోర్టు ఆదేశాల కారణంగానే అనుమతి వెనక్కి తీసుకున్నట్లు ప్రకటించింది. అయితే ఇది బీజేపీ ప్రభుత్వ ఒత్తిడితో తీసుకున్న నిర్ణయమేనని కాంగ్రెస్ ఆరోపించింది. విద్యార్థులతో రాహుల్ గాంధీ మాట్లాడకుండా అడ్డుకునే ప్రయత్నం జరుగు తోందని యూపీ కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్ రాయ్ విమర్శించారు.

2 పేజీలో..



## బొండా ఉమా రౌడీలను పోగేసి
# దాడికి పాల్పడ్డారు : పేర్ని నాని

- వైసీపీ దీక్షా శిబిరంపై అధికారమదంతో బొండా ఉమా దాడి చేశారన్న పేర్ని నాని
- ఇలాంటి దాడులు రాష్ట్ర చరిత్రలో మాయని మచ్చలా మిగిలిపోతాయని వ్యాఖ్య
- ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయన్న పేర్ని నాని

2 పేజీలో..

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ : విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో వైసీపీ చేపట్టిన నిరాహార దీక్షా శిబిరంపై టీడీపీ శ్రేణులు దాడి చేసి టెంట్‌ను తొలగించారంటూ మాజీ మంత్రి పేర్ని నాని మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే బొండా ఉమా అధికారమదంతో రౌడీలను పోగేసి ఈ దాడికి పాల్పడ్డారని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర రాజకీయ చరిత్రలోనే అధికార పార్టీ జరుపుతున్న ఇటువంటి దాడులు ఒక మాయని మచ్చగా మిగిలిపోతాయని విమర్శించారు.



## రైతుల కోసం కేంద్రం రూ.23,731 కోట్ల ‘గోబర్‌ధన్’
# పథకం

- పథకానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం
- పశువుల పేడ, వ్యవసాయ వ్యర్థాలకు పెరగనున్న డిమాండ్
- సీబీజీ ఉత్పత్తిని పది రెట్లు పెంచే లక్ష్యం
- సీబీజీకి ప్రభుత్వం మద్దతుతో స్థిర ధర
- కొత్త బయోగ్యాస్ ప్లాంట్లకు రూ.2 కోట్ల వరకు సాయం
- గ్రామీణ ఉపాధి, పెట్టుబడులకు ఊతం

న్యూఢిల్లీ : వ్యవసాయ అవశేషాలు, పశువుల వ్యర్థాలతో అదనపు ఆదాయం పొందేలా రైతులకు కేంద్ర ప్రభుత్వం మరో కీలక అవకాశం కల్పించింది. బయోగ్యాస్ రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా రూ.23,731 కోట్ల వ్యయంతో ‘గోబర్‌ధన్’

- మిగతా 2లో..

## పరామర్శల పేరుతో
# బలప్రదర్శన ఎందుకు?

- జగన్‌పై మంత్రి అనిత విమర్శలు
- పరామర్శల పేరుతో బలప్రదర్శన చేస్తున్నారని ఆరోపణ
- నిందితులను పరామర్శిస్తున్నారని విమర్శ
- జగన్ పర్యటనల వీడియోలు ప్రదర్శించిన అనిత
- అంబులెన్స్‌కు దారి ఇవ్వలేదని వైకాపాపై ఆరోపణ
- పరామర్శల వల్ల ముగ్గురు చనిపోయారని ఆరోపణ
- ప్రజలకు ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్న

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : వైఎస్ఆర్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పరామర్శల పేరిట బలప్రదర్శన చేస్తున్నారని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత విమర్శించారు. ఆయన బయట అడుగు పెడితే విధ్వంసం, అరాచకాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఇలాంటి చర్యలతో ప్రజలకు ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు.

2 పేజీలో..






## పోలవరం-బనకచర్లకు
# కేంద్రం బ్రేక్..
### ఏపీ ప్రతిపాదన వెనక్కి

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రతిపాదించిన పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ప్రాజెక్టుకు సంబంధించిన పర్యావరణ అనుమతుల ప్రతిపాదనను కేంద్ర పర్యావరణ, అడవులు, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ వెనక్కి పంపింది. ఈ విషయాన్ని కేంద్ర పర్యావరణ శాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్ లిఖితపూర్వకంగా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేశారు.కేంద్ర పర్యావరణ శాఖలోని ఎన్విరాన్‌మెంట్ అసెస్‌మెంట్ కమిటీ (ఈఏసీ) నివేదికల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

- పర్యావరణ ప్రతిపాదనను వెనక్కి పంపిన కేంద్రం
- ఈఏసీ నివేదికల ఆధారంగా నిర్ణయం
- ట్రిబ్యునల్ తీర్పుపై అభ్యంతరాలు
- పొరుగు రాష్ట్రాల ఆందోళనలను గుర్తుచేసిన కేంద్రం
- సీడబ్ల్యూసీ అనుమతులు తప్పనిసరని సూచన
- వివాదాల తర్వాతే కొత్త దరఖాస్తు పంపాలని హితవు


1980 గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్ తీర్పుకు ఈ ప్రాజెక్టు రూపకల్పన, నీటి వినియోగ ప్రతిపాదనలు విరుద్ధంగా ఉన్నాయనే అభ్యంతరాలు వచ్చినట్లు వెల్లడించారు. అలాగే తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ప్రయోజనాలపై ప్రభావం

2 లో

# ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు

- దిశ బిల్లు-2019, ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు-2024ల ఉపసంహరణ
- యూడీఏల పునర్వ్యవస్థీకరణకు మంత్రివర్గం ఆమోదం
- రెండు కొత్త ప్రైవేట్ యూనివర్సిటీల ఏర్పాటు
- కొత్త జిల్లాలకు 15 కొత్త డీఈవో పోస్టులు
- అమరావతి క్యాంటమ్ వ్యాలీ ట్విన్ టవర్స్‌కు రూ.1002.49 కోట్లు కేటాయింపు
- వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి

- మిగతా 2లో..



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : పలు కీలక నిర్ణయాలకు ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో 34 అజెండా అంశాలపై చర్చించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ యాక్ట్-2026, ఏపీ పీపీపీ పాలసీ-2026 ముసాయిదాకు మంత్రివర్గం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. దిశ బిల్లు-2019, ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు-2024లను ఉపసంహరించి..

- ఆగస్టు 15న రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ
- సంగారెడ్డిలో లాంఛనంగా ప్రారంభించనున్న ముఖ్యమంత్రి
- అన్ని నియోజకవర్గాల్లో ఏకకాలంలో పంపిణీ కార్యక్రమం
- డెబిట్ కార్డు సైజులో బార్‌కోడ్‌తో రానున్న కొత్త కార్డులు

## తెలంగాణలో కొత్త
# రేషన్ కార్డులు..

2 లో..



ప్రజాభూమి ప్రతినిధి, తెలంగాణ : తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆగస్టు 15న కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించనుంది. సంగారెడ్డి వేదికగా జరగనున్న రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పంపిణీని లాంఛనంగా ప్రారంభించనున్నారు.



## పోలవరం-బనకచర్లకు కేంద్రం బ్రేక్..

పడే అవకాశం ఉందనే అంశాన్ని కూడా ఈఏసీ పరిగణనలోకి తీసుకుంది. ప్రాజెక్టుకు ముందు కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) ద్వారా వరద జలాల లభ్యతపై సమగ్ర అధ్యయనం చేయించాలని కేంద్రం సూచించింది. అంతర్రాష్ట్ర వివాదాలు పరిష్కరించిన తర్వాతే పర్యావరణ అనుమతుల కోసం మళ్లీ దరఖాస్తు చేయాలని స్పష్టం చేసింది. రూ.81,900 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన ఈ ప్రాజెక్టు ద్వారా గోదావరి నుంచి 200 టీఎంసీల వరద జలాలను రాయలసీమకు తరలించాలని ఏపీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీనివల్ల సుమారు 80 లక్షల మందికి తాగునీరు, 3 లక్షల హెక్టార్లకు సాగునీరు అందుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. అయితే కేంద్రం తొలి దశలోనే ప్రతిపాదనను వెనక్కి పంపడంతో ప్రాజెక్టు ముందడుగు తాత్కాలికంగా నిలిచిపోయింది.

# సంపాదకీయం

## ప్రజా సమస్యలపై శ్రద్ధపెట్టని పార్లమెంటు !

పార్లమెంట్ సమావేశాలు నానాటికీ దిగజారి పోతున్నాయి. అధికార, విపక్షాల పట్టుతో సమావేశాలు సాగడం లేదు. గందరగోళం మధ్యనే ప్రభుత్వం బిల్లులు పాస్ చేసుకుంటూ పోతోంది. విపక్షం కూడా తాము పట్టిన కుందేటికి మూడేకాళ్లు అన్నచందంగా సాగుతోంది. చర్చలు జరక్కుండా ప్రజాధనం వృధా చేస్తున్నారు. వర్షాకాల సమావేశాలు కూడా ఎలాంటి పురోగతి లేకుండా ముగింపు దశకు చేరుకున్నాయి. అసలు మోడీ హయాంలో చర్చలు సాగడం లేదని అనుకుంటుంటే విపక్షం అంతకుమించి అన్నట్లుగా పార్లమెంట్ స్తంభనకే పట్టుబుడతోంది. ఇది నిజంగా పార్లమెంట్ చరిత్రలో మాయని మచ్చగా నిలిచిపోవడం ఖాయం. ఎందుకంటే గత కొన్ని ఏళ్లుగా పరిశీలన చేస్తే అసలు చర్చలు సాగడం లేదు. అర్థవంతమైన చర్చలు అస్సలు చేయడం లేదు. విపక్షలు పార్లమెంట్‌లో గందరగోళం సృష్టించి, పార్లమెంట్ బయటు ఆందోళనలు చేస్తున్నాయి. పార్లమెంట్‌లో ఎన్నో అవకాశాలు ఉంటాయి. ఎన్నో రూల్స్ ఉంటాయి. వారు చర్చించాల్సన విషయాలను ఈ పద్ధతిలో చర్చించడం లేదు. కేవలం రాజకీయం క ఓసం రచ్చ మార్గాన్ని ఎన్నుకున్నాయి. ఇకపోతే స్పీకర్ సమర్థతపైనే చట్టసభల్లో సమస్యలపై చర్చ సాగుతుంది. స్పీకర్ నిజాయితీగా, నిష్పక్ష పాతంగా ఉంటే చట్టసభల్లో అర్థవంతమైన చర్చకు అవకాశం ఉంటుంది. అసెంబ్లీ అయినా పార్లమెంట్ అయినా ఇదే వర్తిస్తుంది. గతంలో కాంగ్రెస్ హయాలో అయినా, ఎన్‌డిఎ హయాంలో అయినా చర్చలు ఫలవంతంగా సాగేవి. ప్రతిపక్షాలు ఎక్కడ ఏ సమస్యలు లేవనెత్తుతాయా అని ప్రభుత్వాలు ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేసేవి. నీలం సంజీవరెడ్డి, బలరామ్ జాకడ్, శివరాజ్ పాటిల్, పిఎ సంగ్మా ఇలా ఎందరో స్పీకర్లు సభాధ్యక్షస్థానానికి వన్నె తెచ్చారు. సమస్యలపై చర్చలకు అవకాశం ఇచ్చారు. ఇక్కడ చర్చలంటే విపక్షం నుంచే అన్నది వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే గత 12 ఏళ్లుగా అంటే..మోడీ అధికారం చేపట్టిన తరవాత చట్టసభల్లో అర్థవంతమైన చర్చలకు ఆస్కారం లేకుండా పోయింది. అర్థవంతం కాదు కదా అసలు చర్చలకే ఆస్కారం కనిపించడం లేదు. విపక్షం నుంచి ఎవరైనా లేస్తే..స్పీకర్ మైక్ కట్ చేయడం అలవాటు చేసుకున్నారు. అలాంటప్పడు ప్రజలు ఏమనుకుంటున్నారో ఎలా తెలుస్తుంది.

నిజానికి ప్రభుత్వమే చర్చలకు ఆహ్వానించాలి. తమ పాలనా విధానాలపై ప్రజల్లో ఎలాంటి ప్రభావం ఉందో అన్నది తెలుసుకోవాలి. అయితే మోడీ ప్రభుత్వం సమస్యలపై చర్చలను కోరుకోవడం లేదు. చర్చ జరిగితే సమాధానం ఇవ్వడం, ఇరుకున పడడం ప్రభుత్వానికి ఇష్టం లేదన్నది అర్థం అవుతోంది. ఇలాంటి సందర్భాల్లో స్పీకర్ జోక్యం చేసుకుని ప్రతిపక్ష సభ్యులతో మాట్లాడడం, వారిని అనునయించడం జరిగేది. వారు ఏం కోరుకుంటున్నారో మైక్ ఇవ్వడం ద్వారా తెలుసుకోవచ్చు. కానీ లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా అలాంటి ప్రయత్నాలు చేయడం లేదు. ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ఏదేని సమస్యపై లేచి నిలబడితే మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదన్నది ప్రధాన అరోపణ. కనీసం విపక్షనేతకు గౌరవం ఇవ్వాలన్న ఆలోచన కూడా లేకుండా లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా వ్యవహరిస్తున్నారని విపక్ష సభ్యులు పదేపదే అరోపిస్తున్నారు. సమావేశాలను ప్రత్యక్షం గా వీక్షించే వారికి ఇది స్పష్టంగా కనిపిస్తుంది. ఇక ఈ సీజన్‌లో అసలు విపక్ష సభ్యులు కూడా మాట్లాడకుండా పోడియం వద్దకు రావడం, నినాదాలు చేయడం, వెళ్లిపోవడం అలవాటు చేసుకున్నారు. దీంతో స్పీకర్ కూడా సభను వాయిదా వేసి పోతున్నారు. ఇంత జరుగుతున్నా ప్రధాని మోడీ సభకు హాజరు కావడం లేదు. విద్యార్థుల సమస్యలు కావచ్చు, ఇతర సమస్యలు కావచ్చు..ప్రధాని మాట్లాడడం లేదు. కేవలం సోషల్ మీడియా ద్వారా తన భావాలను వెల్లడిస్తున్నారు. బలాల సంఖ్య ఎలా ఉన్నా విషయం మాత్రం ప్రజలకు కూడా అర్థం అవుతోంది. పార్లమెంట్ సమావేశాలు ఎన్ని రోజులు జరిగినా మొక్కుబడిగా మమ అనిపిస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చ సాగడం లేదు. దేశంలో అవినీతి, అక్రమాలు, నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి అనేక సమస్యలు ఉన్నాయి. సమావేశాల్లో అనేక అంశాలపై చర్చకు అవకాశం ఉంటుంది.కానీ విపక్షాలకు అలాంటి అవకాశం రావడం లేదు. కేవలం ప్రధాని పడికట్టు పదాలతో ఇచ్చే ఉపన్యాసమే ప్రధాన వార్తగా చలామణి అవుతుంది. వికసిత భారత్, ఆత్మనిర్భర భారత్ వంటి పడికట్టు పదాలు తప్ప దేశం పురోగతికి సంబంధించి న అంశాలపై చర్చలకు ఆస్కారం కలగడం లేదు. వాజ్‌పేయ్, పివి నరసింహారావు, రాజీవ్ గాంధీ, మన్మోహన్ సింగ్ ప్రధానులుగా ఉన్న సమయాల్లోనూ పార్లమెంటులో అర్థవంతమైన చర్చలు సాగేవి. కానీ ప్రస్తుతం చర్చలకు ఆస్కారం లేకపోవడంతో విపక్ష ఎంపిలు పోడియం వద్ద ఆందోళన చేయడం, సభనుంచి బయటకు రావడం రివాజుగా మారింది. ఇకపోతే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఈ విషయంలో ఎందుకనో విపక్షం వైపు చూడడం మానేశారు. విపక్ష సభ్యుల ప్రస్తావనలకు స్పందించడం లేదు. ఇది ఆయన ఆత్మ పరిశీలన చేసుకోవాలి. అంతేకాదు...తన వైఖరిని మార్చుకుని ప్రజలకోసం పార్లమెంట్ అన్నది గుర్తించాలి. రాజకీయంగా ఎన్ని విభేదాలు ఉన్నా, పార్లమెంటులో చర్చలు జరగాలి. అర్థవంతమైన చర్చలకు ఆస్కారం ఉండాలి. స్పీకర్ అలాంటి అవకాశం కల్పించాలి. గతంలో పనిచేసిన స్పకీర్లు అనుసరించిన తీరును నడవాలి. అప్పడే పార్లమెంట్ సమావేశాలకు అర్థం ఉంటుంది. అధికార బిజెపి కూడా ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేయడానికి సిద్దంగా ఉండాలి. గత పదేళ్లతో పోలిస్తే 2024 ఎన్నికల్లో బిజెపి బలం గణనీయంగా పడిపోయింది. ఇప్పడు ఎన్‌డిఎ పక్షాల మద్దతుతో కొనసాగుతున్నామని గుర్తించాలి. ఇంకా మభ్య పెట్టే పనులతో ప్రజల్లో మరింత పలచన కాకుండా చూసుకుంటే మంచిది. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సమయంలో ప్రధాని సభకు రావడం మర్యాద. విపక్షాలకు కూడా ఆయన సూచనలు చేయవచ్చు. కానీ మంత్రులతోనే పనికానిచ్చేద్దాఆమంటే సరికాదు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. దీనిని గుర్తించకుంటే ప్రజలు తగిన సమయంలో స్పందిస్తారు.

# మాకు అండగా ఉండండి..

నిరుద్యోగ యువత ఎంతోకాలంగా పోలీస్ ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్నారని జేఏసీ ప్రతినిధులు వైయస్ జగన్ దృష్టికి తీసుకువచ్చారు.

అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగాల భర్తీ విషయంలో ఎలాంటి ముందడుగు వేయకుండా నిరుద్యోగులను గాలికొదిలేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాల కోసం సంవత్సరాల తరబడి శిక్షణ తీసుకుంటూ, ఆర్థికంగా భారాన్ని మోస్తున్న నిరుద్యోగ యువతతో పాటు వారి కుటుంబాలు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని వివరించారు. 2022లో చివరిసారిగా పోలీస్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదలైందని, ఆ తర్వాత ఇప్పటివరకు కొత్త నోటిఫికేషన్ రాకపోవడంతో వేలాది మంది అభ్యర్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. సంవత్సరాలు గడుస్తున్న కొద్దీ ప్రస్తుతం అమల్లో ఉన్న వయోపరిమితి కారణంగా ఎంతోమంది అర్హత కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆలస్యం చేసిన కారణంగా అభ్యర్థులు నష్టపోకుండా వయోపరిమితిని 35 సంవత్సరాలకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. పోలీస్ శాఖలో భారీ సంఖ్యలో ఖాళీలు ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయకపోవడం వల్ల ఒకవైపు నిరుద్యోగ యువతకు అవకాశాలు దూరమవుతుండగా, మరోవైపు పోలీస్ శాఖలో సిబ్బంది కొరత కూడా కొనసాగుతోందని జేఏసీ ప్రతినిధులు తెలిపారు. ఈ నేపథ్యంలో కనీసం 10 వేల పోలీస్ ఉద్యోగాల భర్తీకి వెంటనే నోటిఫికేషన్ విడుదల చేసేలా ప్రభుత్వంపై వైఎస్సార్‌సీపీ తరఫున ఒత్తిడి తీసుకురావాలని కోరారు.



జేఏసీ ప్రతినిధుల సమస్యలను, విజ్ఞప్తులను సావధానంగా విన్న వైయస్ జగన్.. రాష్ట్రంలోని లక్షలాది మంది నిరుద్యోగ యువతకు వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పోలీస్ ఉద్యోగాల భర్తీతో పాటు అభ్యర్థుల వయోపరిమితి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, నిరుద్యోగుల తరఫున అవసరమైన ఒత్తిడి తీసుకొస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వైయస్ జగన్‌ను కలిసిన వారిలో ఏపీఎస్‌యూ జేఏసీ కన్వీనర్ ఎంబేటి రామచంద్రతో పాటు జేఏసీ సభ్యులు వై. గణేష్, జె. నాగార్జున, ఎస్. సాంబశివరావు, వి. గురవారెడ్డి, ఎం. నవీన్, యు. అభిరామ్ తదితరులు ఉన్నారు.

# చేనేతలకు అండగా ప్రజా ప్రభుత్వం

**చేనేత రంగం బలోపేతం దిశగా..** తాజాగా ప్రవేశపెడుతోన్న నేతన్న సేవలో పథకమే కాకుండా ఇప్పటికే అనేక విధాలుగా ప్రభుత్వం లబ్ధి చేకూరుస్తోంది. చేనేత కుటుంబాలకు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్‌కు 500 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ అందిస్తోంది. దీంతో 62,541 చేనేత కుటుంబాలు, 10,032 పవర్‌లూమ్ యూనిట్లకు ప్రయోజనం కల్పిస్తోంది. దీనికి ఏటా రూ.150 కోట్లు ఖర్చు కానుంది. అంతేకాకుండా 50 ఏళ్లు నిండిన 85 వేల మంది చేనేతలకు రూ.4 వేల చొప్పున ఏడాదికి రూ.420 కోట్లు ఖర్చు చేస్తోంది. 109 ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు క్యాష్ క్రెడిట్ ద్వారా రూ.79 కోట్లు అందించింది. ఉప్పాడలో ప్రత్యేక మౌలిక సదుపాయాల ప్రాజెక్టు,



మంగళగిరిలో హ్యాండ్లూమ్ పార్కుతో పాటు అమరావతిలోని శాఖమూరులో చేనేత, హస్తకళల మ్యూజియం కూడా ఏర్పాటు చేస్తోంది. విశాఖపట్నంలో రూ.4,200 కోట్ల పెట్టుబడితో సుస్థిర టెక్స్‌టైల్ రీసైక్లింగ్ యూనిట్ ఏర్పాటు కానుంది.

**ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన వివరాలు :** చీరాల నియోజకవర్గంలో పర్యటించనున్న ముఖ్యమంత్రి చంద్రబా బు శుక్రవారం ఉదయం 10.30 గంటలకు క్యాంప్ కార్యాలయం నుంచి బయలుదేరి వేటపాలెం మండలం కొత్తపేట గ్రామానికి 10.50 గంటలకు చేరుకుంటారు. 11.05 గంటలకు ప్రజావేదిక సభలో పాల్గొని ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 01.35 గంటలకు జాండ్రపేటలో చేనేతల వర్క్‌షాప్‌లో లబ్ధిదారులతో ముఖాముఖి అవుతారు. కొత్తపేటలో 04.10 గంటలకు టీడీపీ శ్రేణులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. సాయంత్రం 04.45 గంటలకు సీఎం క్యాంప్ కార్యాలయానికి చేరుకుంటారు.

# ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు

మరింత పటిష్ఠ చట్టాల రూపకల్పనకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. కేబినేట్ అనంతరం వివరాలను మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. మున్సిపల్ భూముల లీజు గడువు పెంపునకు చట్టసవరణల ప్రతిపాదన, యూడీఏల పునర్వ్యవస్థీకరణకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. పాదచారుల భద్రత పాలసీ–2026, రెండు కొత్త ప్రైవేట్ యూనివర్సిటీల ఏర్పాటు, కొత్త జిల్లాలకు 15 కొత్త డీఈవో పోస్టులు, అమరావతి క్యాంటమ్ వ్యాలీ ట్విన్ టవర్స్‌కు రూ.1002.49 కోట్లు కేటాయింపునకు క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ట్విన్ టవర్స్ నిర్మాణ బాధ్యతలను ఎల్‌అండ్‌టీకి అప్పగించేందుకు అంగీకారం తెలిపింది. అసెంబ్లీ, హైకోర్టు డిజైన్ల కోసం అదనపు నిధులు, అమరావతి భూ కేటాయింపులపై జీవోఎం సిఫార్సులకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. 'అమరావతి ఐ' ప్రాజెక్టుకు రీ–టెండర్లకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏదుల ముస్తూరులో 19.55 ఎకరాలు ఎపిఐఐసికి బదిలీకి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిపారు. తిమ్మసముద్రంలో 13.45 ఎకరాలు సియుడిఎకు బదిలీ చేసేందుకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. కొత్త జిల్లాలకు అనుగుణంగా యుడిఎ



పునర్వ్యవస్థీకరణకు మంత్రివర్గం అంగీకారం తెలిపిందని, వాటి సంఖ్య 21 నుంచి 23కు పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. కండలేరు నుంచి పరిశ్రమల క్లస్టర్‌కు నీటి సరఫరాకు కేబినెట్ ఆమోద ముద్ర వేసిందన్నారు. విజయవాడ ఆటోనగర్ కాలనీవాసులకు జఆఈూ హక్కులను క్రమబద్ధీకరిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. 400 హౌసింగ్ యూనిట్ల భూ సమస్యకు కేబినెట్‌లో పరిష్కారం చూపామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ భూ వివాదాల పరిష్కారానికి సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. అమరావతి 'ఐ' ప్రాజెక్టుకు సవరించిన టెండర్లకు ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. ఎత్తైన అమరావతి ఐ నిర్మాణానికి ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించేందుకు కేబినెట్ అంగీకారం తెలిపిందన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు 'ఆమ్నిబస్ చట్టం–2026' చట్టాన్ని తీసుకొచ్చామని, పెట్టుబడులకు అడ్డంకుల తొలగింపే ఆమ్నిబస్ చట్టం లక్ష్యమని పార్థసారథి స్పష్టం చేశారు. కుప్పం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ భూసేకరణకు ప్రత్యేక పరిహారం అందజేయనున్నట్లు తెలిపారు. డి–ఫామ్ లేని సాగుదారులకు ఎకరాకు రూ.12.44 లక్షల పరిహారం అందించేందుకు కేబినెట్ అంగీకారం తెలిపిందన్నారు. అమరావతిలో 47 అంతస్తుల ట్విన్ టవర్స్ నిర్మాణానికి ఆమోదం లభించిందని, ట్విన్ టవర్స్‌లో కార్పొరేట్, క్వాంటమ్ సంస్థలకు అవకాశం ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. హైకోర్టు భవనం రీ–డిజైన్ ప్రతిపాదనకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. ఏపీ పిపిపి పాలసీ–2026కు మంత్రిమండలి నుంచి ఆమోదం ముద్ర పడినట్లు చెప్పారు. ఖఖఖ ప్రాజెక్టులకు రూ.1,500 కోట్ల వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ ఏర్పాటు చేయాలని మంత్రివర్గం సమావేశంలో నిర్ణయించినట్లు వెల్లడించారు. భారీ పెట్టుబడుల ఆకర్షణెళి కొత్త పిపిపి పాలసీ లక్ష్యమని తెలిపారు. మోతడకలో 2,344 ఎకరాల్లో ల్యాండ్ పూలింగ్‌కు ఆమోద ముద్ర పడిందన్నారు. హైస్పీడ్ రైలు, ఇన్నర్ రింగ్ రోడ్డుకు భూముల సమీకరణకు మంత్రివర్గం అంగీకారం తెలిపిందని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు.

## రైతుల కోసం కేంద్రం రూ.23,731 కోట్లు

# 'గోబర్‌ధన్' పథకం

జాతీయ సర్క్యులర్ బయోఎనర్జీ పథకానికి కేంద్ర క్యాబినెట్ గురువారం ఆమోదం తెలిపింది. 2026–27 నుంచి 2035–36 వరకు ఈ పథకాన్ని అమలు చేయనున్నారు. దేశీయంగా 'కంప్రెస్డ్ బయోగ్యాస్' (సీబీజీ) ఉత్పత్తిని దాదాపు పది రెట్లు పెంచడమే ప్రధాన లక్ష్యంగా కేంద్రం నిర్ణయించింది. రైతుల నుంచి సేకరించే పశువుల పేడ, వ్యవసాయ వ్యర్థాలకు డిమాండ్ పెరగడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కూడా విస్తరించనున్నాయి.సీబీజీ ఉత్పత్తిదారులకు స్థిరమైన మార్కెట్ కల్పించేందుకు ప్రత్యేక కొనుగోలు విధానాన్ని కేంద్రం తీసుకొచ్చింది. అలాగే సీబీజీకి ప్రతి ఎంఎంబీటీయూకు రూ.2,110 చొప్పున ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించింది. దీనివల్ల ఉత్పత్తిదారులకు దీర్ఘకాలిక ఆదాయ భరోసా లభించనుంది. కొత్తగా ఏర్పాటు చేసే సీబీజీ ప్లాంట్లకు రోజుకు ఒక టన్ను ఉత్పత్తి సామర్థ్యానికి గరిష్ఠంగా రూ.2 కోట్ల వరకు మూలధన సాయం అందించనున్నారు. ఇప్పటికే ఉన్న ప్లాంట్ల విస్తరణకు కూడా ఈ సాయం వర్తిస్తుంది. ముడి పదార్థాల సేకరణ, సేంద్రియ ఎరువుల తయారీ, విలువ ఆధారిత ఉత్పత్తుల అభివృద్ధికి కూడా ప్రోత్సాహం



లభించనుంది. సీబీజీ ప్లాంట్లను గ్యాస్ పైప్‌లైన్లతో అనుసంధానించేందుకు అవసరమైన మౌలిక వసతులకు మద్దతు ఇవ్వనున్నారు. ఎంఎస్ఎంఈ ఆధారిత ప్రాజెక్టులకు రుణ హామీ పథకం కూడా అమలు చేయనున్నారు. దీంతో పెట్టుబడులు పెరిగి గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తుందని కేంద్రం భావిస్తోంది.

## విద్యార్థులతో రాహుల్ గాంధీ సభకు అనుమతి రద్దు..

కోటా, డెహ్రాడూన్ తర్వాత ఇప్పుడు ప్రయాగ్‌రాజ్‌లోనూ ఇదే తరహా పరిస్థితి నెలకొందని అన్నారు. ఎలాంటి అడ్డంకులు వచ్చినా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని స్పష్టం చేశారు. విద్యార్థులు, పోటీ పరీక్షల అభ్యర్థులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ వ్యవహారంపై ప్రియాంక గాంధీ కూడా స్పందించారు. “ఎందుకు భయపడుతున్నారో అర్థం కావడం లేదు” అని వ్యాఖ్యానించారు. సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ ఇక్రా హసన్ కూడా ఈ నిర్ణయాన్ని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఎవరికైనా ఎక్కడికైనా వెళ్లే హక్కు ఉందని, అలాంటి కార్యక్రమాలను అడ్డుకోవడం ప్రభుత్వ బలహీనతకు నిదర్శనమని అన్నారు.

## బొండా ఉమా రౌడీలను పోగేసి దాడికి పాల్పడ్డారు : పేర్ని నాని

బొండా ఉమా వంటి రౌడీలను ప్రోత్సహిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ శునకానందం పొందుతున్నారని, అయితే ఈ ఆనందం ఎంతో కాలం నిలవదని పేర్ని నాని మండిపడ్డారు. శిశుపాలుడి పాపాలు పండినట్లే చంద్రబాబు ప్రభుత్వ పాపాలను కూడా ప్రజలు లెక్కిస్తున్నారని, కూటమి ప్రభుత్వానికి నూకలు చెల్లే రోజులు దగ్గరపడ్డాయని హెచ్చరించారు. “చంద్రబాబును ఏమైనా అంటే ఇళ్లకు వచ్చి కొడతామని బెదిరిస్తున్నారు. మీ చేతనైంది చేసుకోండి, ఎంతమందిని కొడతారో మేమూ చూస్తాం” అంటూ సవాల్ విసిరారు.



## తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు..

ఈ కార్యక్రమం వివరాలను నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను ముఖ్యమంత్రి ఇప్పటికే ఆమోదించారని ఆయన తెలిపారు. ఆగస్టు 15న మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల మధ్య రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏకకాలంలో కార్డుల పంపిణీ ప్రక్రియ కొనసాగుతుంది. జిల్లా యంత్రాంగం, పౌర సరఫరాల శాఖల సమన్వయంతో రెవెన్యూ డివిజనల్ అధికారులు (ఆర్డీవోలు) ఈ పంపిణీని పర్యవేక్షిస్తారు. లబ్ధిదారుల తుది జాబితాలను సిద్ధం చేసి, పంపిణీకి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. నూతనంగా రూపకల్పన చేసిన ఈ రేషన్ కార్డులు లామినేషన్‌తో డెబిట్ కార్డు తరహాలో సౌకర్యవంతంగా ఉంటాయి. ప్రస్తుతం అమల్లో ఉన్న కార్డుల్లా కాకుండా, వీటిపై కుటుంబ సభ్యుల ఫొటోలు, పేర్లకు బదులుగా ఒక విశిష్ట సంఖ్య, బార్‌కోడ్ మాత్రమే ఉంటా యి. ఈ బార్‌కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా లబ్ధిదారులకు సంబంధించిన పూర్తి వివరాలను ఆన్‌లైన్‌లో పొందవచ్చు. నూతనంగా అర్హత పొందిన కుటుంబాలకు సంపూర్ణ ఆహార భద్రత కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం.

## స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కండి

ఈ ఎన్నికలు అనుకున్న సమయానికే జరుగుతాయని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ చేసిన విధ్వంసం, కూటమి ప్రభుత్వం గాడిలో పెట్టిన తీరును అందరికీ తెలియాలని చెప్పారు. ప్రతి ఇంటి వద్దా కనీసం 3 నిమిషాలైనా ఉండి వివరించాలంటూ మంత్రులకు దిశానిర్దేశం చేశారు. అసెంబ్లీలో చర్చించాల్సిన అంశాలపై లోకేశ్ వద్ద మంత్రులు చర్చించారు. ఎల్‌నినో పరిస్థితులను ప్రజలకు అసెంబ్లీ వేదికగా వివరిద్దామని మంత్రి తెలిపారు. జలాశయాల్లోకి వరద రావడం కాస్త ఊరటనిచ్చే అంశమని చెప్పుకొచ్చారు. తొలి ప్రాధాన్యం తాగునీరు, ద్వితీయ ప్రాధాన్యం పశుగ్రాసానికి ఇవ్వాలని సూచించారు. ప్రజా సమస్యలపై చర్చించి పరిష్కారానికి అసెంబ్లీని వేదిక చేసుకుందామని మంత్రులకు లోకేశ్ వివరించారు.

## పరామర్శల పేరుతో బలప్రదర్శన ఎందుకు?

రాష్ట్ర సచివాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో అనిత మాట్లాడారు. బాధితులను కాకుండా నిందితులను పరామర్శించడం ఏంటని జగన్‌ను నిలదీశారు. ఆయన పర్యటనల్లో చోటుచేసుకున్న ఘటనలకు సంబంధించిన వీడియోలను మీడియాకు ప్రదర్శించారు.“వైకాపా నేతలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. బెట్టింగ్‌లో నష్టపోయి మృతి చెందిన వ్యక్తి విగ్రహావిష్కరణకు జగన్ వెళ్లారు. ఆయన కారు కింద ఓ వ్యక్తి పడినా పట్టించుకోకుండా వెళ్లిపోయారు. అంబులెన్స్‌కు దారి ఇవ్వకుండా వైకాపా కార్యకర్తలు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడు తున్నారు. పరామర్శల సమయంలో మహిళలపై కూడా దాడులు జరుగుతున్నాయి. పోలీసులను బ్లాక్‌మెయిల్ చేసే ప్రయత్నాలు చేస్తున్నారు” అని ఆరోపించారు.పరామర్శల పేరుతో నిర్వహిస్తున్న బలప్రదర్శనల వల్ల ఇప్పటికే ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని అనిత అన్నారు. ప్రజలకు ఉపయోగపడే ఒక్క మంచి పని అయినా జరిగిందా అని జగన్‌ను ప్రశ్నించారు.

## సకాలంలో సాగునీరందించి రైతును ఆదుకోండి

**కూటమి ప్రభుత్వం సాగునీటి సరఫరాలో పూర్తిగా విఫలమైంది**
**'ఏరువాక' పేరుతో కొల్లు రవీంద్ర కేవలం ఫోజులకే పరిమితమయ్యారు**
**కొత్తపూడిలో 'అన్నదాత ఆవేదన' రిలే నిరాహార దీక్షలో వైఎస్సార్‌సీపీ నేతలు**




ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా
రైతులకు సకాలంలో సాగునీరు అందించి వెంటనే ఆదుకోవాలని, లేనిపక్షంలో కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని వైఎస్సార్‌సీపీ నాయకులు పేర్ని కృష్ణమూర్తి హెచ్చరించారు. కొత్తపూడి గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించిన 'అన్నదాత ఆవేదన' రిలే నిరాహారదీక్ష కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొని కూటమి ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.ఈ సందర్భంగా పేర్ని కృష్ణమూర్తి మాట్లాడుతూ... "మంత్రి కొల్లు రవీంద్ర బుద్ధాలపాలెంలో ఏరువాక కార్యక్రమం చేపట్టి, రైతులను రాజులను చేస్తామని ఫోజులు కొట్టారు. ఏ రకంగా రైతులను రాజులను చేస్తారో సమాధానం చెప్పాలి. కూటమి ప్రభుత్వ అనాలోచిత ఆదేశాల వల్ల సాగునీరు అందక రైతులు తీవ్రంగా నష్టపోయారు. వెంటనే సాగునీటిని విడుదల చేయాలి. లేకపోతే గతంలో జగన్ ప్రభుత్వం అమలు చేసినట్లే పంటల బీమా వర్తింపజేసి, నష్టపోయిన ప్రతి రైతుకూ ఎకరానికి రూ. 20 వేలు చెల్లించాలి" అని డిమాండ్ చేశారు.నార్త్ మండల రైతు అధ్యక్షుడు గడిదేశి రాజు మాట్లాడుతూ... సాగునీరు అందించడంలో విఫలమైన ప్రభుత్వం, ఆరుతడి పంటలు వేసుకోవాలని సూచించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మచిలీపట్నం మండలంలోని సముద్ర తీర ప్రాంతం ఉప్పు నేలల (సాల్ట్ ఏరియా)తో కూడుకుని ఉంటుందని, ఇక్కడ ఆరుతడి పంటలు పండే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. వెంటనే సాగునీరు అందించి ఖరీఫ్ పంటను కాపాడాలని, ఒకవేళ ఖరీఫ్‌లో నీరు ఇవ్వలేక పోతే దాల్వా (రబీ) సీజన్‌కైనా సకాలంలో నీరందించి ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మట్టా నాంచార్య, సౌత్ మండల అధ్యక్షుడు జన్ను రాఘవరావు, నార్త్ మండల రైతు అధ్యక్షుడు గడిదేశి రాజు, బొర్రా విట్టల్, కేడీసీసీ మాజీ డైరెక్టర్ గడిదేసి బాలజేసు, గోపు మురళీమోహన్, వన్నెంరెడ్డి రామకృష్ణలతో పాటు పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

## హెచ్చరిక బోర్డులు లేక ప్రమాదం..

**మంగినపూడి..తాళ్లపాలెం రోడ్డుపై కారు ధ్వంసం**



మచిలీపట్నం/ రూరల్ ప్రజాభూమి ప్రతినిధి
కృష్ణాజిల్లా మచిలీపట్నం సమీపంలోని మంగిన పూడి బీచ్–తాళ్లపాలెం ప్రధాన రహదారిపై రోడ్డు మరమ్మతు పనులు జరుగుతున్న ప్రాంతంలో జరిగిన ప్రమా దంలో ఓ కారు తీవ్రంగా దెబ్బతి న్న ఘటన స్థానికంగా ఆందోళనకు గురిచేసింది. ఈ ప్రమాదం బుధవారం అర్ధరాత్రి సమయంలో జరిగినట్లు స్థానికులు చెబుతు న్నా రు. రోడ్డు మార్జిన్ భాగం దెబ్బతిన దంతో అక్కడ మరమ్మతు పనుల కోసం పెద్ద గోతిని తవ్వి నట్లు తెలుస్తోంది. అయితే ప్రమా దకర ప్రాంతాన్ని సూచించే హెచ్చ రిక బోర్డులు, రిఫ్లెక్టర్లు లేదా బ్యారికేడ్లు ఏర్పా టు చేయకపోవడంతో వాహనదారులు ఇబ్బం దు లు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆరోపిస్తు న్నారు. రాత్రి సమయంలో ఆ ప్రాంతంలో తగినంత వీధి దీపాలు వెలగకపోవడం వల్ల చీకటిలో గోతిని గుర్తించలేక కారు అదుపుతప్పి గోతిలోకి దూసుకెళ్లినట్లు సమాచారం.ప్రమా దంలో కారు ముందు భాగం పూర్తిగా ధ్వంస మైంది. బంపర్, గ్రిల్, లై ట్లు తదితర భాగాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ప్ర మాద సమయంలో కారులో ఎవరెవరు ఉన్నా రు, వారికి ఎలాంటి గాయాలయ్యాయి, వారు ఎక్కడి కి వెళ్లారు అనే విషయాలపై ఇంకా స్పష్టత రాలే దు.ఈ ఘట నపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. రహదారి మరమ్మతు పనులు చేపట్టే సమ యంలో భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, ప్రమాద సూచిక బోర్డులు, హెచ్చ రిక లైట్లు, బ్యారికేడ్లు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత అధికా రులు ఘటనాస్థలాన్ని పరిశీలించి అవసరమైన భద్రతా



చర్యలు తీసుకోవాలని కోరుతు న్నారు. రాత్రి వేళల్లో రహదారులపై జరుగుతున్న మరమ్మతు పనుల వద్ద కనీస భద్రతా ఏర్పాట్లు లేకపోతే ఇలాంటి ప్రమాదాలు పునరావృతమ య్యే ప్ర మా దం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు ప్రేమ , ఆత్మీయతతో కూడిన విద్య అందించటం అభినందనీయం

**నెట్టెం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ**



జగ్గయ్యపేట , ప్రజాభూమి
ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు ప్రోత్సాహంతో కూడిన విద్య అందించటం అత్యంత గొప్ప సేవ అని మాజీ మంత్రి కే డి సి సి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం అన్నారు.జగ్గయ్యపేట పట్టణంలోని సీతారామపురం 8వ వార్డులో ఉన్న సమగ్ర శిక్ష భవిత కేంద్రం (ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల పాఠశాల) లో చదువుతున్న విద్యార్థులకు మాజీ మంత్రి, కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం , నెట్టెం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నోట్‌బుక్స్, స్లేట్లు, పెన్సిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నెట్టెం రఘురాం మాట్లాడుతూ, ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు ప్రేమ, ఆప్యాయత, ప్రోత్సాహంతో కూడిన విద్యను అందించడం అత్యంత గొప్ప సేవ అని అన్నారు. ప్రతి చిన్నారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారికి ఆత్మవిశ్వాసాన్ని నింపి, సమాజంలో గౌరవప్రదమైన స్థానం కల్పించేందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది సేవలు నిజంగా అభినందనీయమని అని భవిష్యత్తులో కూడా ఇలాంటి విద్యా, సేవా కార్యక్రమాలకు మా ట్ర స్ట్ ఎల్లప్పుడూ అండగా ఉం టుంది" అని నెట్టెం రఘురాం పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జగ్గయ్య పేట మున్సిపల్ కౌన్సిలర్, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కనెబోయిన రామ లక్ష్మి, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మేక వెంకటేశ్వర్లు, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సభ్యుడు నెట్టెం శివ రాం, నెట్టెం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు షేక్ షైక్ అన్వార్ పారా రామారావు తదితరులు పాల్గొన్నారు.

## విక్కుర్తిని కలిసిన ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ సత్యనారాయణ



ప్రజాభూమి ప్రతినిధి /అవనిగడ్డ
తెలుగుదేశం పార్టీ అవనిగడ్డ నియోజక వర్గ ఇన్ ఛార్జిగా నూతనంగా నియమితులైన విక్కుర్తి వెంకట శ్రీనివాసరావును ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సులర్ డాక్టర్ పివి సత్యనారాయణ మర్యాద పూర్వకంగా కలిశా అవనిగడ్డలోని విక్కుర్తి కార్యాలయంలో విక్కుర్తిని బుధవారం సాయంత్రం సత్యనారాయణ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా విక్కుర ్తికి సత్యనారాయణ జ్ఞాప్తికను అందజేయడంతో పాటు ఘనంగా సత్కరిం చారు.ఈ సందర్భంగా విక్కుర్తితో అలాగే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు లతో సత్యనారాయణ కొద్దిసేపు ముచ్చటించారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ డి సుధారాణి, రేవతి తదితరులు పాల్గొన్నారు.



## లీకేజ్ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలి






**డీఎస్సీ 2025 స్కాంపై సిబిఐ విచారణ జరపాలి : జగ్గయ్యపేట ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు, ఏ రవిచంద్ర**

**డీఎస్సీ అవకతవకలకు నిరసనగా జగ్గయ్యపేటలో రిలే నిరాహార దీక్షలు**

జగ్గయ్యపేట, ప్రజాభూమి
లీకేజ్ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని డీఎస్సీ 2025 స్కాంపై సిబిఐతో విచారణ జరిపించాలంటూ జగ్గయ్యపేట నియోజక వర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు, రాష్ట్ర విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ రవిచంద్ర లు డిమాండ్ చేశారు.జగ్గయ్యపేట పట్టణంలో విద్యార్థులు, నిరుద్యోగులు, యువత ఆధ్వర్యంలో డీఎస్సీ-2025 నియామకాలలో జరిగిన అవకతవకలను ఖండిస్తూ, నిరుద్యోగ భృతి వెంటనే అమలు చేయాలని, యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న నాలుగు రోజుల రిలే నిరాహార దీక్షల్లో భాగంగా జగ్గయ్యపేట నియోజకవర్గ స్థాయిలో తొలి రోజు పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్ ఆధ్వర్యంలో దీక్షా శిబిరం నిర్వహించారు.గురువారందీక్షలో నంబూరి రవి, కన్నమాల శ్యామల్, పింగళి నరసింహారెడ్డి, రామిని ఉపేందర్ రెడ్డి, దార్ల ప్రసన్న, అన్నెపాక మురళి, ఉసా సురేష్, షేక్ ఖాదర్, చల్లా సుశీల, దేవరశెట్టి వీరాంజనేయులు, గుంజ ఆశీర్వాదం, గుంజ రోశయ్య, పెరుమాల తంబి, ఢిల్లీ యాదవ్, అబ్దుల్ ఖాదర్ (ఏకె) తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు, రాష్ట్ర విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ. రవిచంద్ర లు మాట్లాడుతూ, డీఎస్సీ నియామకాలలో ముఖ్యంగా స్పోర్ట్స్ కోటాలో భారీ అక్రమాలు జరిగాయని ఆరోపించారు. డీఎస్సీ-2025 స్కాంపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఎన్నికల సమయంలో నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం నేటికీ ఆ హామీని అమలు చేయకుండా నిరుద్యోగ యువతను మోసం చేసిందని విమర్శించారు. యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన చంద్రబాబు ప్రభుత్వం ఆ హామీలను ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు.ఇది మెగా డీఎస్సీ కాదు... దగా డీఎస్సీ" అని పేర్కొంటూ, ప్రశ్నాపత్రాల లీకేజీలు, అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో అవినీతి, ప్రజావ్యతిరేక పాలనపై వ్యతిరేకత రోజురోజుకూ పెరుగుతోందని, రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఈ రిలే నిరాహార దీక్షలకు విద్యార్థులు, నిరుద్యోగులు, యువత విశేష స్పందన తెలుపుతున్నారని అన్నారు. డీఎస్సీ-2025 స్కాంపై సీబీఐ విచారణ జరిపి బాధ్యులను శిక్షించాలని, నిరుద్యోగ భృతిని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు మార్కపూడి గాంధీ, చల్లా వైకుంఠ రావు, పసుపులేటి సత్య శ్రీనివాసరావు బత్తుల రామారావు, బూడిద నర్సింహారావు, గుత్తా శంకర్రావు, మండవ శ్రీనివాసగౌడ్, చింతకుంట్ల వెంకటరెడ్డి , మాతంగి నాగబాబు, యువత, నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

**పట్టణ ఎస్సై జి రాజు**

జగ్గయ్యపేట, ప్రజాభూమి
సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని సైబర్ నేరాల నుంచి రక్షణ పొందే మార్గాలను పట్టణ ఎస్సై జి రాజు విద్యార్థులకు వివరించారు.జగ్గయ్యపేట జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు సైబర్ భద్రతపై గురువారంవిస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.జగ్గయ్యపేట పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు సైబర్ నేరాల నివారణ మరియు డిజిటల్ భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రస్తుత కాలంలో జరుగుతున్న వివిధ రకాల సైబర్ నేరాలు, వాటి నుంచి రక్షణ పొందే మార్గాలపై సమగ్రంగా పట్టణ ఎస్సై జి రాజు వివరించారు.ఈ సందర్భంగా యూపీఐ ఫ్రాడ్స్, యు ఆర్ కోడ్ స్కామ్స్, ఓటిపి మోసాలు, కేవైసీ అప్‌డేట్ పేరుతో జరిగే మోసాలు, డిజిటల్ అరెస్ట్ స్కామ్, ఫేక్ లోన్ యాప్స్, పార్ట్‌టైమ్ జాబ్ ఫ్రాడ్స్, ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్ మరియు ట్రేడింగ్ స్కామ్స్, ఓఎల్ఎక్స్/ఆన్‌లైన్ షాపింగ్ మోసాలు, ఫిషింగ్, విషింగ్, స్మిషింగ్, సోషల్ మీడియా హ్యాకింగ్, ఫేక్ లింకులు, మార్ఫింగ్, సైబర్ బులీయింగ్ వంటి పలు రకాల సైబర్ నేరాల గురించి విద్యార్థులకు వివరించారు.అదేవిధంగా, ఎం కవచ్ 2,మొబైల్ సెక్యూరిటీ యాప్ గురించి వివరించి, మొబైల్ ఫోన్‌ను సైబర్ ముప్పుల నుంచి రక్షించుకోవడం, హానికరమైన యాప్‌లను గుర్తించడం, డిజిటల్ భద్రతను పెంపొందించుకోవడంలో ఈ యాప్ ఉపయోగపడుతుందని తెలియజేశారు. అలాగే జెడ్ ఆర్చి వర్ యాప్ గురించి అవగాహన కల్పిస్తూ, మొబైల్‌లో డౌన్‌లోడ్ అయిన ఫైళ్లు, ఏపీకే ఫైళ్లు మరియు అనుమానాస్పద ఫైళ్లను పరిశీలించేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుందని వివరించారు. తెలియని వ్యక్తులు పంపిన ఏపీకే ఫైళ్లు లేదా అనుమానాస్పద ఫైళ్లను ఇన్‌స్టాల్ చేయకుండా ముందుగా పరిశీలించాలని సూచించారు.విద్యార్థులు తమ బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం ,పిన్, సి వి వి ,ఓటిపి లు, పాస్‌వర్డులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోకూడదని, తెలి యని వ్యక్తులు పంపిన లింకులు, క్యూఆర్ కోడ్‌లు, ఏపీకే ఫైళ్లు మరియు సందేహాస్పద యాప్‌లను క్లిక్ చేయకూడదని సూచించారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగిస్తూ, వ్యక్తిగత సమాచారం, ఫోటోలు మరియు ఇతర గోప్యమైన వివరాలను అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు.సైబర్ నేరాలకు గురైన వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్కు కాల్ చేయాలని లేదాwww.cybercrime.gov.in వెబ్‌సైట్ ద్వారా వెంటనే ఫిర్యాదు నమోదు చేయాలని తెలిపారు. సకాలంలో ఫిర్యాదు చేస్తే నష్టాన్ని నివారించే అవకాశం ఎక్కువగా ఉంటుందని వివరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఆసక్తిగా పాల్గొని సైబర్ భద్రతకు సంబంధించిన పలు సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు పోలీసు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు సైబర్ భద్రతపై విలువైన సూచనలు అందించారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహించి సైబర్ నేరాలపై ప్రజల్లో మరింత చైతన్యం తీసుకువస్తామని పోలీసులు తెలిపారు.

## భారతీయ వైద్య సాంప్రదాయంలో ఆయుర్వేద వైద్యానికి విశిష్ట స్థానం

**జగ్గయ్యపేటలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)**

జగ్గయ్యపేట, ప్రజాభూమి
ఆయుర్వేదం భారతీయ వైద్య సంప్రదాయంలో అత్యంత విశిష్టమైన వైద్య విధానమని ప్రజారోగ్య పరిరక్షణలో ఆయుర్వేద వైద్యం కీలక పాత్ర పోషిస్తుందని శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ అన్నారు.జగ్గయ్యపేట పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో గురువారం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో, ఆర్ఎస్ఎస్ వారి సౌజన్యంతో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం ఘనంగా నిర్వహించబడింది. ఈ వైద్య శిబిరాన్ని జగ్గయ్యపేట శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ శిబిరాన్ని పరిశీలించి వైద్యులను, చికిత్స కోసం వచ్చిన ప్రజలను కలుసుకున్నారు. ఆయుర్వేద వైద్య విధానం, అందిస్తున్న చికిత్సలు, ఔషధాల నాణ్యత, ప్రజలకు కలిగే ప్రయోజనాలపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం లబ్ధిదారులకు ఉచితంగా ఆయుర్వేద మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూఆయుర్వేదం భారతీయ వైద్య సంప్రదాయంలో అత్యంత విశిష్టమైన వైద్య విధానమని, ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం తరఫున అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు ఆరోగ్యంపై అవగాహన పెంచుకుని ఆయుష్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మోకాళ్ల నొప్పులు, నడుము నొప్పులు, మెడ నొప్పులు, చర్మవ్యాధులు, గ్యాస్, అలర్జీలు, మహిళల ఆరోగ్య సమస్యలు, చిన్నారుల వ్యాధులు తదితర దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో వచ్చిన రోగులను ఆయుర్వేద నిపుణులు పరీక్షించి తగిన వైద్య సూచనలు అందించడంతో పాటు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా అందుబాటులో ఉన్న సుమారు 50 రకాల నాణ్యమైన ఆయుర్వేద ఔషధాలను అవసరమైన రోగులకు పూర్తిగా ఉచితంగా అందజేశారు.ఈ శిబిరంలో ప్రముఖ ఆయుర్వేద నిపుణులు డా. ప్రశాంత్ – పిల్లయ్యార్ ఆయుర్వేద హాస్పిటల్డా. ప్రత్యూష – వాచిస్పతి ఆయుర్వేద హాస్పిటల్డా. విద్యాసాగర్ – శణ్ముఖ ఈఎన్‌టీ ఆయుర్వేద హాస్పిటల్డా. హరికృష్ణ – సహస్ర ఆయుర్వేద హాస్పిటల్వీరు తమ తమ ప్రత్యేక విభాగాల్లో రోగులను పరీక్షించి చికిత్సా సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల, అనిగండ్లపాడు వైద్యాధికారి డా. వై. రత్న ప్రియదర్శిని, ఎన్టీఆర్ జిల్లా జిల్లా ఆయుష్ అధికారి డా. విష్ణువర్ధన్, వేదాద్రి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారి, వేదాద్రి మరియు అనిగండ్లపాడు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలల వైద్యులు, సిబ్బంది, ఆయుర్వేద నిపుణులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

శుక్రవారం 7 ఆగస్టు 2026


## క్విట్ ఇండియా స్ఫూర్తితో ఆగస్టు 10న జైల్ భరో




ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు, కౌలు రైతుల సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 10న ఏలూరు, జంగారెడ్డిగూడెం, నూజివీడులో జైల్ భరో కార్యక్రమాలు నిర్వహించాలని సంయుక్త కిసాన్ మోర్చా--కేంద్ర కార్మిక సంఘాల సమన్వయ కమిటీ పిలుపునిచ్చింది.ఏలూరులోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఎస్.కె. బాషా, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా నాయకుడు రాజనాల రామ్మోహనరావు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాస డాంగే, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసరావు, బీకేవైఎంయూ జిల్లా కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి. రామకృష్ణ, సీఐటీయూ నాయకులు ఎం. ఇస్సాకు, పి. రవికుమార్, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి ఏ. అప్పలరాజు పాల్గొన్నారు.సమావేశంలో కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక విధానాలను విమర్శిస్తూ, నాలుగు లేబర్ కోడ్ల రద్దు, స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు చట్టబద్ధమైన మద్దతు ధరలు, గ్రామీణ ఉపాధి హామీ పథకం కొనసాగింపు, కౌలు రైతుల రక్షణకు చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 10న జరిగే జైల్ భరో కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## సుందరావుపేటలో విఘ్నేశ్వరీ మెమోరియల్ వాలీబాల్ టోర్నమెంట్.

ప్రజా భూమి ప్రతినిధి-లింగపాలెం




విగ్నేశ్వరి మెమోరియల్ వాలీబాల్ టోర్నమెంట్ చింతలపూడి దెందులూరు పోలవరం నూజివీడు నియోజకవర్గం వాలీబాల్ టోర్నమెంట్ లింగపాలెం మండలం సుందరావుపేట గ్రామంలో ఈనెల 14వ తేదీ నుండి 16వ తేదీ వరకు జరుగును గెలుపొందిన విజేతలకు మొదటి బహు మతి 20 వేల రూపాయలు రెండవ బహుమతి 15 వేల రూపాయలు మూడవ బహుమతి ఐదు వేల రూపాయలు ప్రత్యేక అవార్డులు బెస్ట్ డిఫెన్స్ ర్. (ఆఫ్ ది టోర్నమెంట్ ) బెస్ట్ ప్లేయర్ (ఆఫ్ ది టోర్నమెంట్,) ఆటల పోటీలకు ముఖ్యఅతిథిగా సీఐ. కార్తి కుమార్ పాల్గొంటారని సుందర్రా వుపేట టీం తెలిపారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో ఏలూరు డిగ్రీ కళాశాలకు రూ.12.60 కోట్ల నిధులు




ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

ప్రభుత్వ డిగ్రీ కళాశాల శాశ్వత భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.12.60 కోట్లు మంజూరు చేయడంపై జనసేన నాయకులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు.ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్,ఏలూరు జనసేన పార్టీ ఇంచార్జి రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ, 2021లో విద్యార్థి సంఘాలు చేపట్టిన ఉద్యమాల సందర్భంగా ఈ సమస్యను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లామని, అధికారంలోకి వచ్చిన తర్వాత శాశ్వత పరిష్కారం చూపుతానని ఇచ్చిన హామీని ఇప్పుడు నిలబెట్టుకున్నారని అన్నారు.భవనాల కొరతతో ఇబ్బందులు పడుతున్న కళాశాలకు ఈ నిధులు కొత్త ఊపిరి పోస్తాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు జనసేన నాయకులు,విద్యార్థి సంఘాల ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో నారా శేషు, శిరిపల్లి ప్రసాద్,కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, పలువురు జనసేన నాయకులు,విద్యార్థులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొదటి ఆరు నెలలు తల్లిపాలే శిశువుకు సంపూర్ణ ఆహారం

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



ఆగిరిపల్లి మండలం సగ్గూరు-1 సెంటర్‌లో తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ గుర్రం రాగమయి మాట్లాడుతూ, పుట్టిన శిశువుకు తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్ర మే ఇవ్వాలని, నీళ్లు కూడా అవసరం లేదని తెలి పారు. ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు పోషకాహారం అందించి, రెండేళ్లు పూర్త య్యే వరకు తల్లిపాలను కొనసాగించాలని సూచించారు. ప్యాకెట్ పాలు, తక్షణ ఆహారాల కంటే ఇం ట్లో తయారుచేసిన పోషకాహారానికే ప్రాధాన్యం ఇవ్వాలని, రెండేళ్లలోపు పిల్లలకు అదనపు చక్కె ర అవసరం లేదని, ఉద్యోగం చేసే తల్లులు కూ డా తల్లిపాలను కొనసాగించవచ్చని వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ ఎంలు, ఆశా కార్యకర్తలు, సగ్గూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది విజయ, తల్లులు పాల్గొన్నారు.

## డీఎస్సీ నియామకాల్లో అక్రమాలను నిరసిస్తూ పాలకొల్లులో వైస్సార్సీపీ రిలే నిరాహార దీక్ష ప్రారంభం

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు



పార్టీ అధ్యక్షులు వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న కార్యక్రమాలపై డీఎస్సీ నియామకాల్లో జరిగిన అక్రమాలను నిరసిస్తూ పాలకొల్లు పట్టణం గాంధీ బొమ్మల సెంటర్ నందు రిలే నిరహార దీక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మేకా శేషుబాబు, గుణ్ణంబాబు, చెల్లం ఆనంద్ ప్రకాష్, యడ్ల తాతాజీ,నడపన గోవింద రాజుల నాయుడు, ఎంపీపీ వినకొండ రవి ధనలక్ష్మి,ఖండవల్లి వాసు,సాలా నరసయ్య,కోరాడ శ్రీనివాస్, ఉచ్చుల స్టాలిన్ ,కర్రజయసరిత ,మద్దా చంద్రకళ ,బండి రమేష్,పెచ్చేటి విమల ,మామిడిశెట్టి చిట్టిబాబు, ),దేవరాజేష్,జోగాడా ఉమా మహేశ్వర రావు ,వీరామల్లికార్జుడు),(ప్రసాదుల రాము ,జోగి వెంకటేశ్వర రావు,.), మైలాబత్తుల మైకేల్ రాజు ,మోర్త గిరీష్ ,కోట రత్నరాజు , పాలపర్తి కృపానాథ్ ,చెన్ను విజయ్ , యకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మన్యం బంద్ ఆదివాసి దినోత్సవాలను విజయవంతం చేయాలి

### గిరిజనులకు ఆదివాసీ సంఘాల పిలుపు



ప్రజా భూమి ప్రతినిధి-వేలేరుపాడు.

ఈనెల 8న జరగనున్న మన్యం మన్యం బందును 9ను జరగనున్న ఆదివాసి దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆదివాసీ సంఘాలు గిరిజనులకు పిలుపు పిలుపునిచ్చాయి. గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆదివాసి సంఘాల ఐక్యవేదిక సమావేశం ఊకె ముత్యాలరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో, ఆదివాసి సంఘాల నాయకులు మాట్లాడుతూ,రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే మన్యం బంద్ను విజయవంతం చేయాలని, 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఆదివాసీ ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. వేలేరుపాడులో జరిగిన ఉమ్మడి సమావేశంలో జీవో నంబర్3 కు ప్రత్యామ్నాయ ఉత్తర్వులు వెంటనే జారీ చేయాలని 1/70చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, సుప్రీంకోర్టు కేసులో ప్రభుత్వం ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కారం దారయ్య, పిట్టా ప్రసాద్, ధర్ముల రమేష్, పొట్ల మోహన్, గడ్డాల ముత్యాలరావు, బంధం ప్రసాద్, మడకం సునీత, సోడే సీతారామయ్య, మిరియాల శ్రీను, నూప బ్రహ్మయ్య, మడివి కామయ్య, సోడే ప్రసాద్, కరటం వెంకటేశ్వరరావు, కంగాల గంగరాజు, సోడేమోహన్, బంధం అర్జున్, బంధం నాగేశ్వరావు, తాటి దుర్గారావు, తెల్లం వినోద్, కరక ముత్యాలు, ఉకే అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వసూళ్లు అవాస్తవం.

## మాకు ఆ భూముల వ్యవహారానికి సంబంధం లేదు



ప్రజాభూమి ప్రతినిధి-వేలేరుపాడు

పోడు భూములకు పట్టాలు ఇప్పిస్తామని భారీగా అక్రమ వసూళ్లకు పాల్పడింది అవాస్తవమని, ఆ భూములకు మాకు ఏ విధమైన సంబంధం లేదని ఎవరి వద్ద అక్రమ వాసులకు పాల్పడలేదని, పూరెం రమేష్, పూరెం వెంకటేశ్వర్లు జి సిసి సేల్స్ మెన్,నూప శ్రీనివాస రావు ఇంజనీరింగ్ అసిస్టెంట్,నూప వెంకటేశ్వర్లు డిజిటల్ అసిస్టెంట్,పూరెం నవీన్‌లు గురువారం ఒక ప్రకటనలో ఖండించారు. ఈ నెల 6న పత్రికల్లో ప్రచురితమైన కథనాలు పూర్తిగా అవాస్తవ మని,కావాలనే తమపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండి పడ్డారు.టేకూరు గ్రామస్తుల వద్ద 1 కోటి 20 లక్షలు వసూళ్లు చేయడం నిరాధారమని తెలిపారు.అలాగే ఎకరానికి 2 లక్షల చొప్పున డబ్బులు వసూలు చేశామని పిర్యాదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.తమ పై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎటువంటి ఆధారాలు లేకుండా అసత్య ప్రచారం చేస్తూ తమ కుటుంబాలను వివాదాలలోకి లాగడం సరైంది కాదని తెలియ జేశారు.భాదితులు పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన పిర్యాదు మేరకు విచారణ కు సిద్ధమని తెలిపారు.

## ఆగస్టు 7, 8, 9 తేదీలలో

## చట్టవిరుద్ధ బంద్‌లు, ర్యాలీల పిలుపులపై పోలీసు హెచ్చరిక

ప్రజా భూమి ప్రతినిధి కూనవరం..



రంపచోడవరం డివిజన్ పరిధిలో ఆగస్టు 7, 8,9, 2026 తేదీలలో కొన్ని సంఘాలు బంద్‌లు, ర్యాలీలు, ధర్నాలు ఇతర కార్యక్రమాలకు పిలుపునిచ్చి నాట్లు జిల్లా పోలీసు శాఖ దృష్టికి వచ్చింది ఈ సందర్భంగా అమిత్ బర్దర్,జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఇంచార్జి, పోలవరం జిల్లా మాట్లాడుతూ ఆల్లూరి సీతారామ రాజు జిల్లా పరిధిలో ఎటువంటి ర్యాలీలు, రహదారి దిగ్బంధనలు లేదా బంద్‌ల నిర్వహణకు పోలీసు శాఖ నుంచి ఎలాంటి అనుమతి ఇవ్వబడలేదు.ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగించడం, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలను బలవంతంగా మూసి వేయించడం, ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం, ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఆస్తులకు నష్టం కలిగించడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా వ్యవహరించడం చట్టవిరుద్ధం,ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, బంద్ లు నిర్వహించినా, వాటిలో పాల్గొన్నా లేదా ఇతరులను ప్రేరేపించినా సంబంధిత వ్యక్తులపై భారతీయ న్యాయ సంహిత (బి.యన్.ఎస్) ఇతర అమలులో ఉన్న చట్టాల ప్రకారం కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోన బడతాయి, జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం అవసరమైన అన్ని భద్రతా ఏర్పాట్లు చేపట్టడం జరిగింది,ప్రజలు ఎటువంటి వదంతులు, సామాజిక మాధ్యమాల్లో ప్రచారం అవుతున్న అసత్య సమాచారాన్ని నమ్మకుండా, తమ ప్రతిరోజు కార్యక్రమాలు యథావిధిగా కొనసాగించాలని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు శాఖకు సహకరించాలని తెలియ చేయడమైనది అమిత్ బర్దర్,జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఇంచార్జి, పోలవరం జిల్లా తెలియజేశారు.

## విజయవాడ-వాడపల్లి ప్రత్యేక తీర్థయాత్ర ప్యాకేజీ ప్రారంభం

**ఆగస్టు 8 నుంచి ఏపీటీడీసీ సేవలు - బస్సు ప్రయాణం, అల్పాహారం, భోజనం కలిపి ప్యాకేజీ.**

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట




ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏపీటీడీసీ) భక్తులకు శుభవార్త అందించింది. శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ , వాడపల్లి దర్శనానికి వెళ్లే భక్తుల కోసం విజయవాడ - వాడపల్లి మధ్య ప్రత్యేక ఒకరోజు తీర్థయాత్ర ప్యాకేజీని ఈ నెల 8వ తేదీ నుంచి ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. ఈ ప్రత్యేక యాత్ర విజయవాడ సెంట్రల్ రిజర్వేషన్ కార్యాలయం నుంచి ఉదయం 4 గంటలకు బయలుదేరి, అదే రోజు సాయంత్రం 7 గంటలకు విజయవాడకు తిరిగి చేరుకుంటుంది. యాత్రికులకు సౌకర్యవంతమైన బస్సు ప్రయాణంతో పాటు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించనున్నారు. ఈ ప్యాకేజీకి పెద్దలకు రూ.1,160, పిల్లలకు రూ.1,000గా ఛార్జీలు నిర్ణయించారు. అయితే ఆలయ దర్శనం టికెట్ రుసుమును భక్తులే ప్రత్యేకంగా చెల్లించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. భక్తులు ముందస్తుగా తమ సీట్లను రిజర్వు చేసుకోవాలని సూచించారు. రిజర్వేషన్లు ఏపీటీడీసీ అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో లేదా విజయవాడ బందర్ రోడ్డులోని లెమన్ ట్రీ హోటల్ సమీపంలోని సెంట్రల్ రిజర్వేషన్ కార్యాలయంలో నేరుగా చేసుకోవచ్చని వెల్లడించారు. ఈ ప్రత్యేక తీర్థయాత్ర ప్యాకేజీ ద్వారా భక్తులకు సమయం ఆదా కావడంతో పాటు ప్రయాణ ఇబ్బందులు తగ్గుతాయని, వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి దర్శనానికి వెళ్లే వారికి ఇది మంచి అవకాశమని ఏపీటీడీసీ జనరల్ మేనేజర్ టి.ఎస్.వి. నారాయణ తెలిపారు.

## పామ్ ఆయిల్ తోటల్లో కాండం తెగులుపై అప్రమత్తంగా ఉండాలి



ప్రజా భూమి ప్రతినిధి - ఆగిరిపల్లి

పామ్ ఆయిల్ తోటల్లో కాండం తెగులు, బోరాన్ లోపం వంటి సమస్యలపై రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల ఉద్యాన అధికారి కె. జ్యోతి ప్రియాంక సూచించారు. అడవినెక్కలం గ్రామంలోని తోటకూర గోపికృష్ణ పామ్ ఆయిల్ తోటను పరిశీలించి, బోరాన్ లోపం ఉన్న చెట్లకు సిఫార్సు చేసిన మేరకు సూక్ష్మ పోషకాలు అందించాలని, కాండం తెగులు లక్షణాలు కనిపిస్తే వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. పూర్తిగా ఎండిపోయిన చెట్లను తొలగించి నాశనం చేయడంతో పాటు కొమ్ము పురుగు నివారణ చర్యలు కూడా చేపట్టాలని సూచించారు. రైతులు ఎరువులు, సూక్ష్మ పోషకాలను వ్యవసాయ శాఖ సిఫార్సుల మేరకు సరైన మోతాదులో వినియోగించాలని కోరారు.

## అలెగ్జాండర్ ఫ్లెమింగ్ జయంతి సందర్భంగా యాంటీబయాటిక్స్‌పై అవగాహన



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

మానవాళికి అత్యవసరమైన పెన్సిలిన్ మందును కనుగొని వైద్య రంగంలో విప్లవాత్మక మార్పుకు నాంది పలికిన శాస్త్రవేత్త అలెగ్జాండర్ ఫ్లెమింగ్ జయంతి సందర్భంగా పరస పద్మరాజారావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యాంటీబయాటిక్స్ వినియోగంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పూర్వ మానవత అధ్యక్షులు, రిజిస్టర్డ్ ఫార్మసిస్ట్ వెలుగుబంటి శ్రీనివాస్ విద్యార్థులకు యాంటీబయాటిక్స్ వినియోగం, పెన్సిలిన్ ఆవిష్కరణ ప్రాముఖ్యత, వైరస్‌లు మరియు బ్యాక్టీరియా మధ్య తేడాలు, వైద్యుల సూచన లేకుండా యాంటీబయాటిక్స్ వాడడం వల్ల కలిగే దుష్ప్రభావాలు, అలాగే యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్ వల్ల ఏర్పడే ప్రమాదాల గురించి సవివరంగా వివరించారు. అనవసరంగా యాంటీబయాటిక్స్ వినియోగించడం వల్ల భవిష్యత్తులో మందులు పనిచేయని పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉందని ఆయన విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులను ప్రశ్నలు అడిగి వారి అవగాహనను పరీక్షిస్తూ సరైన సమాధానాలు చెప్పిన వారికి బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయిని సి.హెచ్. సుబ్బలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆరోగ్యంపై సరైన అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. యాంటీబయాటిక్స్‌ను బాధ్యతాయుతంగా వినియోగించాల్సిన అవసరాన్ని ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు మనోజ్, హనుమంతరావు, వరలక్ష్మి, భారతి పాల్గొన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు వెలుగుబంటి శ్రీనివాస్‌ను ఆక్సిజన్ ప్లాంట్ మొక్కతో ఘనంగా సత్కరించారు.

## విద్యార్థినుల ఆరోగ్యమే భవిష్యత్తుకు బలమైన పునాది

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి





యుక్త వయస్సులో విద్యార్థినులకు శారీరక, మానసిక మార్పులపై సరైన అవగాహన ఉండటం ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు ఎంతో అవసరమని స్థానిక శ్రీ సాయిస్ఫూర్తి హాస్పిటల్స్ గైనకాలజిస్టు డాక్టర్ కె. మౌనిక తెలిపారు. మండలంలోని వేగేశ్వరపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థులకు రెండు రోజులుగా సాయిస్వతి హాస్పిటల్ ఆధ్వర్యంలో విద్యార్థుల యుక్త వయసు మరియు సిపిఆర్ఎస్ పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. పాఠశాలలో 7వ నుండి ఇంటర్ వరకు చదువుతున్న విద్యార్థినులకు ప్రత్యేక ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు.డాక్టర్ మౌనిక మాట్లాడుతూ యుక్తవయస్సులో కలిగే శారీరక మార్పులు సహజమైనవేనని, వాటిపై అపోహలు లేకుండా శాస్త్రీయ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, నెలసరి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రక్తహీనత నివారణ, మానసిక ఆరోగ్యం వంటి అంశాలపై విద్యార్థినులకు సులభంగా అర్థమయ్యే విధంగా వీడియో రూపంలో వివరించారు. అనంతరం విద్యార్థినులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ, వారి సందేహాలను నివృత్తి చేశారు. డాక్టర్ సంతోష్ నాయక్ విద్యార్థులకు అత్యవసర పరిస్థితుల్లో గుండె ఇబ్బందితో బాధపడుతున్న రోగులకు సిపిఆర్ఎస్ చేయడం ద్వారా ఏ విధంగా ఉపయోగపడుతుందో మనిషి ఆకారంలో గల బొమ్మకి సిపిఆర్ఎస్ వేసి విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో శ్రీ సాయిస్ఫూర్తి హాస్పిటల్స్ మేనేజింగ్ పార్ట్నర్ గూడా విజయరాజు, లింగంపల్లి సుధీర్ కుమార్, ఆసుపత్రి సిబ్బంది, ప్రభుత్వ జూనియర్ కళాశాల సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.విద్యార్థినుల ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం అభినందనీయమని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.

## తల్లిపాలే శిశువుకు తొలి రక్షణ కవచం

- బాలింతకు పౌష్టికాహారం అందించాలి
- ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మావతి.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.



శిశువు ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే అత్యంత అవసరమని ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మావతి పేర్కొన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గురువారం ఆత్రేయపురం మండలం లొల్ల గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు (కొలస్ట్రం) తప్పనిసరిగా ఇవ్వాలని, తొలి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే అందించాలని సూచించారు. బాలింతలు సమతుల్యమైన పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రతను పాటించాలని అన్నారు. శిశువులకు ప్రభుత్వం నిర్దేశించిన వ్యాక్సిన్లను సమయానికి వేయించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్ఎం నాగలక్ష్మి తల్లిపాల ప్రాముఖ్యత, శిశు సంరక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం తల్లులకు పలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, బాలింతలు, గర్భిణులు, తల్లులు పాల్గొన్నారు.

# ఆలమూరులో ప్రభుత్వ స్థలాల్లో 2 వేల టింబర్ మొక్కల నాటే కార్యక్రమం

## వీబీజీ రామ్‌జీ పథకం కింద హరితహారం, పాల్గొన్న ఎంపీడీఓ ఏ. రాజు, కూటమి నాయకులు.

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట



పర్యావరణ పరిరక్షణతో పాటు భావితరాలకు పచ్చని ప్రకృతిని అందించాలనే లక్ష్యంతో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరులో వీబీజీ రామ్‌జీ పథకం కింద గురువారం 2,000 టింబర్ మొక్కల నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కూటమి నాయకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ హరితహారం కార్యక్రమంలో ఆలమూరు మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) ఏ. రాజు ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. గ్రామంలోని ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలు, ప్రధాన రహదారుల వెంట, ఖాళీ ప్రభుత్వ స్థలాలు, ప్రజా అవసరాలకు కేటాయించిన ప్రదేశాల్లో టింబర్ మొక్కలను నాటారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటంతో పాటు భవిష్యత్తులో విలువైన కలప వనరులను పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ మొక్కలను ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఏ. రాజు మాట్లాడుతూ, వాతావరణ మార్పులు, పెరుగుతున్న కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడాన్ని సామాజిక బాధ్యతగా భావించాలని సూచించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించి పెంచినప్పుడే హరిత కార్యక్రమాల అసలు లక్ష్యం నెరవేరుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పచ్చద ¯నం కార్యక్రమాలకు ప్రజలందరూ సహకరించి గ్రామాలను మరింత హరితవనా లుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. కూటమి నాయకులు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం అమలు చేస్తున్న హరిత కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు.

ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను దత్తత తీసుకుని సంరక్షిస్తే భావితరాలకు ఆరోగ్యకరమైన, కాలుష్యరహిత వాతావరణాన్ని అందించగలమని పేర్కొన్నారు.

# మన్యం బంద్‌ను జయప్రదం చేయండి



ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం.

మండలంలో ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో జరిగే 8వ తేదీన మన్యం బంద్ను అలాగే 9వ తేది జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ గ్రామాన ప్రచారం చేస్తూ తిరుగుతున్న ఆదివాసి నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికలకు ముందు ఇచ్చినటువంటి జీవో నెంబర్ 3 పునరుద్ధరణ కోసం హామీని నిలబెట్టుకోవాలని, తక్షణమే కమిటీలు పెట్టి కాలయాపన చేయకుండా ఉద్యోగ నియామక చట్టం చేసి 100% ఉద్యోగాలు ఏజెన్సీ ప్రాంతంలో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే 1/70 చట్టం పై సుప్రీంకోర్టులో వెంటనే రిట్ పిటిషన్ వేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి గిరిజనులకి న్యాయం చేసే విధంగా ప్రయత్నం చేయాలని లేని పక్షంలో ఆదివాసులందరిని ఐక్యం చేసి భారీ ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వమే ఈ దినోత్సవ సందర్భంగా నిధులు కేటాయించి అధికారిక కార్యక్రమాలు జరపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఆదివాసి నాయకులు పూనెం ప్రదీప్ కుమార్, కారం సుందరయ్య, చిక్కాల బాలకృష్ణ, పాయం లక్ష్మణరావు, పోడియం రాజు, పిట్ట రామారావు, కోటం జయరాజ్, కుర్సం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగునికి జనసేన పార్టీ తరపున ఆర్థిక సహాయం

- దివ్యాంగునికి అండగా నిలిచిన జనసేన పార్టీ నాయకులు మరియు జనసైనికులు
- 50 కేజీల బియ్యం కూరగాయలు 6100 రూపాయలు వితరణ

ప్రజా భూమి ప్రతినిధి–కూనవరం

మండలంలోని పైడిగూడెం గ్రామానికి చెందిన బత్తుల కొమరయ్య (38) కాలులో మేకు గుచ్చుకున్నందున మోకాలి పై భాగం వరకు కాలు తీసేయగా జీవనోపాధి కరువైంది. కడు పేదరికంలో ఉన్న కొమరయ్య జనసేన పార్టీని ఆశ్రయించగా ఆయనకి 50 కేజీల బియ్యం నిత్యావసర సరుకులు 6100/- జనసైనికులు అందరూ కలిసి ఇవ్వడం జరిగింది. అదేవిధంగా అతనికి కాలు తీసేసి ఐదు సంవత్సరాలు అయినా కూడా పెన్షన్ రాకపోవడం ఆ కుటుంబాన్ని మరింత ఆర్థిక సంక్షోభంలోనికి నేట్టేసింది. పెన్షన్లు వచ్చిన వెంటనే త్వరితగతను పెన్షన్ వచ్చే విధంగా చేస్తామని జనసేన నాయకులు హామీ ఇవ్వడం జరిగింది. అతనికి వీల్ చైర్ వెహికల్ కూడా ప్రభుత్వం నుండి మాట్లాడి వచ్చే విధంగా చూస్తామని చెప్పడం జరిగింది. జనసేన పార్టీ అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏ విధంగా అయితే కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలుస్తారు అదేవిధంగా ఆయన అడుగు జాడల్లో కూనవరం జనసేన పార్టీ పేదలకు సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందిస్తూనే ఉంటుందని ఈ సందర్భంగా జనసేన నాయకులు తెలియజేశారు.



ఈ సందర్భంగా జనసైనికులు అందరూ చేయి చేయి కలిపి సంఘటనకు స్పందించి సహృదయంతో సహాయం చేసిన జనసైనికులు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జనసేన మండల నాయకులు దాసరి నరేం ద్ర కుమార్, బందారు సాంబశివరావు, బుడుగుల బద్రి, మల్లంపల్లి హేమంత్, జన సైనికులు వాసు, కృష్ణార్జున రావు,శ్రీరామ్, సాయి, అప్పన్న, దీపక్, వెంకటేష్, అశోక్, విజయ్, పవన్, మౌళి, పండు, వంశి, రాంబాబు , చిన్ని,వెంకన్న,వివేక్, సంతోష్, బాబీ జనసేన వీర మహిళ జయ, జన సైనికులు పాల్గొన్నారు

## బ్యాడ్మింటన్ మిక్స్డ డబుల్స్‌లో ప్రతిభ చాటిన మోడరన్ విద్యార్థి అభిషేక్

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం.



ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోనెక్స్ సన్ రైజ్ రాష్ట్ర సీనియర్ బాడ్మిం టన్ ఛాంపియన్షిప్ - 2026 లో భాగంగా శ్రీకాకుళంలో జరిగిన పోటీలలో మోడరన్ జూనియర్ కాలేజి నందు ఇంటర్మీడియట్ సెకండియర్ చదువుతున్న బోను అభిషేక్ సత్తా చాటాడు. మిక్స్డ డబుల్స్ కాంపిటీషన్ నందు అభిషేక్ రన్నర్ గా నిలిచినట్లు మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు గురువారం తెలియజేసారు. ఈ సందర్భంగా రావు మాట్లా డుతూ పాల్గొంటున్న ప్రతి పోటీ నందు అభిషేక్ తన ప్రతిభను చాటుకుంటున్నాడని అభినందించారు. రాబోయే కాలంలో అభిషేక్ దేశం గర్వించదగిన గొప్ప బ్యాడ్మింటన్ క్రీడాకారుడు కావాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అభిషేక్ ను ప్రిన్సిపాల్ సిహెచ్ రాజేష్, వైస్ ప్రిన్సిపల్ పి.ఎస్.ప్రకాష్, అకాడమిక్ అడ్వైజర్ సిహెచ్ శ్రీనివాస్,మోడరన్ జూనియర్ కాలేజీ సిబ్బంది అభినందించారు.

## కూలిపోయిన డ్రైనేజీలు నిర్మించాలి.

–మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం.



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

రామచంద్రపురం మున్సిపాలిటీ పరిధిలోగల సూర్య నగర్ నాలుగో వార్డ్ పరిధిలో గల పలు సమస్యలుపై మున్సిపల్ కమిషనర్ రాజుకి స్థానికులు ఒక వినతి పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు గురువారం పట్టణంలో గల ఈ వార్డు నందు కూలిపోయిన డ్రైనేజీలు నిర్మించాలని, అలాగే ఖాళీ స్థలాల్లో అడవి లాగా పెరిగిన మొక్కలను తొలగించాలని వీటివలన పాములు విషపురుగులు తిరుగుతున్నాయని పేర్కొన్నారు . అదేవిధంగా కూలిపోయిన డ్రైనేజీలో కారణంగా పలు చోట్ల మురికి నీరు నిలిచిపోతుందని వీటి కారణంగా దోమలు ఎక్కువై సమస్యగా మారిందని మా సమస్యను పరిష్కరించాలని పేర్కొన్నారు అలాగే ఈ సమస్యపై మంత్రి వాశంశెట్టి శభాష్ కి ,మున్సిపల్ అధికారులకు వినతిపత్రం సమర్పించినట్లు పేర్కొన్నారు

## బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీ ప్రసన్నను కలిసిన బిజెపి నేతలు.

–కారు ప్రమాదంలో గాయపడిన లక్ష్మీ ప్రసన్నను పరామర్శ.



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

ఇటీవల కారు ప్రమాదంలో స్వల్పంగా గాయపడిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీ ప్రసన్నను కాకినాడలో వారి స్వగృహం నందు డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బిజెపి అధ్యక్షులు అడబాల సత్యనారాయణ, జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ శాసన సభ్యులు అయ్యాజీ వేమా, రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్, ఎస్.ఐ.ఆర్ జిల్లా సహ సమన్వయకర్త కృష్ణ సుందర్, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి నాగిరెడ్డి సతీష్ రావు తదితర బిజెపి నాయకులు కలిసి ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.



# చేనేతకు చేయూత.. నేతన్నల కుటుంబాలకు ఆర్థిక భరోసా


ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

చేనేత కార్మికులకు ఆర్థిక భరోసా కల్పించి, వారికి గౌరవప్రదమైన జీవనం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. రామచంద్రపురం నియోజకవర్గంలోని కే.గంగవరం మండలం అద్దంపల్లి గ్రామంలో గురువారం నేతన్నలతో ముఖాముఖి సమావేశం నిర్వహించి వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చేనేత రంగాన్ని పునరుజ్జీవింపజేయడానికి కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చీరాలలో అర్హులైన నేతన్నలకు ఏడాదికి రూ.25 వేల ఆర్థిక సాయం అందించే ప్రతిష్టాత్మక పథకాన్ని ప్రారంభించడం చేనేత కుటుంబాలకు ఎంతో ఊరటనిస్తుందన్నారు.చేనేత కార్మికుల శ్రమకు తగిన గౌరవం దక్కేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. మగ్గంపై పనిచేసే నేతన్నలకు 200 యూనిట్ల వరకు, మరమగ్గంపై పనిచేసే వారికి 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. అంతేకాకుండా ముద్ర రుణాలు, త్రిఫ్ట్ ఫండ్ నిధులు వంటి పథకాల ద్వారా చేనేత కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.చేనేత వస్త్రాలను కొనుగోలు చేయడం ద్వారా మన సంస్కృతిని, సంప్రదాయాన్ని కాపాడటమే కాకుండా వేలాది నేతన్న కుటుంబాలకు ఉపాధి కల్పించిన వారమవుతామని చెప్పారు. ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి స్థానిక నేతన్నలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.అనంతరం వాసంశెట్టి సత్యం స్వయంగా చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి నేతన్నలకు ప్రోత్సాహం అందించారు. దీంతో చేనేత కార్మికులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, మంత్రి వాసంశెట్టి సుభాష్ కు, వాసంశెట్టి సత్యంకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కే.గంగవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేడిశెట్టి రవికుమార్, స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్ కూటమి పార్టీ నాయకులు, చేనేత కార్మికులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# డిఎస్సీ లీకేజీకి పాల్పడిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

- రామచంద్రపురంలో వైసిపి శ్రేణులు రిలే నిరాహార దీక్షలు.
- డీఎస్సీ నోటిఫికేషన్ పై సిబిఐ విచారణ జరిపించాలి



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం.

2025 డిఎస్సి పేపర్ లీకేజీ , అక్రమాలకు పాల్పడిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని రామచంద్రపురం నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ పిల్లి సూర్య ప్రకాష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్సీపీ జాతీయ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు రామచంద్రపురం నియోజకవర్గ స్థాయిలో పలువురు వైసీపీ శ్రేణులు పాల్గొని పట్టణంలో మున్సిపల్ కార్యాలయం ఎదురుగా గల వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొలి రోజు కాజులూరు మండల వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు ఈ రిలే నిరాహార దీక్షలో పాల్గొని కొనసాగించారు . రామచంద్రపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ కోఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన మరియు విద్యార్థి విభాగాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా హాజరై పలువురు మాట్లాడుతూ డీఎస్సీ-2025 నోటిఫికేషన్‌పై సీబీఐ విచారణ జరిపించాలని, అలాగే డీఎస్సీ పేపర్ లీకేజీ , అక్రమాలకు పాల్పడిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని,విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రభుత్వాన్ని ఈసందర్భంగా డిమాండ్ చేశారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం వైఎస్సార్సీపీ నిరంతరం ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఈసందర్భంగా నాయకులు స్పష్టం చేశారు.



# కూటమి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోంది

- ప్రజా విశ్వాసమే ప్రభుత్వానికి బలం.
- వైసీపీ హయంలో రాష్ట్రం సర్వనాశనం.
- చెముడులంకలో జరిగిన రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు.

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.

ప్రజల విశ్వాసమే ప్రభుత్వానికి బలమని, ప్రతి గ్రామం అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. గురువారం ఆలమూరు మండలం చెముడు లంకలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకొని కరపత్రాలను అందజేశారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. గత రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు,



చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. తల్లికి వందనం, స్త్రీశక్తి, దీపం 2.0, అన్నదాత సుఖీభవ, పెంచిన పింఛన్లు తదితర పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులనూ ప్రజలకు వివరించారు. అలాగే ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వైసీపీ హయాంలో రాష్ట్రం సర్వనాశనం అయిందన్నారు. అప్పుడు జరిగిన ఆర్థిక విధ్వంసాన్ని సరిచేయడానికే చాలా సమయం పట్టిందన్నారు. అయినా ప్రతి హామీని నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. చెముడు లంక గ్రామంలో బ్రిడ్జికి అప్రోచ్ రోడ్డు పూర్తి చేయడం జరిగిందన్నారు, సిమెంట్ రోడ్ల నిర్మాణం పూర్తయిందని, మంచినీటి ట్యాంకు నిర్మాణం త్వరలో పూర్తవుతుందని అన్నారు. మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు త్వరలో శ్రీకారం చుడతామన్నారు. భవిష్యత్తులో ఆలమూరు మండలంలోని ప్రతి గ్రామంలో వాటర్ ట్యాంకుకు గోదావరి జలాలు అందేలా నిధులు మంజూరై ఉన్నాయన్నారు. బహిరంగ మార్కెట్లో బియ్యం ధరలు పెరిగాయని తెలియగానే ప్రజలకు సబ్సిడీ ధరపై బియ్యాన్ని సైతం అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. రెండేళ్ల కాలంలో రూ.1.50 లక్షల కోట్ల సంక్షేమం రాష్ట్ర ప్రజలకు అందించడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఇది ఒక రికార్డ్ అన్నారు.

## పుట్టగుంట సతీష్ కుమార్ జన్మదిన వేడుకలు.



ప్రజాభూమి ప్రతినిధి–పెదపాడు.

హనుమాన్ జంక్షన్ కి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త పుట్టగుంట సతీష్ కుమార్ జన్మదినం సందర్భంగా, శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి దేవస్థానం చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు సతీష్ కుమార్ స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా వేమూరి శ్రీనివాసరావు, శ్రీ అభయ ఆంజనేయ స్వామివారి కృపాకటాక్షాలతో పుట్టగుంట సతీష్ కుమార్ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6


శుక్రవారం 07 ఆగస్టు 2026


# అనంతపురంలో జాతీయ హార్టికల్చర్ సంస్థలు ఏర్పాటు చేయాలి

### -కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కి ఎంపీ అంబికా వినతి

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం జిల్లాను దేశంలోనే ప్రముఖ హార్టికల్చర్ కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా కీలక చర్యలు తీసుకోవాలని కేంద్ర వ్యవసాయ ఉ రైతు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కి అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ వినతిపత్రం సమర్పించారు. అనంతపురం జిల్లాలో జాతీయ స్థాయి హార్టికల్చర్ సంస్థలు, పరిశోధన కేంద్రాలు, మార్కెటింగ్ మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అనంతపురం జిల్లా ప్రస్తుతం "ఆంధ్రప్రదేశ్ ఫ్రూట్ బౌల్" గా పేరుగాంచిందన్నారు. జిల్లాలో సుమారు 1,21,761 హెక్టార్లలో ఉద్యాన పంటలు సాగవుతుండగా, ఏటా 32.63 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరుగుతోందని తెలిపారు. అరటి, దానిమ్మ, బత్తాయి, నారింజ, బొప్పాయి, జామ, సపోటా వంటి పండ్ల ఉత్పత్తిలో జిల్లా రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలుస్తోందని కేంద్ర మంత్రికి వివరించారు. వరుస కరువుల కారణంగా వేరుశెనగ సాగు తగ్గినప్పటికీ రైతులు ఉద్యాన పంటల వైపు మళ్లి తమ ఆదాయాన్ని పెంచుకున్నారని పేర్కొన్నారు. అనంతపురం రైతులు ప్రస్తుతం 26 రకాల పండ్ల పంటలు, 29 రకాల కూరగాయలు, 8 రకాల సుగంధ ద్రవ్యాలు, 7 రకాల తోటల పంటలు, 10 రకాల పూల పంటలు, 5 రకాల ఔషధ మొక్కలు సాగు చేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా అవకాడో, లీచీ, మకాడామియా, నాన్-చిల్లింగ్ ఆపిల్ వంటి విదేశీ పంటలను కూడా విజయవంతంగా సాగు చేస్తూ ఆధునిక వ్యవసాయ సాంకేతికతను స్వీకరిస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న రాయలసీమ హార్టికల్చర్ హబ్ కార్యక్రమం ద్వారా వచ్చే మూడు సంవత్సరాల్లో అనంతపురం జిల్లాలో మరో 90 వేల హెక్టార్లలో ఉద్యాన పంటల సాగు విస్తరించనుందని, ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.40,000 కోట్లతో పాటు కేంద్రం నుంచి రూ.60,000 కోట్ల సహకారం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు రాయలసీమను దేశంలోనే అతిపెద్ద ఉద్యాన కేంద్రంగా మార్చే సామర్థ్యం కలిగి ఉందన్నారు. ఈ నేపథ్యంలో రైతులకు మరింత ప్రయోజనం చేకూరేలా కేంద్ర ప్రభుత్వం అనంతపురంలో నాలుగు కీలక సంస్థలను ఏర్పాటు చేయాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. జాతీయ ఉద్యానవన మండలి (నేషనల్ ఆర్టికల్చర్ బోర్డ్)



ప్రాంతీయ కార్యాలయం రైతులకు సాంకేతిక మార్గదర్శకత్వం, నాణ్యమైన నాట్ల సరఫరా, పంట అనంతర మౌలిక వసతులు, మార్కెటింగ్ అనుసంధానం, ఆర్థిక సహాయం అందించేందుకు అవసరమని సూచించారు. జాతీయ హార్టికల్చర్ శిక్షణ కేంద్రం ఆధునిక సాగు పద్ధతులు, నాణ్యమైన ఉత్పత్తి, పంట అనంతర నిర్వహణ, ఎగుమతి ప్రమాణాలపై రైతులు, యువ పారిశ్రామికవేత్తలు, వ్యవసాయ విస్తరణ అధికారులకు శిక్షణ అందించేందుకు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ప్రాంతీయ సిట్రస్ పరిశోధన కేంద్రం అనంతపురంలో సుమారు 38 వేల హెక్టార్లలో బత్తాయి సాగు జరుగుతున్న నేపథ్యంలో వైరస్ రహిత నాణ్యమైన నాట్లు, పరిశోధన, ధృవీకరించిన బడ్‌వుడ్ సరఫరా కోసం ప్రత్యేక పరిశోధన కేంద్రం అవసరమని వివరించారు. టెర్మినల్ మార్కెటింగ్ ఫెసిలిటీ (గ్రేడింగ్, సార్టింగ్, ప్యాకేజింగ్, కోల్డ్ స్టోరేజ్, రైపెనింగ్, ప్రాసెసింగ్, మార్కెటింగ్ వంటి సమగ్ర సదుపాయాలతో కూడిన కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే పంట అనంతర నష్టాలు తగ్గడంతో పాటు రైతులకు గిట్టుబాటు ధర లభించి ఎగుమతులు పెరుగుతాయని తెలిపారు. ఈ నాలుగు కేంద్రాల ఏర్పాటు వల్ల అనంతపురం జిల్లాతో పాటు మొత్తం రాయలసీమ హార్టికల్చర్ రంగం దేశవ్యాప్తంగా మరింత గుర్తింపు పొందుతుందని, రైతుల ఆదాయం పెరగడం, గ్రామీణ ఉపాధి అవకాశాలు విస్తరించడం, ఎగుమతులు పెరగడం, సుస్థిర వ్యవసాయాభివృద్ధికి బలమైన పునాది ఏర్పడుతుందని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ నేపథ్యంలో రైతాంగ ప్రయోజనాల దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం వీలైనంత త్వరగా ఈ ప్రతిపాదనలకు ఆమోదం తెలపాలని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ని ఎంపీ అంబికా కోరారు.

# విద్యార్థులకు కవితల పోటీలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

తెలుగు భాషా దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థుల్లో తెలుగు పట్ల ఆసక్తి పెంపొందించాలన్న ఉద్దేశంతో విద్యార్థులకు తపన సాహిత్య వేదిక ఆధ్వర్యంలో కవితల పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సడ్లపల్లె చిదంబరరెడ్డి, ఏటిగడ్డ అశ్వర్థ నారాయణ, సిద్ధగిరి శ్రీనివాస్, రాజశేఖర్ రెడ్డి, ఎం.సి.గంగాధర్, సి.గంగిరెడ్డి, యు.గంగాధర్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఇందుకు సంబంధించిన వివరాలను వివరించారు. విద్యార్థులలో తెలుగు భాష మీద మమకారాన్ని పెంచడానికి, మనసు పొరల్లో దాగిన సాహిత్య కళలను విద్యార్థుల నుండి వెలికి తీయాలనే కృషిలో భాగంగా కవితల పోటీలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి పాఠశాల నుండి విద్యార్థులను ప్రోత్సహించి ఈ నెల 29వ తేదీ తెలుగుభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగుభాష గొప్పదనం, విద్యార్థులు క్రమశిక్షణ, మద్యపానం వల్ల అనర్థాలు, ప్రకృతి పరిరక్షణ, పౌరులు సామాజికబాధ్యతలు, మహిళల పట్ల గౌరవం, స్వయం కృషి అనే అంశాల్లో ఏదో ఒక అంశంపై 30 పంక్తులకు మించకుండా కవితలు రాసే విధంగా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని సూచించారు. ఆయా అంశాలపై రాసిన కవితలను పోస్టు ద్వారా లేదా వ్యక్తులచే తపన సాహిత్యవేదిక, 21.6.139, టీచర్స్ కాలనీ. హిందూపురం.. 515 211. అనే చిరునామాకు ఈ నెల 18వ తేదీ లోపు చేర్చాల్సి ఉంటుందన్నారు. అదే విధంగా ఆయా అంశాలపై ఈ నెల 29వ తేదూ ఉదయం 10 గంటలకు పట్టణంలోని

# కె. బసవనపల్లి పాఠశాల లో హిరోషిమా దినోత్సవం

ప్రజాభూమి, హిందూపురం టౌన్ మండల పరిధిలోని కె.బసవనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం హిరోషిమా దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు ప్లే కార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా యుద్ధాలు వద్దు - శాంతి ముద్దు, యుద్ధాల్లో గెలిచే వారు ఉండరు - ఓడి పోయేది మానవత్వమే, అణ్వాయుధాలు వద్దు - అన్న, వస్త్రాలు కావాలి, సైన్స్ ను మానవ కల్యాణం కోసం ఉపయోగిస్తాం - విశ్వమానవ శ్రేయస్సును కోరుకుందాం అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. ప్రధానోపాధ్యాయులు రవీంద్రారెడ్డి మాట్లాడుతూ, యుద్ధాలు లేని సమాజం, ప్రపంచ శాంతి కోసం ప్రపంచ దేశాలు కృషి చేయాలన్నారు. సైన్స్ ను మానవ శ్రేయస్సు కోసం ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజశేఖరరెడ్డి, సురేష్ కుమార్, విద్యార్థులు ఆరీఫా, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్చరీ పోటీల్లో హిందూపురం విద్యార్థుల ప్రతిభ




ప్రజాభూమి, హిందూపురం టౌన్

ముంబైలో జరిగిన జాతీయ స్థాయి ఆర్చరీ పోటీల్లో హిందూపురం విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. గత నెల 31వ తేదీ నుండి ఈ నెల 2వ తేదీ వరకు ముంబైలో ముంబై ఆర్చరీ మేయర్ కప్పు జాతీయ స్థాయి పోటీలు జరిగాయి. ఈ ఈ పోటీలు హిందూపురంలోని విజయాస్ ఆర్చరీ అకాడమీలో శిక్షణ పొందిన విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారు. అండర్ 17 విభాగంలో ఎంపీ హితేష్ దత్త, అండర్ 14 విభాగంలో మోక్షిత్ బంగారు పతకాలను సాధించగా కెఆర్ శ్రీరామ్, విష్ణువర్ధన్ రజత పథకాలు సాధించగా సీ.ధనుష్ కుమార్, సీ. కిషోర్ కుమార్ లు కాంస్య పతకాలను సాధించినట్లు అకాడమీ నిర్వాహకులు అనూష తెలిపారు. జాతీయ స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అకాడమీ ప్రతినిధులు అభినందించారు.

## ఎం ఎల్ టి కోర్సు కు ప్రవేశం జరుగుతున్నాయి

### -ప్రిన్సిపాల్ డా. జి. కవిత



ప్రజాభూమి ప్రతినిధి శింగనమల

శింగనమల మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, 2026--27 విద్యా సంవత్సరానికి మెడికల్ ల్యాబోరేటరీ టెక్నీషియన్ (మీల) కోర్సు ప్రారంభించబడింది. ఆసక్తి గల విద్యార్థులు ఈ కోర్సులో ప్రవేశాలు పొందవచ్చు. దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ: 17-08-2026. అర్హత గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిర్ణీత గడువులోగా కళాశాలలో సంప్రదించి అడ్మిషన్ పొందగలరు. ప్రిన్సిపాల్ డా. జి. కవిత ప్రభుత్వ జూనియర్ కళాశాల, శింగనమల

## ఇచ్చిన హామీలను అమలు చేయడంలో సీఎం చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ విఫలం

### - జీపు జాతరలో సిపిఎం నాయకులు



ప్రజాభూమి, పుట్లూరు.

ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నారా చంద్రబాబు నాయుడు తన కుమారుడు నారా లోకేష్ విఫలమయ్యారని సిపిఎం నాయకులు ఆరోపించారు. పుట్లూరు మండలానికి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార జీపు రావడం జరిగినది, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ప్రజలను మోసం చేశారు. జిల్లా కార్యదర్శి వి, నారాయణస్వామి మాట్లాడుతూ! కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకుని సంబరాలు చేసుకుంటున్న, ప్రజలకు సంక్షేమ ఫలాలు అందలేదని విమర్శించారు.సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు.నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి యువతను మోసం చేశారని ఆరోపణ చేశారు. ప్రభుత్వం పేపర్లు, టీవీల్లో ప్రచారం తప్ప గ్రామీణ ప్రజలకు ఎలాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేకూరలేదు.శింగనమల నియోజకవర్గంలో రెండేళ్లగా చెప్పుకోదగ్గ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని ఆరోపణ. నియోజకవర్గ వ్యాప్తంగా అక్రమ ఇసుక, మట్టి మాఫియా యథేచ్ఛగా కొనసాగుతోందని సిపిఐ ఆందోళన చేయడం జరుగుతుందన్నారు. అక్రమాలపై ఎమ్మెల్యే, కూటమి నాయకులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించడం జరిగినది. హెచ్ఎల్సీ కాలువను వెంటనే ఆధునీకరించి రైతులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వానికి సిపిఐ హెచ్చరిక చేయడం జరిగినది. కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలు, ప్రజావ్యతిరేక విధానాలను ఇంటింటికీ తీసుకెళ్లేందుకు ప్రచార జాత నిర్వహిస్తున్నట్లు ప్రకటన.ప్రజలను చైతన్యపరిచి ఉద్యమ కట్టడానికి సిపిఐ జాత కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. రేపే మండల కార్యదర్శి డి పెద్దయ్య, మండల సహాయ కార్యదర్శి బాలు, డి హెచ్ పి ఎస్ మండలాధ్యక్షుడు పెద్దన్న, రాఘవేంద్ర, రాజు, ఓబుల్రెడ్డి, నడిపి దావీదు, దేవరాజు, నారాయణ, ఎం,నారాయణ, పుట్లూరు నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# అతి తక్కువ ఫీజు తో "జర్నలిజంలో డిప్లొమా కోర్సు" చేసే మంచి అవకాశం

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

అతి తక్కువ ఫీజు తో "జర్నలిజంలో డిప్లొమా కోర్సు" చేసే మంచి అవకాశాన్ని సి.ఆర్. మీడియా అకాడమీ అందిస్తోందని ఛైర్మన్ శ్రీ ఆలపాటి సురేశ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కోర్సు ప్రత్యేకంగా వర్కింగ్ జర్నలిస్టుల కోసం ఉద్దేశించనదైనా,, జర్నలిజం వృత్తిలో అభిరుచి కలిగిన డిగ్రీ ఉత్తీర్ణులైన సాధారణ అభ్యర్థులు కూడా ఈ డిప్లమా కోర్సుకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని ఆ ప్రకటలో ఆయన తెలిపారు. జర్నలిజంలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పే లక్ష్యాలకు అనుగుణంగా ఈ కోర్సును రూపొందించామన్నారు. జర్నలిస్టులకు వృత్తిపరమైన విద్యార్హత ఉంటే మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ జర్నలిజం ఉ మాస్ కమ్యూనికేషన్ ప్రొఫెసర్, ప్రస్తుత ఒంగోలు ఆంధ్ర కేసరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ అయిన ప్రొ. డి.వి.ఆర్.మూర్తి ఆధ్వర్యంలోని వివిధ యూనివర్సిటీల జర్నలిజం డిపార్టుమెంట్ ప్రొఫెసర్ లతో కూడిన "బోర్డు ఆఫ్ స్టడీస్" ఈ డిప్లొమా కోర్సును రూపొందించిందని ఆయన తెలిపారు. ఎలెక్ట్రానిక్, సోషల్ మీడియా ల న్యూస్ చానెళ్లకు, పత్రికలకు ఉన్నత ప్రమాణాలతో పనిచేయ గలిగిన సామర్థ్యం ఈ కోర్సును నేర్చుకోవడందా్వారా అభ్యర్థులు పొందగలరన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ జర్నలిజం ఉ మాస్ కమ్యూనికేషన్స్ విభాగం రిటైర్డ్ హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంట్ ప్రొఫెసర్ పి. బాబీ వర్ధన్ "కోర్సు డైరెక్టర్ గా వ్యవహరిస్తారన్నారు. అదే విధంగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం , మాస్ కమ్యూనికేషన్స్ విభాగం హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటు ప్రొ. కె. జోతిర్మయి యూనివర్సిటీ తరపున కోఆర్డినేటర్ గా వ్యవహరిస్తారన్నారు. ఈ కోర్సు కాల వ్యవధి 6 నెలలని ఆయన తెలిపారు. ఎంపిక చేసిన రిటైర్డ్ అధ్యాపకులు, సీనియర్ జర్నలిస్టులచే క్లాసులు నిర్వహిస్తామన్నారు. ప్రతి రోజు సోమవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం గం. 8 నుంచి 9 వరకు, 9 నుంచి 10 వరకు రెండు క్లాసులు జరుగుతాయన్నారు. ఆన్ లైన్ (కరెస్పాండెన్సు) విధానంలో ఈ క్లాసులు నిర్వహిస్తామన్నారు. కోర్సు పూర్తి అవుతున్న సమయంలో ప్రతి అభ్యర్థి కోర్సు డైరెక్టర్ ఆధ్వర్యంలో అస్సైన్ మెంట్స్ రాయాల్సి ఉంటుందని



తెలిపారు. పరీక్షల్లో అభ్యర్థులు పొందిన మార్కులు అస్సైన్మెంట్ మార్కులు కలిపి తుది ఫలితాలను ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వెల్లడిస్తుందన్నారు. ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు నాగార్జున యూనివర్సిటీ డిప్లొమా సర్టిఫికెట్ జారీ చేస్తుందన్నారు. ఇందుకోసం మీడియా అకాడమీ, ఆచార్య నాగార్జున యూనివర్సిటీలు ఒక ఒప్పందం కుదుర్చుకున్నాయన్నారు. వర్కింగ్ జర్నలిస్టులు డౌన్ లోడ్ చేసుకున్న దరఖాస్తులో తమ వివరాలు నింపి ఇంటర్ మీడియట్ సర్టిఫికెట్, అక్రిడిటేషన్ కార్డు లేదా ఐ.డి.కార్డు లేదా సర్వీసు ధ్రువీకరణ పత్రం జెరాక్స్ కాపీ లను సెక్రెటరీ, సి.ఆర్. మీడియా అకాడమీ పేరున తీసిన రూ. 2000/- డిమాండ్ డ్రాఫ్ట్ ను జతపరచి అప్లికేషను పంపుకోవాలని ఆయన సూచించారు. జర్నలిజం పై అభిరుచి కలిగిన ఇతర అభ్యర్థులు దరఖాస్తుతో డిగ్రీ సర్టిఫికెట్, సెక్రెటరీ సి.ఆర్.మీడియా అకాడమీ పేరున తీసిన రూ. 2500/- డిమాండ్ డ్రాఫ్ట్ ను జతపరచి పంపుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకునేందుకు అభ్యర్థులు లింక్ ను క్లిక్ చేసి దరఖాస్తును డౌన్ లోడ్ చేసుకోవాలన్నారు. ఇతర వివరాలు కూడా ఈ లింక్ లో పొందుపరచామన్నారు. దరఖాస్తులను దిగువ చిరునామాకు పంపుకోవాల్సిందిగా ఆయన పేర్కొన్నారు. సెక్రెటరీ, ఆంధ్ర ప్రదేశ్ సి.ఆర్. మీడియా అకాడమీ, 40-6/4-8, 4 వ అంతస్తు, రెవెన్యూ కాలనీ, మొగల్రాజపురం, విజయవాడ. 520 010; దరఖాస్తులు పంపేందుకు చివరి తేది ఈ నెల (ఆగస్టు) 20వ తేదీ అని ఆయన తెలిపారు. సెప్టెంబర్ మొదటివారం నుంచి క్లాసులు ప్రారంభమౌతాయన్నారు. సెక్రెటరీ, సి.ఆర్. మీడియా అకాడమీ వారిచే జారీ చేయడమైనది.

# భారతకమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో కడవకల్లులో జీపు జాత కార్యక్రమం

### ఆగస్టు 17న కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసనను జయప్రదం చేయాలని పిలుపు.



ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు మండలం కడవకల్లు గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో ఈరోజు జీపు జాత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ అనంతపురం జిల్లా కార్యదర్శి పాలెం నారాయణస్వామి, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజారెడ్డి హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా జీపు జాత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు వాటి పరిష్కారం కోసం అన్ని నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమం కొనసాగుతుందని పేర్కొన్నారు.ప్రజల హక్కుల పరిరక్షణ, రైతులు, కార్మికులు, కౌలు రైతులు, నిరుద్యోగ యువత, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, ధరల పెరుగుదల నియంత్రణ, ఉపాధి కల్పన, సంక్షేమ పథకాల సమర్థ అమలు తదితర ప్రజా డిమాండ్ల సాధన కోసం ఆగస్టు 17న అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న భారీ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ప్రజలందరూ, పార్టీ శ్రేణులు, రైతులు, కార్మికులు, యువజనులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి టి నారాయణస్వామి గారు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి చెన్నప్ప యాదవ్, గారు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కేశవరెడ్డి గారు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీటి. రామాంజనేయులు,సిపిఐ నియోజకవర్గ నాయకులు రామాంజనేయులు, ప్రజానాట్యమండలి కుల్లాయప్ప, పుట్లూరు మండల నాయకులు, పులరంగడు, ఎన్ గోపాలకృష్ణ సత్తార్ గోపాల్ యాదవ్, చంద్రశేఖర్ యాదవ్, నాగయ్య, ఓబుల్ రెడ్డి, నరసింహులు,బాల గురయ్య, బాలు, మారుతి ప్రసాద్,రైతులు సోస్సం.వాసుదేవ రెడ్డి, వెంకట్రాముడు, చిన్న ఓబులపతి, సంఘం నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై మున్సిపాలిటీ ప్రత్యేక తనిఖీలు

### -ప్లాస్టిక్ వినియోగంపై ప్రజలకు అవగాహన, దుకాణాలకు జరిమానాలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టేందుకు మున్సిపల్ అధికారులు గురువారం ప్రత్యేక అవగాహన కార్యక్రమంతో పాటు తనిఖీలు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, అసిస్టెంట్ కమిషనర్ క్రాంతికుమార్ ఆదేశాల మేరకు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు శంకర్, నిజాముద్దీన్, కేశవ ఆధ్వర్యంలో పట్టణంలోని పలు వాణిజ్య ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం వల్ల క్యాన్సర్, చర్మ వ్యాధులు, శ్వాసకోశ సంబంధిత అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ప్రజలకు, వ్యాపారులకు అధికారులు వివరించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, నిషేధిత ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని పూర్తిగా నిలిపివేయాలని సూచించారు. తనిఖీల్లో నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను విక్రయిస్తూ, వినియోగిస్తున్నట్లు గుర్తించిన పలువురు దుకాణదారులపై మున్సిపల్ నిబంధనల ప్రకారం జరిమానాలు విధించారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి ప్రత్యేక తనిఖీలు కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. ప్రజలు, వ్యాపారులు పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను వినియోగించి ప్లాస్టిక్ రహిత హిందూపురం నిర్మాణానికి సహకరించాలని అధికారులు కోరారు.

# పుట్లూరు మండలంలో 39నుండి 41కి పెంచినపోలింగ్ కేంద్రాలు.



ప్రజాభూమి, పుట్లూరు.

శింగనమల నియోజకవర్గం పుట్లూరు మండలం లో ఎస్ ఐ ఆర్ 2026 జరుగుతున్న సమయంలో పుట్లూరు మండలం నకు సంబంధించి 39 పోలింగ్ కేంద్రాలు ఉండేవి. ప్రస్తుతం ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పూర్తి అయిన తర్వాత 41 పోలింగ్ కేంద్రాలు అయినట్లు తహసిల్దార్ బాలమ్మ తెలిపారు.సూరెపల్లి లో 1, పుట్లూరు లో 1 పోలింగ్ కేంద్రాలు అధికమైనవి. గతంలో 214 నుండి 252 పిఎస్ లుగా వున్నవి. ప్రస్తుతం పిఎస్233 నుండి 273 మొత్తం 41 పిఎస్ లు ఉన్నవని తెలియజేయడమైనది. ఈ మార్పును ప్రతి ఒక్కరు గమనించగలరు. మరియు మండలం లోని అన్ని పోలింగ్ కేంద్రాలలో(నాఖుమెఖ్రీం) లో భాగంగా పుట్లూరు మండలమునకు సంబంధించి 3915 నోటీసులు వచ్చినవి. అందరు బి ఎల్ ఓ లు పోలింగ్ కేంద్రాలలో నోటీసు లు తీసుకొని వచ్చి విచారణలు చేపట్టేదరు. మరియు డ్రాఫ్ట్ ఓటరు జాబితా ను పరిశీలనకు తీసుకొని వస్తారు. కావున మీ పేర్లు ఓటరు జాబితాలో పరిశీలించు కొనవలసినదిగా అందరిని కోరడమైనది. ఈ విషయమై పిఎస్233 నుండి 253 వరకు (ఏ ఈ ఆర్ ఓ)తహసిల్దారు, పుట్లూరు మరియు 254 నుండి 273 వరకు (అడిషనల్ ఏ ఈ ఆర్ ఓ) పీఈవో, పుట్లూరు వారు పరిశీలించెదరు. ఈ విషయములు పుట్లూరు మండలం లోని అన్ని రాజకీయ పార్టీ లకు సంబంధించిన బి ఎల్ ఏ లు కూడ గమనించగలరు మరియు బి ఎల్ ఏ లు మీమీ బి ఎల్ ఓ ల తో సహకరించి, తగిన చర్యలు తీసుకోవాలి అని తెలియజేశారు.

# భాష్యం పాఠశాల ఎదుట విద్యార్థి సంఘాల ధర్నా



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురంలోని భాష్యం పాఠశాల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు. విద్యార్థులు, తల్లిదండ్రులపై ఆర్థిక, మానసిక భారం మోపే విధానాలను వెంటనే నిలిపివేసి, నిబంధనలు ఉల్లంఘించిన యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి, పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు బాబావలి మాట్లాడుతూ, పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, స్కూల్ బ్యాగులు, ఇతర విద్యా సామగ్రిని అధిక ధరలకు బలవంతంగా కొనుగోలు చేయిస్తున్నట్లు ఆరోపించారు. ఇది విద్యాశాఖ మార్గదర్శకాలకు పూర్తిగా విరుద్ధమని పేర్కొంటూ, జిల్లా విద్యాశాఖ అధికారులు వెంటనే విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, పాఠశాల బస్సులు తగిన ఫిట్‌నెస్ ప్రమాణాలు పాటించకుండా నడుపుతున్నారని, ఒకే బస్సులో పరిమితికి మించి విద్యార్థులను తరలించడం ద్వారా వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. విద్యార్థుల భద్రత విషయంలో నిర్లక్ష్యం ఏమాత్రం సహించరాదని, రవాణా శాఖ అధికారులు అన్ని పాఠశాల బస్సుల ఫిట్‌నెస్, అనుమతులు, భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు నిరంతరం తరగతులు నిర్వహించడం వల్ల విద్యార్థులు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యను వ్యాపారంగా మార్చే విధానాలను వెంటనే నిలిపివేయాలని కోరారు. విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థులపై ఆర్థిక, మానసిక భారం మోపే చర్యలను ప్రభుత్వం సహించకూడదని పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ, రవాణా శాఖ అధికారులు సంయుక్తంగా సమగ్ర విచారణ చేపట్టి, నిబంధనలు ఉల్లంఘించిన పాఠశాల యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కులు, భద్రత, నాణ్యమైన విద్య కోసం తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు అఖి, నాగేంద్ర, సంజుందేశ్వర్, రాయప్ప, వలీసాబ్, అనిల్, మోహన్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7
శుక్రవారం 07 ఆగష్టు 2026

# ఓటర్ల సౌకర్యార్థం గ్రామాల్లోనే ప్రత్యేక క్యాంప్‌లు నిర్వహించాలి - వైసీపీ డిమాండ్



ప్రజాభూమి,పులివెందుల

ఓటర్ల సౌకర్యార్థం గ్రామాల స్థాయిలోనే 'ప్రత్యేక క్యాంప్‌లు'లి నిర్వహించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. పులివెందుల నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో వివిధ కారణాల రీత్యా నోటీసులు పొందిన ఓటర్ల సౌకర్యార్థం విచారణను గ్రామాల్లోనే పూర్తి చేసి వివరాలు సేకరించాలని కోరుతూ వైసీపీ నాయకులు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ఈఆర్ఓ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ, పులివెందుల నియోజకవర్గంలో మొత్తం 309 పోలింగ్ కేంద్రాలుఉండగా, 100కి పైగా నోటీసులువచ్చిన కేంద్రాలు కూడా ఉన్నాయని తెలిపారు. నోటీసులు పొందిన ఓటర్లు ఆధారాలు సమర్పించేందుకు ప్రతిసారీ మండల కార్యాలయాలకు రావాల్సి రావడంతో రవాణా ఇబ్బందులు, ఆర్థిక భారం ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు, రోజువారీ కూలీలకు మండల ఆఫీసుల చుట్టూ తిరగడం తీవ్ర ఇబ్బందిగా మారిందన్నారు. కావున ఓటర్ల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని 100కి పైగా నోటీసులు వచ్చిన పోలింగ్ కేంద్రాల పరిధిలోని గ్రామాల్లోనే సంబంధిత ఏ ఈ ఆర్ ఓ మరియు బిఎల్ ఓ ల ఆధ్వర్యంలో ఒక నిర్దిష్ట రోజున 'ప్రత్యేక క్యాంప్' నిర్వహించేలా ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. అధికారులే నేరుగా గ్రామాల వద్దకు వచ్చి ఓటర్ల నుండి పత్రాలు సేకరించి పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా పట్టణ అధ్యక్షులు హాల్ గంగాధర్ రెడ్డి, సీనియర్ నాయకులు కడియాల లక్ష్మీనారాయణ, మాజీ నూర్ బాషా సంఘం అధ్యక్షుడు ఓ.రసూల్, పులివెందుల నియోజకవర్గ ఐ.టి వింగ్ శివప్రసాద్, కొంగనపల్లి మురళి, మున్సిపాలిటీ మాజీ కో ఆప్షనల్ దాసరి చంద్రమౌళి, జిల్లా జనరల్ సెక్రటరీ తోటం శెట్టి హరికృష్ణ, వెంగల్ రాయుడు, తొండూరు మండల నాయకులు శ్రీను, సింహాద్రిపురం మండల నాయకులు రుషి, ఈశ్వయ్య, భాస్కర్ రెడ్డి తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు మోక్ష క్రియేషన్స్ నరేంద్ర చేయూత

### దాతల సేవాస్ఫూర్తి - దివ్యాంగుల హృదయాలకు ఆర్తి

### వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు రఘునాథరెడ్డి.

ప్రజాభూమి, పులివెందుల



దివ్యాంగుల చేతివృత్తుల శిక్షణ కొరకు దాతలు ముందుకు వచ్చి సహాయసహ కారాలు అందించాలని, తద్వారా వారు నైపుణ్య శిక్షణ కార్యక్రమాల ద్వారా ఉపాధిపొంది స్వతంత్రంగా జీవించేందుకు ఆస్కారం ఉంటుందని, అందులో భాగంగా మోక్ష క్రియేషన్స్ అధినేత తల్లం నరేంద్రకుమార్ తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని దివ్యాంగుల కుట్టు శిక్షణాకేంద్రానికి చిరు ఆర్థికసహాయం అందించి చేయూతనివ్వడం అభినందనీయమని వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు డా. ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి తెలిపారు. పట్టణంలోని మారుతి హాల్ రోడ్డులో ఉన్న మోక్ష క్రియేషన్స్ యజమాని తల్లం నరేంద్రకుమార్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ముద్దనూరురోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో టైలరింగ్ శిక్షణ కేంద్రశీలో ఏర్పాటు చేసిన ఒకకార్యక్రమంలో ఆయన తన మిత్రబృందం, దివ్యాంగుల సమక్షంలో జన్మదిన కేక్ కట్ చేసి అందరికీ అందించారు. ఈసందర్భంగా వారి మిత్రులు, దివ్యాంగులు నరేంద్రకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నరేంద్ర తన పుట్టినరోజు కానుకగా దివ్యాంగుల కుట్టుశిక్షణా కేంద్రానికి ఆర్థికసహాయం అందించారు. తదనంతరం వికలాంగుల నెట్ వర్క్ కార్యవర్గ సభ్యులు దాత నరేంద్రను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు రఘునాథరెడ్డి, సహాయ కార్యదర్శి శివాజీ రాజారెడ్డి, విజయదుర్గా జ్యువెలర్స్ యజమాని పృథ్వి కృష్ణ, వినోద్ డ్రైవింగ్ స్కూల్ నిర్వాహకులు వినయ్, మణికంఠ, టైలరింగ్ సెంటర్ టీచర్ మల్లీశ్వరి, శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# పార్థసారథి జన్మదిన వేడుకలు సేవా కార్యక్రమాలతో నిర్వహణ

### - వృద్ధాశ్రమంలో అన్నదానం.. నిరాశ్రయులకు పండ్లు, బ్రెడ్లు, ఎనర్జీ డ్రింక్స్ పంపిణీ



ప్రజాభూమి, సిద్ధవటం: మాధవరం-1 గ్రామానికి చెందిన మనఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో, సంస్థ సభ్యుడు జనసేన పార్టీ రాష్ట్ర చేనేత విభాగ వికాస కార్యదర్శి రాటాల రామయ్య కుమారుడు, వెంకట పార్థసారథి జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం కొత్తమాధవరం సమీపంలోని కాశినాయన వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం చేయడంతో పాటు దేవాలయాలు, బస్టాండ్ తదితర ప్రాంతాల్లో ఉన్న నిరాశ్రయులు, యాచకులకు పండ్లు, బ్రెడ్లు, ఎనర్జీ డ్రింక్స్, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ అవ్వారు రవిశంకర్ మాట్లాడుతూ, పార్థసారథి జన్మదినాన్ని సేవా కార్యక్రమాల ద్వారా నిర్వహించడం సంతోషకరమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా పార్థసారథి కుటుంబ సభ్యులు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు సామల చెంగయ్య, వృద్ధాశ్రమ నిర్వాహకులు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ప్రవేశాలు

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులు నేరుగా ప్రవేశం పొందవచ్చని ప్రిన్సిపాల్ నరసింహులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదవ తరగతిలో కొన్ని ఎస్సీ సీట్లు, ఆరవ తరగతిలో కొన్ని ఎస్సీ సీట్లు, 9వ తరగతిలో కొన్ని ఎస్సీ సీట్లు, ఇంటర్లో ఎంపీసీ ఎస్సీ సీట్లు, బైపీసీలో కొన్ని ఎస్సీ సీట్లు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తి గలవారు నేరుగా ప్రిన్సిపల్ ను కలిసి ప్రవేశం పొందవచ్చు అన్నారు.

# డిగ్రీ ప్రథమ సంవత్సర ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

### - ఆగస్టు 11 వరకు నమోదు ప్రక్రియ -- పలు డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు అవకాశం- ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి డిగ్రీ ప్రథమ సంవత్సర ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ తెలిపారు. కళాశాలలో బి.ఎస్సీ (రసాయన శాస్త్రం), బి.ఎస్సీ (కంప్యూటర్ సైన్స్), బి.ఎస్సీ (గణిత శాస్త్రం), బి.కామ్ (కంప్యూటర్ అప్లికేషన్స్), బి.ఎ (చరిత్ర) కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు ఆరో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు స్టడీ సర్టిఫికెట్లు, ఇంటర్మీడియట్ మార్కుల మెమో, ఇటీవల జారీ చేసిన కుల ధ్రువీకరణ పత్రం, పాస్‌పోర్టు సైజు ఫొటోలు తీసుకుని కళాశాల కార్యాలయంలో నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ రుసుము జనరల్ అభ్యర్థులకు రూ.400, బీసీ అభ్యర్థులకు రూ.300, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.200గా నిర్ణయించినట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆగస్టు 5 నుంచి 11వ తేదీ వరకు కొనసాగుతుందని, ఆదివారం సెలవు రోజున కూడా నమోదు చేసుకునే అవకాశం కల్పించినట్లు వెల్లడించారు. ఆసక్తి గల విద్యార్థులు కళాశాల కార్యాలయంలో దరఖాస్తు ఫారాలు పొంది సమర్పించాలని, మరిన్ని వివరాలకు 9885181110, 9494554324, 9491947599 నంబర్లలో అధ్యాపకులను సంప్రదించాలని సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ కోరారు.

# కొద్దిపాటి వర్షానికే జలమయమైన రహదారి..

### - దోమల వ్యాప్తితో విషజ్వరాల భయం



ప్రజాభూమి, సిద్ధవటం

మండలంలోని వంతాటిపల్లి గ్రామంలో కొద్దిపాటి వర్షానికే ప్రధాన రహదారి జలమయమై చెరువును తలపిస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. రహదారిపై వర్షపు నీరు రోజుల తరబడి నిల్వ ఉండడంతో దోమలు విపరీతంగా పెరిగి, విషజ్వరాలు ప్రబలే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన నాగ సుబ్బారెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వాలుమారినా గ్రామంలోని డ్రైనేజీ, రహదారి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించలేదన్నారు. నిల్వ నీటి కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దోమల వ్యాప్తితో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని తెలిపారు. సంబంధిత అధికారులు వెంటనే గ్రామాన్ని సందర్శించి, నిల్వ నీటిని తొలగించి రహదారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు పాల్గొన్నారు.

# డీఎస్సీ అక్రమాలు - మంత్రి లోకేష్ రాజీనామా చేయాలి

### నిరుద్యోగుల భవిష్యత్తుతో చెలగాటం - లోకేష్ దిగిపోవాలి: వైసీపీ

ప్రజాభూమి,పులివెందుల



డీఎస్సీ ఉద్యోగాలను అమ్ముకుని నిరుద్యోగుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారని ఆరోపిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే రాజీనామా చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మాజీ సీఎం వైఎస్ జగన్ పిలుపు మేరకు ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ఆదేశాలతో వారు పులివెందుల పట్టణ అంబేద్కర్ విగ్రహంవద్దకు చేరుకుని పూలమాల వేసి వినతిపత్రం అందజేశారు. అనంతరం మినీ సెక్రటేరియట్ వద్ద వైసీపీ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలో పాల్గొని దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ కోళ్ల భాస్కర్, తాలూకా ఎస్సీ సెల్ అధ్యక్షుడు అగ్రహారం రవి, కృష్ణమూర్తి మాట్లాడుతూ, డీఎస్సీ నిర్వహణలో భారీ అవకతవకలు జరిగాయని, ప్రశ్నించిన వారిపై దాడులు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై సీబీఐతో నిష్పాక్షిక విచారణ జరిపించాలని, మంత్రి లోకేష్ రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కే.వెంకటకుమార్, అంబకపల్లి అంజి, వెంకటస్వామి, మహేష్, కిషోర్, ప్రతాప్, ముత్తుకూరు గంగులయ్య, యోహాన్, పుల్లయ్య, సురేష్, శేఖర్ తదితర ఎస్సీ నాయకులు పాల్గొన్నారు.

# ఏటి గంగమ్మ అమ్మవారికి ఘనంగా 41వ రోజు మండల పూజలు



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని భాకరాపేట గ్రామ సమీపంలో వెలసిన శ్రీ ఏటి గంగమ్మ అమ్మవారికి గురువారం 41వ రోజు మండల పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి గణపతి పూజ, కుంకుమార్చన, అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ప్రధాన అర్చకులు మధుసూదన్ శర్మ మాట్లాడుతూ, జూన్ 20న అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ అనంతరం 41వ రోజు మండల పూజలను నిర్వహించినట్లు తెలిపారు. సకాలంలో వర్షాలు కురిసి రైతులు సిరిసంపదలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. టీడీపీ మాజీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు పుత్త రామచంద్రయ్య మాట్లాడుతూ, గ్రామస్తులు, భక్తుల సహకారంతో మండల పూజా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. టీటీడీ కాంట్రాక్టర్ శ్రీనివాసులరెడ్డిని శాలువాతో సత్కరించగా, ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఏఈఓ ప్రభాకర్ రెడ్డి, అసెంబ్లీ అధికార ప్రతినిధి రామ్మోహన్ నాయుడు, జనసేన నాయకుడు అతికారి చిన్న వెంకటయ్య, ఆలయ నిర్వాహకులు, మునిగాళ్ల సుబ్బయ్య, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# ఉచిత దుస్తుల పంపిణీ




ప్రజాభూమి పోరుమామిళ్ల : పోరుమామిళ్లలోని చిత్తా శౌరి రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్. గీత, తోమాస్ రెడ్డి చిత్తా దంపతులు పోరుమామిళ్ల పట్టణంలోని గవర్నమెంట్ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ఉర్దూ పాఠశాలలు, ఓ.ఎల్.ఎఫ్ ప్రాథమిక, ఉన్నత మరియు ఓ.ఎల్. ఎఫ్. కళాశాలలో విద్యనభ్యసిస్తున్న 1200 మంది విద్యార్థినీ, విద్యార్థులకు నూతన దుస్తులు ఉచితంగా పంపిణీ చేశారు. వీటిని సంస్థ ప్రతినిధులు ఎల్. ప్రసాదరెడ్డి, జి శ్రీకాంత్ రెడ్డిలు విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ పాఠశాలలో చదివే విద్యార్థులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో ఈ దుస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు. కావున విద్యార్థిని, విద్యార్థులు వాటిని సద్వినియోగపరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరై సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# బూత్ స్థాయిలో బీజేపీని బలోపేతం చేయాలి

### - కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె. రామచంద్రారెడ్డి పిలుపు



ప్రజాభూమి, చక్రాయపేట

మండలంలోని ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె. రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం నాగులగట్టుపల్లెలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్‌తో కలిసి, మండల శాఖ అధ్యక్షుడు రాజారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం యువత, రైతులు, మహిళలు, శ్రామికులు, కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఆయా సంక్షేమ పథకాలపై ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటి నుంచే కార్యకర్తలు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చక్రాయపేట కిసాన్ మోర్చా మండల శాఖ అధ్యక్షుడిగా దశరథ రాయల్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు లక్ష్మిరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రవి యాదవ్, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి అర్జీలు సమర్పించండి -: తహసీల్దార్ విజయ్‌కుమార్



ప్రజాభూమి, సిద్ధవటం: రెవెన్యూ భూ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు అర్జీలు సమర్పించి ప్రభుత్వ సేవలను వినియోగించుకోవాలని సిద్ధవటం మండల తహసీల్దార్ విజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని మాధవరం-1 బంగారుపేట గ్రామంలోని శ్రీ కనకదుర్గ కళ్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించనున్న ప్రజా భూమి పరిష్కార వేదిక ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్, కడప ఆర్డీవోతో పాటు రాజంపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి చమ్మర్తి జగన్మోహన్‌రాజు, ఇతర అధికారులు కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. భూ సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో అర్జీలు సమర్పించాలని, అందిన దరఖాస్తులను నెల రోజుల వ్యవధిలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. కార్యక్రమంలో మండల ఆర్ఐ నరసింహ ప్రసాద్, వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీ కాదు - దగా డీఎస్సీ

### డీఎస్సీ అక్రమాలపై లోకేష్ రాజీనామా చేయాలి

### కూటమి నాయకులు ప్రజలకు క్షమాపణ చెప్పాలి

### - నిరుద్యోగ భృతి ఎక్కడ?: మాజీ చైర్మన్ వరప్రసాద్




ప్రజాభూమి,పులివెందుల

మెగా డీఎస్సీ కాదు ఇది దగా డీఎస్సీ అని మున్సిపల్ మాజీ చైర్మన్ వరప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో విద్యార్థులను మోసం చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, డీఎస్సీలో జరిగిన అవకతవకలకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఎక్కడ?అని ప్రశ్నించారు. వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌ఆదేశాల మేరకు గురువారం ఆర్డీవో కార్యాలయం సమీపంలో వైసీపీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తొండూరు మండల వైసీపీ ఇన్చార్జి వైఎస్ మదనమోహన్ రెడ్డి హాజరై దీక్ష చేస్తున్న విద్యార్థులకు పూలమాలలు వేసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ డీఎస్సీ ఉద్యోగాలను స్పోర్ట్స్ కోటా పేరుతో అమ్ముకున్నారని,ర్యాంకులు సాధించిన వారికి అన్యాయం జరిగిందని ఆరోపించారు. కూటమి పాలనలో రైతులకు గిట్టుబాటు ధర లేదని, 26 నెలల్లో ప్రజలకు ఏమీ చేయలేదని విమర్శించారు. కూటమి నాయకులు ఇంటింటికి వెళ్లేటప్పుడు ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, శశికాంత్ రెడ్డి, బాబు రెడ్డి, కడియాల లక్ష్మీనారాయణ, కొంగనపల్లి మురళి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీల నిజమైన నేస్తం కాంగ్రెస్ ఒక్కటే

### - బీసీల పట్ల టిడిపి, వైకాపాలది కపట ప్రేమ

### - ఏపీసీసీ మీడియా చైర్మన్ డా. ఎన్. తులసి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె

బీసీల సంక్షేమం, సాధికారత కోసం చిత్తశుద్ధితో పనిచేసిన పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని, బీసీల పట్ల టిడిపి, వైకాపాలది కపట ప్రేమేనని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. గురువారం వేంపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో



తులసి రెడ్డి మాట్లాడుతూ 1970లో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు విద్య, ఉద్యోగాల్లో 25 శాతం రిజర్వేషన్లు కల్పించిందని, 1993లో స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసి వేలాది మంది ప్రజాప్రతినిధులుగా ఎదిగే అవకాశం కల్పించిందన్నారు. అనంతరం వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో బీసీ విద్యార్థుల కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ పథకాలు అమలు చేశారని తెలిపారు. అలాగే బీసీ కమిషన్, బీసీ కార్పొరేషన్, బీసీ డైరెక్టరేట్‌తో పాటు వివిధ బీసీ కార్పొరేషన్లు, బీసీ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలు, స్టడీ సెంటర్లను కాంగ్రెస్ ప్రభుత్వాలే ఏర్పాటు చేశాయని పేర్కొన్నారు. బీసీలకు తామే మద్దతుదారులమంటూ టిడిపి, వైకాపా పార్టీలు చెప్పుకోవడం హాస్యాస్పదమని, బీసీల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ చేసిన కృషిని ప్రజలు గుర్తుంచుకున్నారని తులసి రెడ్డి అన్నారు. ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కదిరి ప్రసాద్ గౌడ్, ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు విజయభాస్కర్, నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ స్మార్ట్ కిచెన్ నిర్మాణ పనుల నాణ్యతపై డీఈ సంతృప్తి

ప్రజాభూమి, సిద్ధవటం: సిద్ధవటంలో రూ.45 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సెంట్రల్ స్మార్ట్ కిచెన్ సెంటర్ పనుల నాణ్యత సంతృప్తికరంగా ఉందని రాజంపేట సబ్‌డివిజన్ క్వాలిటీ



కంట్రోల్ డీఈ రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన నిర్మాణ పనులను తనిఖీ చేసి బయోడైజెస్టర్, మినరల్ వాటర్ ప్లాంట్, గ్యాస్ యూనిట్, బయోగ్యాస్ వ్యవస్థ, సోలార్ యూనిట్, సీసీ కెమెరాలు, అంతర్గత డ్రైనేజీ, సీసీ రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుకింగ్‌కు అవసరమైన పరికరాలు ఇంకా రావాల్సి ఉండగా, సివిల్ నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయని వెల్లడించారు. కార్యక్రమంలో క్వాలిటీ కంట్రోల్ ఏఈఈ నరసింహారెడ్డి, పంచాయతీరాజ్ ఏఈఈ నాగరాజు, సైట్ ఇంజనీర్ హరికృష్ణ, కాంట్రాక్టర్ శేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 8
శుక్రవారం 07 ఆగష్టు 2026

# తల్లి పాలు బిడ్డకి ఎంతో శ్రేష్టం



ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.

ఏర్పేడు మండలం పంగూరు,కొత్తవీరపురం అంగన్వాడి కేంద్రంలలో రేణిగుంట స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిని కృష్ణవేణి ఆదేశాల మేరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రగతి స్వచ్ఛంద సంస్థమండల కోఆర్డినేటర్ శిరీష మాట్లాడుతూ తల్లులు అందరూ తల్లిపాలు ఇవ్వడంలో ఎలాంటి అపోహలు వద్దని బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు ముర్రుపాలు ఇవ్వడం వలన బిడ్డ ఆరోగ్యంగా వ్యాధి నిరోధక శక్తి పెంపొందించుకుని ఎదుగుదలకు తోడ్పడుతుందని చెప్పారు.ఏర్పేడు పీహెచ్ మెడికల్ ఆఫీసర్ డా లావణ్య వ్యక్తిగత పరిశుభ్రత చాలా ముఖ్యం అని చెప్పారు.బాలింతలు ప్రభుత్వం అందించే పౌష్టికాహారం తో పాటు ఆకుకూరలు కూరగాయలు పండ్లు పాలు గుడ్లు విరివిగా తీసుకోవాలని తెలిపారు .ఏఎన్ఎం రీటా మాట్లాడుతూ బిడ్డకు ఆరు నెలల వరకు పాలు క్రమం తప్పకుండా రోజుకు ఎక్కువసార్లు ఇవ్వాలని ఆరు నెలల తర్వాత రెండు సంవత్సరం వరకు పాలతో పాటు సమీకృత ఆహారం ఇవ్వాలని గర్భిణీ స్త్రీలు బాలింతలు క్రమం తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాలని పిల్లలకు కూడా క్రమం తప్పక టీకాలు వేయించాలని తెలిపారు అంగనవాడి వర్కర్స్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రానికి గర్భిణీ స్త్రీలు తప్పకుండా హాజరై ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని వినియోగించుకోవాలని కోరారు కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు ,బాలింతలు ,మెడికల్ ఆఫీసర్ డా లావణ్య , ఏం ఎల్ హెచ్ పి , ఎం ఎస్ కె గీత , ఏఎన్ఎం రీటా,ఆశ వర్కర్లుపాల్గొన్నారు .అనంతరం తల్లిపాల వారోత్సవాలపై బ్యానర్లు పోస్టర్లతో ర్యాలీ నిర్వహించారు

## యూరియా కొరతను నివారించండి తలపా దామోదరం రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి.

శ్రీకాళహస్తి పట్టణం నందు గల వ్యవసాయ సహాయ సంచాలకులు రమేష్ రెడ్డి కి శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో యూరియా కొరత నివారించాలని వినతి పత్రం అందజేయడం జరిగినది. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ నందు రైతులు యూరియా కొరకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అధికారులు వెంటనే రైతుల ఇబ్బందులు తొలగించాలని సకాలంలో యూరియా కార్డులు అందజేసి యూరియా అందే విధంగా చర్యలు చేపట్టాలని, అదేవిధంగా ఎల్ నినో పై అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి రైతులను చైతన్యవంతులు చేయాలని రైతుల నష్టపోకుండా వారికి తగు సూచనలు చేసి నష్ట నివారణ చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కరీముల్లా, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సీతారాం, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, నాగరాజు, షాన్ మైఖేల్,చరణ్ పాల్గొన్నారు.

# గడువు ముగిసిన పాలు విక్రయించారా?

### సూళ్లూరుపేట మోర్ సూపర్ మార్కెట్‌పై వినియోగదారుడి ఆరోపణ




ప్రజాభూమి ప్రతినిధి

సూళ్లూరుపేట పట్టణంలోని మోర్ సూపర్ మార్కెట్‌లో గడువు ముగిసిన (ఎక్స్‌పైరీ) పాల ప్యాకెట్లను విక్రయించారని ఓ వినియోగదారుడు ఆరోపించారు. మార్కెట్‌లో కొనుగోలు చేసిన పాల ప్యాకెట్‌ను ఇంటికి తీసుకెళ్లి కాచగా వెంటనే పాలు విరిగిపోయాయని ఆయన తెలిపారు. దీంతో పాల ప్యాకెట్‌పై ఉన్న తయారీ, గడువు తేదీలను పరిశీలించగా గడువు ముగిసినట్లు గుర్తించినట్లు వినియోగదారుడు వెల్లడించారు. అనంతరం ఈ విషయాన్ని సూపర్ మార్కెట్ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లగా, వారు నిర్లక్ష్యంగా స్పందించారని ఆరోపించారు. ఈ ఘటన స్థానికంగా ఆందోళనకు దారితీసింది. చిన్నారులు, వృద్ధులు, గర్భిణీలు వంటి సున్నిత వర్గాలు పాల ఉత్పత్తులను ఎక్కువగా వినియోగించే నేపథ్యంలో, గడువు ముగిసిన లేదా పాడైన పాలు విక్రయిస్తే ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఇటువంటి పాలను చిన్నారులు తాగితే వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పి వంటి ఆహార సంబంధిత సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు. ఈ ఘటనపై ఆహార భద్రత శాఖ అధికారులు స్పందించి, సంబంధిత సూపర్ మార్కెట్‌లో తనిఖీలు నిర్వహించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే తగిన చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

# గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనపై రేణిగుంటలో పోలీసుల విస్తృత అవగాహన

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

తిరుపతి జిల్లా రేణిగుంటపోలీసుల ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా రేణిగుంట పట్టణ పోలీసులు గురువారం విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రేణిగుంట రైల్వే స్టేషన్ సమీపంలో సీఐ జయచంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో "గంజాయి నిర్మూలిద్దాం అనే నినాదంతో ప్రజల్లో చైతన్యం కల్పించారు.ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న ఆటో, క్యాబ్ డ్రైవర్లకు గంజాయి వినియోగ నిర్ధారణ కిట్లతో పరీక్షలు నిర్వహించారు. మాదకద్రవ్యాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని, యువత భవిష్యత్తును గంజాయి వంటి మత్తు పదార్థాలు నాశనం చేస్తున్నాయని అధికారులు వివరించారు. ప్రజల్లో మాదకద్రవ్యాల పై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక ప్రచార బస్సును ఏర్పాటు చేసి, గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలను చిత్రాల ద్వారా వివరించారు. "పరీక్ష చేద్దాం – మత్తును వదిలిద్దాం" అనే సందేశంతో డ్రగ్స్ వ్యతిరేక ప్రచారాన్ని రైల్వే స్టేషన్ పరిధిలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఈగల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ తో సీఐ జయచంద్ర మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు, డీఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గాంజా, డ్రగ్స్ కార్యక్రమం చేపటినట్లు తెలిపారు. గంజాయి కిట ద్వారా వ్యకులు గంజాయి సేవించారా లేదా అనే విషయాన్ని గుర్తించవచ్చని చెప్పారు. గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే 1972 లేదా 112 నంబర్లకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. మాదకద్రవ్యాల రహిత ప్రశాంతసమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



# సమరమే... డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు

- స్పోర్ట్స్ కోటా పేరిట అర్హత లేని టీడీపీ కార్యకర్తలకు డీఎస్సీ ఉద్యోగాలు కట్టబెట్టారు.
- అర్హత లేని వారిని టీచర్లుగా నియమిస్తే విద్యార్థుల భవిష్యత్తు అంధకారమవుతుంది.
- డీఎస్సీ నియామక అక్రమాలపై తక్షణమే సిబిఐ విచారణ జరిపించాలి.
- ఈ అక్రమాలకు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలి అని డిమాండ్.
- ఫీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన బకాయిలను వెంటనే విడుదల చేయాలి.
- భూమన కరుణాకర్ రెడ్డి (వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు) - బియ్యపు మధుసూదన్ రెడ్డి

(మాజీ ఎమ్మెల్యే, శ్రీకాళహస్తి)

ప్రజా భూమి ప్రతినిధి శ్రీ కాళహస్తి టౌన్ డీఎస్సీ 2025 నియామకాల్లో జరిగిన తీవ్ర అక్రమాలపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించిన రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,2024 ఎన్నికల్లో గెలిచిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొదటి సంతకం 'మెగా డీఎస్సీ' అంటూ 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తున్నామని హడావుడి చేశారు.కానీ తీరా చూస్తే, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఆ పోస్టులను అంగట్లో సరుకుల్లా పంచిపెట్టారు. మరి ముఖ్యంగా స్పోర్ట్స్ కోటాలో కనీసం పతకాలు సాధించకపోయినా, 'ఛాంపియన్స్' పేరుతో టీడీపీ కార్యకర్తలకు ఉద్యోగాలు ఇచ్చారు. కనీసం ఇంటర్ కూడా పాస్ అవ్వని వారికి నకిలీ సర్టిఫికేట్లతో స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగాలు కట్టబెట్టడం అత్యంత దారుణం. అర్హత ఉన్నవారికి డీఎస్సీ ఉద్యోగాలు ఇవ్వాలనేదే మా ప్రధాన డిమాండ్ అంతేగానీ ఉన్నవారిని తొలగించాలన్నది మా ఉద్దేశం కాదు.గతంలో మన జగనన్న పాలనలో సచివాలయ వ్యవస్థ ద్వారా ఒక్క చిన్న పొరపాటు కూడా జరగకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా ప్రభుత్వ ఉద్యోగాలు అందించాం.కానీ నేడు అర్హత లేని వారిని ఉపాధ్యాయులుగా కూర్చోబెడితే మన పిల్లల భవిష్యత్తు అంధకారమవుతుంది.డీఎస్సీ నియామకాల్లో జరిగిన ఈ కుంభకోణంపై సిబిఐ విచారణ జరిపించాలీ ..బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాం.?2024 ఎన్నికల సమయంలో చదువుకున్న నిరుద్యోగులకు నెలకు ?3,000 ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు.గత 2014లోనూ ?2,000 ఇస్తామని చెప్పి, 2019 ఎన్నికల 4 నెలల ముందు తూతూ మంత్రంగా ఇచ్చి మోసం చేశారు.నేడు రాష్ట్రంలో ఉన్న 20 లక్షల మందికి పైగా నిరుద్యోగులకు ఉన్నారు.20 లక్షల నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి నెలకు 60 కోట్లు అలాగే సంవత్సరానికి 720 కోట్లు అలాగే ఈ రెండున్నర సంవత్సరాలకు గాను దాదాపు 2000 కోట్లు నిరుద్యోగ భృతి ఎప్పుడు ఇస్తారో సమాధానం చెప్పాలి.?అలాగే ఏడాదికి 4 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ ఏమైందో ప్రభుత్వం సమాధానం చెప్పాలి.ఫీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన నిధులు అందక విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఆ బకాయిలను వెంటనే చెల్లించాలి.జగనన్న హయాంలోనే భోగాపురం ఎయిర్‌పోర్ట్ పనులు 86% పూర్తయ్యాయి.మిగిలిన 14% పనులు పూర్తి చేసి,మొత్తం తామే చేశామని టీడీపీ నాయకులు సోషల్ మీడియాలో డబ్బా కొట్టుకుంటున్నారు. ప్రజలను ఎంత మభ్యపెట్టాలని చూసినా, అది జగనన్న కట్టించిన ఎయిర్‌పోర్ట్ అనే నిజం ప్రజలకే కాకుండా ప్రధాని మోదీ కి కూడా తెలుసు.జగనన్నకు ప్రజలకు మంచి చేయడమే తెలుసు కానీ మోసం చేయడం తెలియదు.మేము ప్రజలకు మంచి చేయడంపైనే దృష్టి పెట్టాం తప్ప ప్రచారం చేసుకోవడం మాకు రాలేదు.కానీ టీడీపీ ప్రభుత్వం ఏ మంచి చేయకపోయినా, ఏదో చేసేస్తున్నట్లు ప్రచారం చేసుకోవడంలోనే కాలం గడుపుతోంది. వైఎస్సార్సీపీ పాలనలోని 5 ఏళ్లలో 2 ఏళ్లు కోవిడ్ వంటి క్లిష్ట సమయం ఉన్నప్పటికీ, మిగిలిన 3 ఏళ్లలో ప్రతి నెలా ఏదో ఒక సంక్షేమ పథకం ద్వారా నేరుగా ప్రజలకు లబ్ధి చేకూర్చాం తప్ప ఎప్పుడూ మోసం చేయలేదు. కానీ నేడు రాష్ట్రంలో ప్రజా సంక్షేమం పూర్తిగా మూలనపడింది. డీఎస్సీ అభ్యర్థులకు, విద్యార్థులకు మరియు నిరుద్యోగులకు పూర్తి న్యాయం జరిగే వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి స్వామివారి దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, సిద్దాగుంట సుధాకర్ రెడ్డి, తొట్టంబేడు మండల అధ్యక్షులు ఉన్నం వాసుదేవ నాయుడు, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షులు గంగారి రమేష్, అత్తూరూ హరి ప్రసాద్ రెడ్డి, జడ్పీటీసీ సంధ్య, ఏర్పేడు ఇన్చార్జి గున్నెరి కిషోర్ రెడ్డి,మండల ప్రెసిడెంట్ రమణయ్య యదవ్, తొట్టంబేడు మండల ప్రెసిడెంట్ డా.కోగల సుబ్రహ్మణ్యం, కోవి చంద్రయ్య నాయుడు, కొత్తపాటి శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్రా సంయుక్త కార్యదర్శి సిరాజ్ బాషా, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ పఠాన్ ఫరీడ్, గోరా, విద్యార్థి విభాగ అధ్యక్షులు బంగారు దిలీప్, యువత విభాగ అధ్యక్షులు సూర సురేష్, శ్రీకాళహస్తి మండల ఉపాధ్యక్షుడు వెంకటేశ్వరులు నాయుడు, ముని కృష్ణ రెడ్డి, చింత రాజేంద్ర పసల కృష్ణయ్య, నాగరాజు రెడ్డి,మున్నా రాయల్, బులెట్ జయ శ్యాం రాయల్, ప్రకాశం పంతులు, ఉత్తరా జి శరవణ కుమార్, సుమతమ్మ, సాగీరా బీ, షర్మిల ఠాగూర్, సునీత సింగ్, పర్వీన్, రాజ్యలక్ష్మి, భారతమ్మ, చెంచయ్య నాయుడు, ఆర్కార్డు ముత్తు పులి రామచంద్ర, గఫూర్,ఫజల్ తదితర నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# టిటిడి కాంట్రాక్ట్ కార్మికుల జీతాల పెంపునకు పాలకమండలికి సామూహిక వినతి

### రౌండ్ టేబుల్ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి. సుబ్రమణ్యం పిలుపు




ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

టిటిడిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల జీతాలను తక్షణమే పెంచాలని, వారికి పెండింగ్‌లో ఉన్న సంక్షేమ సౌకర్యాలను కల్పించాలని కోరుతూ శుక్రవారం తిరుమలలో జరిగే టిటిడి పాలకమండలి సమావేశానికి సామూహిక వినతిపత్రాన్ని సమర్పించనున్నట్లు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి. సుబ్రమణ్యం తెలిపారు. యశోదనగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో టిటిడి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఆర్. సిద్దు అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, టిటిడిలో పనిచేస్తున్న ఎఫ్‌ఎంఎస్, హెల్త్, వాటర్ వర్క్స్, గార్డెన్, ఫారెస్ట్, అగర్బత్తి, కళ్యాణకట్ట, అన్నదానం, ఎలక్ట్రిసిటీ, తిరుమల భూగర్భ డ్రైనేజీతో పాటు ఇతర విభాగాల కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు జీతాల పెంపు అత్యవసరమని పేర్కొన్నారు. మే నెలలో టిటిడి పాలకమండలి చేసిన తీర్మానం ప్రకారం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు దర్శన సౌకర్యం, లడ్డు, గుర్తింపు కార్డులు (ఐడీ కార్డులు) అందించాలని డిమాండ్ చేశారు. సుమారు 16 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు ఏళ్ల తరబడి ఉద్యోగ భద్రత లేకుండా, తక్కువ వేతనాలతో జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేలాది మంది భక్తులకు సేవలందిస్తున్న కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచకపోవడం అన్యాయమన్నారు. శుక్రవారం జరిగే పాలకమండలి సమావేశంలో జీతాల పెంపుపై చర్చించి అనుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికులకు అన్నప్రసాదం క్యాంటీన్ ఏర్పాటు చేయాలని, విధి నిర్వహణలో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.5 లక్షల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. శ్రీలక్ష్మీ శ్రీనివాస మ్యాన్ పవర్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న కార్మికుల ఒప్పంద కాలం 2027 తో ముగియనున్న నేపథ్యంలో వారి ఉద్యోగ భద్రతపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు. కోర్టు ఉత్తర్వులు పొందిన సొసైటీ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. స్విమ్స్ కాంట్రాక్ట్ కార్మికులకు యాజమాన్యం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ, సమస్యలు పరిష్కరించకపోతే మళ్లీ ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యుడు జి. బాలసుబ్రమణ్యం, సిఐటియు నగర అధ్యక్షురాలు పి. బుజ్జి, ఎఫ్‌ఎంఎస్ సూపర్వైజర్స్ అండ్ టెక్నీషియన్స్ యూనియన్ నాయకులు డి. పార్థసారథి రెడ్డి, ఎన్. రఘు మాట్లాడుతూ మహిళా కార్మికులకు తిరుమలలో దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేక గదులు ఏర్పాటు చేయాలని కోరారు. ఎఫ్ఎంఎస్ సూపర్వైజర్లను అటెండర్లుగా, టెక్నీషియన్లను సంబంధిత విభాగాల్లో విలీనం చేయాలని, ప్రతి నెల జరిగే పాలకమండలి సమావేశంలో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను చర్చించాలని డిమాండ్ చేశారు. ఆప్కాస్ రాష్ట్ర అధ్యక్షుడు గండికోట చిన్నబాబు, డివైఎఫ్ఐ జిల్లా నాయకుడు ఎం. నరేంద్ర, ఐద్వా నగర అధ్యక్షురాలు ఈ. సుజాత, జానపద వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర నాయకుడు దేవానంద్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను టిటిడి వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లకు తమ సంఘీభావం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో టిటిడి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు కేశవులు, రామకృష్ణ, రెడ్డి శేఖర్ నాయుడు, రాజారెడ్డి, రాజేశ్వరి, విజయలక్ష్మి, రుక్మిణమ్మ, స్విమ్స్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకుడు సూరి తదితరులు పాల్గొన్నారు.

# ఊట్ల వారి పల్లి శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రమణ్యం స్వామివారి ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు..!

### పట్టు వస్త్రాల సమర్పించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, పూతలపట్టు ఎమ్మెల్యే మురళి దంపతులు..





ప్రజాభూమి ప్రతినిధి,పాకాల (చంద్రగిరి):

తిరుపతి జిల్లా, పాకాల మండలం ఊట్లవారిపల్లి సమీపంలోని ఆనందగిరి (పాలెం కొండ)పై వేంచేసియున్న శ్రీ శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి 78వ ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ నెల 4న ప్రారంభమైన ఈ ఉత్సవాల్లో భాగంగా, ప్రధాన ఘట్టమైన 'ఆడికృత్తిక ఉత్సవం' పూర్వాంకముగా గురువారం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు (సారె) సమర్పించారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న ఉభయ నియోజకవర్గాల ఎమ్మెల్యేల దంపతులకు ఆలయ ఈవో యువరాణి, కమిటీ చైర్మన్ సోంపల్లి చంద్రశేఖర్ నాయుడు, పాలకమండలి సభ్యులు మరియు వేద పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో ఆనందంగా ఉండాలని నియోజక ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని భగవంతుని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. దర్శనం అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు ఎమ్మెల్యే కు అందించి వేద పండితుల మంత్రోచ్ఛారణతో ఆశీర్వదించారు. పూజా కార్యక్రమాల అనంతరం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మీడియాతో మాట్లాడుతూ.. మా పెద్దాయన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వారి కుటుంబ సభ్యుల పేరిట స్వామివారికి ప్రత్యేక అర్చనలు జరిపించినట్లు తెలిపారు. సుభిక్షమైన పాలన సాగాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో విలసిల్లాలని ఆ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తాగునీరు, నిత్యాన్నదానం, ఉచిత లడ్డు, ఉచిత మజ్జిగ పంపిణీతో పాటు వాహనాల పార్కింగ్, శాంతిభద్రతల పరంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. దూర ప్రాంతాల నుంచి వేలాదిగా తరలివచ్చిన భక్తులతో ఆనందగిరి కొండంతా "హరోం హర" నామస్మరణతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు విద్యా సామాగ్రి వితరణ



ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం

రామచంద్రాపురం మండలం బొప్పరాజు పల్లి ఎంపీపీ పాఠశాలకు, అంగన్వాడి కేంద్రానికి గ్రామానికి చెందిన జవ్వాది సాంబశివణ్ లక్ష్మ, జవ్వాది ప్రకాష్ యాదవ్ లు విద్యార్థులకు విద్యాసామగ్రి టీవీ వితరణ చేశారు గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నారాయణ రెడ్డికి అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల చదివే విద్యార్థులకు దాతలు తమ వంతు సహాయ సహకారాలు అందజేయాలని కోరారు ప్రభుత్వ బడుల్లో పేద విద్యార్థులు మాత్రమే విద్యను అభ్యసిస్తున్నారని వారి అభివృద్ధికి కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో జవ్వాది సురేష్ యాదవ్ జవ్వాది కుమార్ యాదవ్ లోకాయాదవ్ వినోద్ యాదవ్ అంగన్వాడి వర్కర్ అంగన్వాడి సూపర్వైజర్ వి రేవతి అంగన్వాడీ వర్కర్ హరిత పాల్గొన్నారు

# పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమము



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

పవన్ కళ్యాణ్ ఆశయంలో భాగంగా శ్రీకాళహస్తిలో ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ నందు పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో 89వ వారం శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమమును పవన్ కళ్యాణ్ ఆశయాల కృషి కోసం పనిచేసే జనసేన నాయకులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, గంధం శ్రీను,మనీ, డాక్టర్ నక్కా ప్రసాద్,ఆరీఫ్, పసల సురేష్,దినేష్, కల్లిపూడి వెంకటేష్, యుగంధర్,నవీన్, ముని చంద్ర,రాజా, లక్ష్మీపతి, చందు, సాయి, వీర మహిళలు శ్రీకాళహస్తి టౌన్ బ్యాంక్ డైరెక్టర్ కవిత, పేట శారద, నారాయణ గాయత్రి, బత్తెమ్మ , తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు


శుక్రవారం 07 ఆగష్టు 2026

# తల్లిపాలే శిశువుకు ఆరోగ్యకరమైన, సుస్థిరమైన జీవితానికి తొలి అడుగు

## తల్లిపాల వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి :జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.




తల్లిపాలు శిశువుకు ఆరోగ్యకరమైన, సుస్థిరమైన జీవితానికి బలమైన పునాది అని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. తల్లిపాల ప్రాముఖ్యత, శిశువుల ఆరోగ్య సంరక్షణపై తల్లులు, కుటుంబ సభ్యులు, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. గురువారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తల్లిపాల వారోత్సవాల సందర్భంగా నిర్వహించాల్సిన కార్యక్రమాలు, జిల్లాలో తల్లిపాల అందజేతకు సంబంధించిన పరిస్థితి, ఇంకా మెరుగుపరచాల్సిన అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఒక ప్రత్యేక ఇతివృత్తంతో తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది స్టార్ట్ ఇన్ లైఫ్ అనే ఇతివృత్తంపై ప్రధానంగా దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. శిశువు జన్మించిన వెంటనే తల్లిపాలను ప్రారంభించడం ద్వారా తల్లి--బిడ్డల మధ్య బలమైన అనుబంధం ఏర్పడటంతో పాటు, శిశువుకు ఆరోగ్యకరమైన జీవితానికి అవసరమైన తొలి పునాది ఏర్పడుతుందని అన్నారు. సాధ్యమైనంత త్వరగా, వైద్యపరంగా అనుకూల పరిస్థితుల్లో శిశువుకు తల్లిపాలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సాధారణ ప్రసవాల సందర్భంలో వీలైనంత త్వరగా తల్లిపాలను ప్రారంభించేలా చూడాలని, సిజేరియన్ లేదా ఇతర వైద్య పరిస్థితులలో కూడా తల్లి, శిశువు పరిస్థితులను బట్టి వైద్యుల సూచనల మేరకు తల్లిపాలను ప్రారంభించేలా తల్లులను ప్రోత్సహించాలని తెలిపారు. తల్లులకు కేవలం మౌఖికంగా సూచనలు ఇవ్వడం కంటే, తల్లిపాలు పట్టించే సరైన విధానం, శిశువును సరైన పొజిషన్‌లో ఉంచడం, ల్యాచింగ్ విధానం తదితర అంశాలను ప్రదర్శనల ద్వారా, చిత్రాలు, చార్టుల సహాయంతో సులభంగా అర్థమయ్యేలా వివరించాలని అధికారులను ఆదేశించారు. శిశువు తల్లిపాలను సరిగా పట్టుకోకపోవడం, తల్లికి సరైన పొజిషన్ తెలియకపోవడం వంటి కారణాల వల్ల తల్లిపాలివ్వడంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని, అందువల్ల ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది తల్లులకు వ్యక్తిగతంగా అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. ఎన్ ఎఫ్ హెచ్ ఎస్ గణాంకాల ప్రకారం జిల్లాలో తల్లిపాలను త్వరగా ప్రారంభించే వారి శాతం 52 శాతం నుంచి 67 శాతానికి పెరగడం సానుకూల పరిణామమని తెలిపారు. శిశువుకు మొదటి ఆరు నెలల పాటు పూర్తిగా తల్లిపాలనే అందించే విషయంలో మరింత పురోగతి సాధించాల్సిన అవసరం ఉందన్నారు. శిశువు పుట్టిన మొదటి ఆరు నెలల వరకు తల్లిపాలు తప్ప అదనంగా నీరు, ఇతర ద్రవాలు లేదా ఆహార పదార్థాలు ఇవ్వాల్సిన అవసరం లేదనే విషయాన్ని తల్లులు, కుటుంబ సభ్యులకు స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. ముఖ్యంగా కుటుంబంలోని పెద్దలు, తాతలు, బామ్మలు, ఇతర సంరక్షకుల ద్వారా పాతకాలపు ఆచారాలు, అపోహాలు పాటించకుండా సరైన వైద్య సూచనలను మాత్రమే అనుసరించేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఆరు నెలల వయస్సు పూర్తయిన తరువాత శిశువుకు వయస్సుకు తగిన అదనపు ఆహారాన్ని ప్రారంభిస్తూ, తల్లిపాలను కూడా కొనసాగించాలని తెలిపారు. 6--8 నెలల వయస్సులో తగిన కాంప్లిమెంటరీ ఫీడింగ్ అందించడంతో పాటు తల్లిపాలను కొనసాగించేలా తల్లులకు అవగాహన కల్పించాలన్నారు. సోషల్ మీడియా, యూట్యూబ్, ఇతర అనధికార వనరుల ద్వారా లభించే అపోహలు, నిర్ధారణ లేని సమాచారాన్ని అనుసరించకుండా ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది అందించే శాస్త్రీయమైన సలహాలను మాత్రమే పాటించేలా తల్లులను చైతన్యపరచాలని సూచించారు. శిశువుకు తల్లిపాలు అందించే తల్లుల ఆరోగ్యం, పోషకాహారంపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ముఖ్యంగా పేద కుటుంబాలకు చెందిన తల్లులు ప్రసవం అనంతరం త్వరగా పనులకు వెళ్లడం, తగిన పోషకాహారం తీసుకోకపోవడం వంటి కారణాలతో పోషకాహార లోపానికి గురికాకుండా సంబంధిత సిబ్బంది పర్యవేక్షించాలని అన్నారు. తల్లులకు సమతుల్య ఆహారం, తగినంత ప్రోటీన్, అవసరమైన పోషకాలు అందేలా కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని సూచించారు. అదే విధంగా శిశువుల బరువు, పొడవు/ఎత్తు, వయస్సుకు అనుగుణమైన ఎదుగుదలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. గ్రామ స్థాయిలో విలేజ్ హెల్త్, న్యూట్రిషన్ అండ్ శానిటేషన్ కమిటీ ( విహెచ్ ఎన్ఎస్సి )లను మరింత క్రియాశీలంగా నిర్వహించాలని సూచించారు. ఆశా కార్యకర్త, ఏఎన్ఎం , అంగన్వాడీ కార్యకర్త, మహిళా పోలీస్ సిబ్బంది సమన్వయంతో గ్రామ స్థాయిలో తల్లులు, గర్భిణీలు, కిశోర బాలికలు, కుటుంబ సభ్యులకు ఆరోగ్యం, పోషణ, పారిశుద్ధ్యం, మాతా--శిశు సంరక్షణ తదితర అంశాలపై నిరంతరం అవగాహన కల్పించవచ్చన్నారు. ప్రతి సచివాలయ పరిధిలో వి హెచ్ ఎస్ ఎన్ సి సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించి, స్థానిక సమస్యలను గుర్తించి పరిష్కార మార్గాలను చర్చించాలని ఆదేశించారు. శిశు మరణాలు ( ఐఎంఆర్ ), మాతృ మరణాలు ( ఎంఎంఆర్ ) తగ్గించేందుకు గ్రామ స్థాయిలోనే ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. తల్లిపాల ప్రాముఖ్యత, గర్భిణీల ఆరోగ్యం, కిశోర బాలికల ఆరోగ్యం, పోషకాహారం, శిశువుల ఎదుగుదల వంటి అంశాలపై సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తల్లిపాల వారోత్సవాలను కేవలం ఒక వారానికి పరిమితం చేయకుండా, ఏడాది పొడవునా తల్లులు, కుటుంబ సభ్యుల్లో ప్రవర్తనా మార్పు కమ్యూనికేషన్ (బీసీసీ ) ద్వారా అవగాహన కల్పించే కార్యక్రమాలను కొనసాగించాలని ఆదేశించారు. తల్లిపాల వారోత్సవాల నిర్వహణలో సహకరిస్తున్న టాటా ట్రస్ట్ బృందానికి జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్న మహిళా శిశు సంక్షేమ శాఖ ( ఐ సి డి ఎస్ ), వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పీడీ ఐసిడిఎస్ వసంతా బాయి, టాటా ట్రస్ట్ విజయవాహిని చారిటబుల్ ఫౌండేషన్ ప్రతినిధులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, మహిళా పోలీస్ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహాల పునరుద్ధరణ, మరమ్మతు పనులను వేగవంతం చేయాలి

## విద్యార్థులకు మెరుగైన వసతి, మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యం : జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి,




జిల్లాలోని సంక్షేమ వసతి గృహాల భవనాల పునరుద్ధరణ, మరమ్మతు పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేసి విద్యార్థులకు మెరుగైన వసతి, సురక్షితమైన వాతావరణం, అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ మిని కాన్ఫిరెన్స్ హాలులో సంక్షేమ వసతి గృహాల భవనాల పునరుద్ధరణ, మరమ్మత్తు పనుల భౌతిక మరియు ఆర్థిక పురోగతిపై జిల్లా కలెక్టర్ సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఎస్సీ, బీసీ, ఎస్టీ సంక్షేమ శాఖల పరిధిలో చేపడుతున్న వసతి గృహాల వారీగా పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. భవనాలపై కప్పులు, గోడలు, విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు, వంటశాలలు, డ్రైనేజీ, ప్రహరీ గోడలు తదితర అవసరమైన మరమ్మతు పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని ఆదేశించారు. పనుల నాణ్యతలో రాజీ వద్దని, వసతి గృహాల మరమ్మతు, పునరుద్ధరణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. పనుల పూర్తికి సంబంధించిన వివరాలను కేవలం కాగితాల పై కాకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనుల నాణ్యతను నిర్ధారించిన అనంతరం మాత్రమే తదుపరి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రతి వసతి గృహానికి మంజూరైన నిధులు, ఇప్పటివరకు ఖర్చు చేసిన మొత్తం, పెండింగ్‌లో ఉన్న బిల్లులు, పనుల ప్రస్తుత స్థితి తదితర అంశాల పై శాఖల వారీగా సమగ్ర వివరాలను సిద్ధంగా ఉంచాలన్నారు. పనుల భౌతిక పురోగతికి అనుగుణంగా ఆర్థిక పురోగతి కూడా ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. పనులు ప్రారంభించకుండా నిధులు పెండింగ్‌లో ఉంచడం, పనులు పూర్తయినప్పటికీ బిల్లుల చెల్లింపుల్లో జాప్యం జరగడం వంటి పరిస్థితులు తలెత్తకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పనులు పూర్తయ్యే వరకు ప్రతి దశను పర్యవేక్షిస్తూ, ఏవైనా సాంకేతిక లేదా పరిపాలనా సమస్యలు ఎదురైతే వెంటనే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు పరిశుభ్రమైన, సురక్షితమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి అనుకూలమైన వాతావరణం ఉండేలా వసతి గృహాల నిర్వహణ, భవనాల స్థితిగతులు, మౌలిక సదుపాయాలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. వసతి గృహాల్లో మరమ్మతులు అవసరమైన భవనాలను గుర్తించి, అత్యవసరమైన పనులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయా శాఖల పరిధిలోని వసతి గృహాల భవనాల పునరుద్ధరణ, మరమ్మత్తు పనుల పురోగతి, నిధుల వినియోగం, ఎదురవుతున్న సమస్యలను అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ సమావేశంలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి హరీష్, , బీసీ సంక్షేమ శాఖ అధికారి భరత్ రెడ్డి, , ఎస్టీ సంక్షేమ శాఖ అధికారి రాజా సోము, గనుల శాఖ అధికారి బాలాజీ నాయక్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గూడూరు మండలం రామలింగాపురం గ్రామంలో

# ఎల్-నినో కాంబాట్ టీమ్ అవగాహన కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,



వ్యవసాయ రంగంపై ఎల్-నినో ప్రభావాన్ని తగ్గించేందుకు రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ( వ్యవసాయ శాఖ మరియు కృషి విజ్ఞాన కేంద్రం నెల్లూరు సంయుక్త ఆధ్వర్యంలో గూడూరు మండలం రామలింగాపురం గ్రామంలో ఎల్-నినో కాంబాట్ టీమ్ రైతు అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోపి నాయక్, సహాయ వ్యవసాయ సంచాలకులు వి. రమేష్, మండల వ్యవసాయ అధికారి , గూడూరు, శ్రీమతి సునీత, ఉద్యానవన అధికారి గూడూరు పాల్గొన్నారు. అలాగే శాస్త్రవేత్తలు డా. పి. మధుసూదన్, డా. చి. శ్రీలక్ష్మి, ఎస్.కె. సమీరా మరియు డా. ఎస్. లోకేష్ బాబు, వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త, కృషి విజ్ఞాన కేంద్రం, నెల్లూరు రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. డా. పి. మధుసూదన్ వరి పంటలో ఆశించే ముఖ్యమైన చీడపీడలు, వ్యాధులు, వాటి గుర్తింపు మరియు సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించారు. డా. చి. శ్రీలక్ష్మి స్థానిక పరిస్థితులకు అనువైన అధిక దిగుబడి, వాతావరణ మార్పులను తట్టుకునే వరి రకాలు, వాటి ఎంపిక, సాగు యాజమాన్యంపై సూచనలు అందించారు. డా. ఎస్. లోకేష్ బాబు రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ద్వారా రైతులు పొందగల ప్రయోజనాలు, సామూహిక మార్కెటింగ్, విలువ ఆధారిత ఉత్పత్తులు, మార్కెట్ అనుసంధానం, వాతావరణ సమాచార ఆధారిత వ్యవసాయ నిర్ణయాలు మరియు ఎల్-నినో పరిస్థితుల్లో అనుసరించాల్సిన వ్యవసాయ విస్తరణ సూచనలను వివరించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు గోపి నాయక్ మరియు మండల వ్యవసాయ అధికారి వి. రమేష్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు సంక్షేమ పథకాలు, పంటల బీమా, సబ్సిడీ పథకాలు, వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు మరియు రైతులు ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాల్సిన విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా ఎల్-నినో ప్రభావాలపై గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించి, రైతులకు వాతావరణ మార్పులకు అనుగుణమైన వ్యవసాయ పద్ధతులను విస్తృతంగా ప్రచారం చేశారు. అనంతరం శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ శాఖ అధికారులు రైతుల పొలాలను సందర్శించి వరి పంట పరిస్థితిని పరిశీలించి, చీడపీడలు, వ్యాధుల నిర్వహణ, పోషక యాజమాన్యం మరియు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా అనుసరించాల్సిన శాస్త్రీయ సూచనలను రైతులకు ప్రత్యక్షంగా అందించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని శాస్త్రవేత్తలతో ప్రత్యక్షంగా సందేహాలను నివృత్తి చేసుకొని, ఎల్-నినో ప్రభావాన్ని తగ్గించే శాస్త్రీయ సాంకేతికతలను ఆచరణలో అమలు చేయడానికి ఆసక్తి వ్యక్తం చేశారు.

# శ్రీ శక్తిపీఠంలో ఆగస్టు 8 నుంచి ప్రతిరోజూ ధర్మ రక్షణ యజ్ఞం

## -ప్రజా హోమ కుండంలో భక్తులు స్వయంగా హోమం నిర్వహించే విశిష్ట అవకాశం

ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి,



సనాతన ధర్మ పరిరక్షణకు ప్రజల సమిష్టి సంకల్పాన్ని ఒక నిరంతర ఆధ్యాత్మిక ఉద్యమంగా మలుస్తూ, శ్రీ శక్తిపీఠం ఆధ్వర్యంలో “ధర్మ రక్షణ యజ్ఞం- ప్రజా హోమ కుండం” నిర్వహించబడుతోంది. ఈ విశిష్ట కార్యక్రమం 2026 ఆగస్టు 8వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు, తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం రాయలచెరువు కట్ట దగ్గర ఉన్న శ్రీ శక్తిపీఠం మహాక్షేత్రంలో ప్రారంభమవుతుంది. ప్రారంభం అనంతరం ప్రజా హోమం ప్రతిరోజూ రెండు సమయాలలో కొనసాగుతుంది - ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు, సాయంత్రం 4:30 గంటల నుంచి 6:00 గంటల వరకు. సాధారణంగా ఆలయాల్లో జరిగే యజ్ఞ, హోమ కార్యక్రమాలలో భక్తులు కార్యక్రమాన్ని దర్శించి ఆశీర్వాదం పొందుతారు. అయితే శ్రీ శక్తిపీఠంలో ఏర్పాటు చేస్తున్న ప్రజా హోమ కుండం ద్వారా ప్రతి భక్తుడు ఆచార్యుల మార్గదర్శకత్వంలో స్వయంగా హోమ ద్రవ్యాన్ని సమర్పించి యజ్ఞంలో ప్రత్యక్ష భాగస్వామి కావచ్చు అన్నారు. భక్తులు సనాతన ధర్మ పరిరక్షణ, లోకక్షేమం మరియు సమాజ శాంతి కోసం నిర్వహించే సామూహిక సంకల్పంలో పాల్గొనడంతో పాటు, తమ కుటుంబ క్షేమం, ఆరోగ్యం, విద్య, ఉద్యోగం, వ్యాపారాభివృద్ధి, వివాహం, సంతానం, కార్యసిద్ధి మరియు ఇతర శుభకామనల కోసం వ్యక్తిగత సంకల్పాన్ని కూడా సమర్పించుకోవచ్చు. “ధర్మరక్షణకు సమిష్టి సంకల్పం -- కామ్యసిద్ధికి వ్యక్తిగత సమర్పణ” అనే పవిత్ర భావనతో ఈ కార్యక్రమం రూపొందించబడింది. కుర్తాళ సిద్ధేశ్వరీ పీఠాధిపతులు, పరమ పూజ్య శ్రీ సిద్ధేశ్వరానంద భారతీ మహాస్వామివారి దివ్యాశీస్సులతో, శ్రీ శక్తిపీఠాధీశ్వరి, శక్తిగురు పూజ్యశ్రీ రమ్యానంద భారతీ స్వామిని వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. వేదపండితులు, ఆచార్యులు మంత్రోచ్చారణతో భక్తులకు హోమ విధానాన్ని తెలియజేసి ప్రతి దశలో మార్గదర్శకత్వం అందిస్తారు. భక్తులందరూ కుటుంబ సమేతంగా విచ్చేసి, తమ పవిత్ర సంకల్పాన్ని ధర్మరక్షణకు సమర్పించాలని శ్రీ శక్తిపీఠం ఆహ్వానిస్తోంది. ప్రారంభం: శనివారం, 8 ఆగస్టు 2026, ఉదయం 10:00 గంటలకు ప్రతిరోజూ: ఉదయం 10:00 -- మధ్యాహ్నం 12:30 । సాయంత్రం 4:30 -- 6:00

# సహా దరఖాస్తుదారులు వేధిస్తున్న జ్యోతి పై చర్యలు తీసుకోండి



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

చిల్లకూరు తహసీల్దార్ కార్యాలయం కు ఎవ్వరు ఎన్ని దరఖాస్తులు సమాచార చట్టం ద్వారా సమాచారంఅ కార్యాలయం ది అడిగిన నేను ఇవ్వను ఏమి చేసుకొంటారు పోండి అని ఆ కార్యాలయం సమాచార అధికారి జ్యోతి పెదరసంగా మాట్లాడుతూ వ్రాతపూర్వకంగా సమాచారం ఇస్తుంది అని సహా దరఖాస్తుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ..గూడూరు పట్టణానికి చెందిన నాను మునీంద్ర రెడ్డి చిల్లకూరు యం ఆర్ ఓ కార్యాలయం కు మార్చి 24 తేదీన రెండు సహా ధరకాస్తులు కడివెడు రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 805, 876 లకు సంబంధించిన సమాచారం అడిగినారు .వాటిపై సమాచారం రాకపోవడం తో మొదటి అప్పీల్ గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం కు చేసినాడు .. గూడూరు పలువురు ఆర్డీఓ లు పలుమార్లు విచారించి ఆగస్టు 1వ తేదీ ఆర్డీఓ అరుణ కుమారి సహా దరఖాస్తుదారుడు నాను మునీంద్ర రెడ్డి కోరిన సమాచారం ఇవ్వాలి ఆదేశించారు .వారి ఆదేశాల మేరకు చిల్లకూరు యం ఆర్ ఓ కార్యాలయం పరిధిలో వున్నా కడివెడు వీఆర్ ఓ శీనయ్య రికార్డులు తీసుకొని వాటిని జిరాక్సులు తీయిస్తే సహా ధరకాస్తుదారుడు మునీంద్ర రెడ్డి 5వేలు రూపాయలు జిరాక్సు వాళ్లక చెల్లించారు .ఆ జిరాక్సు కాపీలపై ఆటి స్టేషన్ చేయాల్సిన సమాచార అధికారి జ్యోతి ఆరోగ్యం బాగాలేదు అని తప్పించుకొని తిరుగుతుంది అని ఈ విషయం పై యంఆర్ ఓ గోపినాధ్ ను కలిస్తే చూస్తాం చేస్తాం అని కాలయాపన చేస్తున్నారు అని మునీంద్ర రెడ్డి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ..బుధవారం చిల్లకూరు యం ఆర్ ఓ కార్యాలయం అధికారులు చేస్తున్న వ్యవహారం పై గూడూరు ఆర్డీవో అరుణ కుమారికి మునీంద్ర రెడ్డి పిర్యాదు చేయడం జరిగింది అని అన్నారు ..గతం లో అవినీతి అక్రమాలకు పాల్పడిన జ్యోతి గోపినాధ్ లు కీలకమైన మండలానికి అధికారులుగా రావడం బాధాకరమే ని సహా ధరకాస్తుదారులను నిరంతరం వేధిస్తున్న చిల్లకూరు యం ఆర్ ఓ గోపినాధ్ పై సమాచార అధికారి జ్యోతిపై జిల్లా కలెక్టర్ కఠిన చర్యలు తీసుకొని సకాలం లో సమాచారం ఇప్పించాలని సహా దరఖాస్తుదారుడు మునీంద్ర రెడ్డి కోరుతున్నారు.

# కూటమి ప్రభుత్వ ఇంటింటి ప్రచారం లో ప్రజాసమస్యలు పరిష్కారం

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,



గత వారం రోజులుగా వీరారెడ్డి పల్లి 27,28 వార్డులలో కొనసాగుతున్న కూటమి ప్రభుత్వ ఇంటింటి ప్రచారం లో ప్రజా సమస్యలను గుర్తించి, వాటిని వెంటనే పరిష్కరిస్తూ మాజీ కౌన్సిలర్ తాతపూడి ఇశ్రాయేల్ కుమార్ ఆధ్వర్యంలో వారి టీడీపీ బూత్ నాయకులు అన్నంగి సుధాకర్, నూనె వాసు, వేల్పుల రమేష్ కుమార్ తదితరులు ముందుకు సాగుతున్నారు. ఇందులో భాగంగా 28 వార్డ్ ఎగువవీరారెడ్డి పల్లి పాత గీత ఐస్ ఫ్యాక్టరీ ముస్లిం ఏరియా వద్ద గత 7 సంవత్సరాలుగా పాడైపోయిన మరమ్మత్తులకు నోచుకోక నిరూపయోగం గా ఉండగా, ఇటీవల తరచుగా మంచి నీరు సరిగా రాక ఇబ్బంది పడుతున్నామని, ఈ బోరు బాగు చేయించమని మాజీ కౌన్సిలర్ ను అక్కడి ప్రజలు అడగడం, వెంటనే మునిసిపల్ సిబ్బంది కి చెప్పి బోరు మరమ్మత్తు చేయించి ఉపయోగం లోకి తీసుకు రావడం తో అక్కడి స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు .



ఈ సందర్భం గా స్థానిక ప్రజలు మాట్లాడుతూ ఇంటింటి ప్రచారం లో ప్రజాసమస్యలు పరిష్కారం అవడం బాగుందని, మా ఏరియా లో మొన్న కరెంటు పోల్ వేసి న దానికి లైట్ వేయించడం, నిన్న ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ ప్రమాదభరితం గా ఉన్న ముళ్ల కంచె ను తొలగింప చేయడం, నేడు బోర్ లు రిపేర్ చేయించి నీటి సమస్య పరిష్కరించడం జరిగిందని వీటన్నిటినీ గుర్తించి పరిష్కరించిన మాజీ కౌన్సిలర్ ఇశ్రాయేల్ కుమార్ కి, స్థానిక టీడీపీ నాయకులు అన్నంగి సుధాకర్, నూన్ వాసు, వేల్పుల రమేష్ కుమార్ కి ధన్యవాదములు తెలుపుతున్నమన్నారు.

# రీ సర్వేలో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి ఆర్డీవో అరుణ్ కుమారి వెల్లడి



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

ఈనెల 10వ తేదీ నుండి చిల్లకూరులో జరుగు రీ సర్వే ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీఓ అరుణ కుమారి తెలిపారు. చిల్లకూరులోని సచివాలయంలో నిర్వహించిన రీ సర్వే గ్రామసభ వేదికలో ఆమె పాల్గొని మాట్లాడారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పట్టాభిరామిరెడ్డి, చిల్లకూరు పిఎసిఎస్ అధ్యక్షులు కొండా రామచంద్రారెడ్డి, తాసిల్దార్ గోపీనాథ్ రెడ్డి, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే సుబ్బరాయుడు, వీఆర్వో గిద్దలూరు రమణయ్య, సర్వేర్ మధు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కల్లూరులో రెవెన్యూ గ్రామ పర్యటన.. స్మశాన వాటిక దారిపై గ్రామస్తుల వినతి

ప్రజాభూమి ప్రతినిధి,వాకాడు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన “నెలకు ఒక గ్రామం -- నాలుగు పర్యటనలు కార్యక్రమం బుధవారం వాకాడు మండలంలోని కల్లూరు గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల తహసీల్దార్ సయ్యద్ ఇక్బాల్ ముఖ్య అతిథిగా హాజరై గ్రామస్తుల నుంచి వినతులు స్వీకరించారు. భూ సమస్యలు, రెవెన్యూ రికార్డుల సవరణ, వివిధ ధ్రువపత్రాల జారీ, పెన్షన్లు తదితర అంశాలపై ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలోని స్మశాన వాటికకు సరైన దారి లేకపోవడంతో వెంటనే రహదారి ఏర్పాటు చేయాలని గ్రామస్తులు ఎమ్మార్వోకు ప్రత్యేక వినతిపత్రం సమర్పించారు. అందిన ప్రతి అర్జీని పరిశీలించిన ఎమ్మార్వో సంబంధిత అధికారులకు సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. మండల టీడీపీ నాయకుడు, కల్లూరు గ్రామపంచాయతీ ఇన్‌చార్జి దువ్వూరు జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు సక్రమంగా అందుతున్నాయా అనే విషయంపై ఆయన ఆరా తీశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు మరింత చొరవ చూపాలని సూచించారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ గోపిరెడ్డి, ఇరిగేషన్ ఏఈ శ్రీనివాసులు, ఆర్ఎస్‌డీటీ నరేష్, ఆర్ఐ అఖిల్, వీఆర్వో అరుణ, వీఆర్ఏ కోటయ్యతో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలోనే అధికారులను కలిసి సమస్యలు వినిపించే అవకాశం లభించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# మన్నారుపోలూరు జడ్పీ పాఠశాలకు రూ.42 లక్షలతో నూతన వసతులు

## శ్రీసిటీ--ఐసాన్ పరిశ్రమ సీఎస్ఆర్ చొరవతో గ్రంథాలయం, ఆర్వో ప్లాంట్, తరగతి గదుల అభివృద్ధి

ప్రజా భూమి ప్రతినిధి వరదయ్యపాలెం



తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం మన్నారుపోలూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు శ్రీసిటీ ఫౌండేషన్ సహకారంతో ఐసాన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.42 లక్షల వ్యయంతో చేపట్టిన మౌళిక వసతుల అభివృద్ధి పనులను గురువారం ఘనంగా ప్రారంభించింది. సంస్థ తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా నూతన గ్రంథాలయ భవన నిర్మాణం, తరగతి గదుల మరమ్మతులు, ఆర్వో తాగునీటి ప్లాంట్ ఏర్పాటు, సేఫ్టీ గ్రిల్స్, ఫర్నిచర్ సమకూర్చడం, పాఠశాల ప్రాంగణంలో పచ్చదనం పెంపు వంటి అభివృద్ధి పనులను పూర్తి చేసింది. ఈ కార్యక్రమానికి ఐసాన్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ యసునోరి సకౌయే, ప్లాంట్ హెడ్ యుయిచా టోమిటా, శ్రీసిటీ ఫౌండేషన్ డైరెక్టర్ నిరీషా సన్నారెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్. కుమార్ హాజరై నూతన వసతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా యసునోరి సకౌయే మాట్లాడుతూ, శ్రీసిటీ పరిసర ప్రాంతాల అభివృద్ధికి తమ సంస్థ సీఎస్ఆర్ కార్యక్రమాల ద్వారా నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. నిరీషా సన్నారెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతుల మెరుగుదల ద్వారా విద్యార్థుల నమోదు, విద్యా ప్రమాణాల పెంపుకు శ్రీసిటీ ఫౌండేషన్ పరిశ్రమల భాగస్వామ్యంతో కృషి చేస్తోందన్నారు. భవిష్యత్తులో కూడా విద్య, సుస్థిర అభివృద్ధి రంగాల్లో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్. కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఐసాన్ సంస్థ అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. సత్యవేడు, వరదయ్యపాలెం, సూళ్లూరుపేట, తడ మండలాల్లో విద్యా రంగానికి శ్రీసిటీ ఫౌండేషన్, పరిశ్రమలు అందిస్తున్న సేవలను ప్రశంసించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు అత్యవసరమైన పలు వసతులను సమకూర్చిన ఐసాన్ సంస్థకు, శ్రీసిటీ ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రారంభోత్సవం సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, బహుమతుల ప్రదానం, మొక్కల నాటే కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐసాన్ పరిశ్రమ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, శ్రీసిటీ ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పుత్తేరి యువకుడికి ఏపీ ఎన్ఆర్టీ కోఆర్డినేటర్ బాధ్యతలు

## ప్రవాసాంధ్రుల సేవలో గుర్తింపు పొందిన గుడ్ల పార్ధసారథికి రాష్ట్ర ప్రభుత్వ కీలక బాధ్యత

ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలం పుత్తేరి గ్రామానికి చెందిన గుడ్ల పార్ధసారథికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకమైన ఏపీ ఎన్ఆర్టీ రెండో విడత కోఆర్డినేటర్‌గా బాధ్యతలు అప్పగించింది. విదేశాల్లో ఉంటూనే ప్రవాసాంధ్రుల సంక్షేమం, సామాజిక సేవా కార్యక్రమాలు, రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్న ఆయనకు ఈ బాధ్యతలు దక్కడం పుత్తేరి గ్రామానికే కాకుండా మొత్తం బి.ఎన్. కండ్రిగ మండలానికి గర్వకారణంగా నిలిచింది. ప్రస్తుతం ఖతార్‌లో ఇంజినీర్‌గా విధులు నిర్వహిస్తున్న పార్ధసారథి, ప్రవాస తెలుగు ప్రజల సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం, ఆంధ్రప్రదేశ్‌తో ప్రవాసాంధ్రుల అనుబంధాన్ని బలోపేతం చేయడంలో విశేష కృషి చేస్తున్నారు. ఆయన సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఏపీ ఎన్ఆర్టీ కోఆర్డినేటర్‌గా నియమిస్తూ కీలక బాధ్యతలు అప్పగించింది. ఈ బాధ్యతల ద్వారా విదేశాల్లో నివసిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రజలను ప్రభుత్వ కార్యక్రమాలతో అనుసంధానం చేయడం, వారికి అవసరమైన సమాచారం, సేవలను చేరవేయడం, రాష్ట్ర అభివృద్ధిలో ప్రవాసాంధ్రుల భాగస్వామ్యాన్ని మరింత పెంచడం వంటి కార్యక్రమాలను ఆయన సమన్వయం చేయనున్నారు పార్ధసారథి నియామకంపై పుత్తేరి గ్రామ ప్రజలు, స్నేహితులు, బంధువులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించి ప్రవాసాంధ్రులకు మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు.

# బడికి దూరమవుతున్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

## ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించిన విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు

ప్రజా భూమి ప్రతినిధి : బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలం నెలవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హరిప్రియ, మండల విద్యాశాఖాధికారి ఎ.ముని సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు కారణి ఎస్టీ కాలనీలో పాఠశాలకు తరచూ గైర్హాజర వుతున్న విద్యార్థుల ఇళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లి దండ్రులతో మాట్లాడి, పిల్లలను ప్రతిరోజూ పాఠశాలకు పంపడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావడం ఎంతో ముఖ్యమని అవగాహన కల్పించారు. విద్యార్థుల చదువులో అంతరాయం కలగకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రతి విద్యార్థి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల విద్యాశాఖాధికారి ఎ. ముని సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు హరిప్రియతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయానిధి పేదలకు ఓ వరం -గూడూరు ఎమ్మెల్యే పి సునీల్ కుమార్ వెల్లడి

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,





27వ విడత 78 చెక్కులను లబ్ధిదారులకు క్యాంప్ కార్యాలయం నందు పంపిణీ చేస్తూ...నియోజకవర్గంలో రెండేళ్లలో 1056 మందికి 7 కోట్ల 22 లక్షల 19 వేల రూపాయలు అందించిన ఘనత కూటమి ప్రభుత్వంది- డాక్టర్ పాశిం సునీల్ కుమార్ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేసుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 51 లక్షల 38వేల రూపాయుల- 78 చెక్కులను పంపిణీ చేసిన గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు మరియు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశిం సునీల్ కుమార్. గూడూరు పట్టణం లబ్ధిదారుల వివరాలు..కళ్యాణ్ కుమార్ ,కుమ్మరి వీధి,300000 రామబతినా సుశీలమ్మ ,గమ్మల్లపాలెం,21986 పిసుపాటి వెంకట బాల సుబ్రహ్మణ్యం ,మాలవ్య నగర్,31218 ముప్పళ్ల కృష్ణం రాజు ,మాలవ్య నగర్,37100,కుందవరం మురళి ,సత్రాపువీడి,15001 షేక్ అస్మా బేగం , బలిగి సాహెబ్ పేట ,25920, వురిమి లత ,నరసింగరావు పేట,30000,అద్దేపల్లి జయరామ రాజు ,నరసింగరావు పేట,85000,వోరస రమణమ్మ ,ఈవీ పల్లి,23400 కొట్టె వెంకట సుబ్బయ్య ,గమల్లా పాలెం,108783,పసుపులేటి సవిత్రి ,కోనెటిమిట్ట,21986 నీలం విజయలక్ష్మి ,మాలవ్య నగర్,39378,సోదింబక సుధాకర్ ,కర్ణా వీధి,24746 కొండూరు కృష్ణమ రాజు (మరణం) జ/శీ కొండూరు మనీల ,తూర్పు వీధి,163547,గుదురు పద్మయ్య ,తూర్పు గూడూరు,184613 మల్లేల శ్రీనివాసులు ,నరసింగరావు పేట,150620 కంపాటి పెంచలయ్య ,శాంతి నగర్,40162,విడవలూరు వెంకట సుబ్బయ్య ,రాణిపేట,124076 రెట్టంబేడు వెంకటేశ్వర్లు ,తూర్పు గూడూరు,23603,దాసరి కృష్ణ ,గాంధీ నగర్,23400

మూలం మస్తానమ్మ ,నరసింగ రావు పేట,94158,నన రవి తేజ , తూర్పు వీధి,177983....

గూడూరు మండలం లబ్దిదారుల వివరాలు.... కవూరు సుబ్బమ్మ , కందలి గ్రామం,25166,గులాపాల వెంకటేశ్వర్లు , చెన్నూరు గ్రామం,113403,గుంటపూడి వెంకట రమణయ్య , తుంగపాలెం గ్రామం,36300,మదన గురవయ్య , విందురు గ్రామం,35000 అలిమిలి గురులక్ష్మి , విందురు గ్రామం,9900,షేక్ హాజిరా , విందురు గ్రామం,28400 పసుపులేటి శ్రీనివాసులు , విందురు గ్రామం,32324 గణపతి చంద్ర రెడ్డి , తిప్పవరపాడు గ్రామం,124076 బిట్రగుంట వెంకట కృష్ణయ్య , కొండగుంట గ్రామం,28975 వేగురు సిందేశ్వరి , కొండగుంట గ్రామం,25098,సురబతినా సౌందర్య , నెర్నూరు గ్రామం,25400 గంగోటి మౌర్య తేజ, వేడిచెర్ల గ్రామం,44948,గటోలు తేజస్విని , పివి కండ్రిగా గ్రామం,25574

చిల్లకూరు మండలం లబ్దిదారుల వివరాలు.... కన్న స్రవంతి , తీపనూర్ గ్రామం,37983,ఉదత పద్మావతి , యెరురు గ్రామం,30000 పెల్లెటి మనోహర్ రెడ్డి , అంకులపతురు గ్రామం,71664 బందిలి రాధయ్య , తీపనూర్ గ్రామం,32227,దొడ్డగా రాధ , తీపనూర్ గ్రామం,28920 కోనేరు బాలయ్య , చెరుకువారిపాలెం (మన్నెగుంట) గ్రామం,121427 వల్లూరు ప్రసూన , చింతవరం గ్రామం,95837 పసల విజయిత , పొన్నవోలు గ్రామం,28000 జక్కంరెడ్డి రాజేశ్వరి , కడివేడు గ్రామం,201100 యదనపర్తి నారాయణ రెడ్డి , కడివేడు గ్రామం,157333 కుండుకురు జయమ్మ , చిల్లకూరారు గ్రామం,201448 అర్వభూమి రవిచంద్రారెడ్డి , చిల్లకూరు గ్రామం,300538 పిల్లెళ్ల బాలకృష్ణయ్య , చిల్లకూరారు గ్రామం,104420 కల్లూరు పెంచలయ్య మరణం జ/శీ కల్లూరు కోటమ్మ , తిక్కవరం గ్రామం,106925 కోట మండలం లబ్దిదారుల వివరాలు రఫీ , చిట్టేడు గ్రామం,30000 షియాక్ షబీరా , తీపనూర్ గ్రామం,30786,సుప్రజ , విద్యానగర్ గ్రామం,41084 మదద్దారు చెంచయ్య , వెంకన్నపాలెం గ్రామం,61059 మురారిశెట్టి మల్లికార్జునరావు , కోట గ్రామం,30000,రోహిన్ , చంద్రశేఖరపురం గ్రామం,73460 నానిమెల లింగయ్య , చిట్టేడు గ్రామం,68639,యానాటి హాసిని చైల్డ్ జ/శీ యానాటి నీరజ , వాంజివాక గ్రామం,31218 దాసరి మునిరాజ , చెండోడు గ్రామం,43565, ఒడూరు దశరథరామి రెడ్డి , గుడాలి గ్రామం,20524,ఆత్మకురు కోటయ్య , ఉత్తమ నెల్లూరు గ్రామం,21986...

వాకడు మండలం లబ్దిదారుల వివరాలు... బండి సుజాత , వాకాడు గ్రామం,43565, దక్షది దాను , దుగరాజపట్నం గ్రామం,30000,చెముడుగుంట వెంకటయ్య , కొండపరుం గ్రామం,52205, మేరగా దయాకర్ , కొండపరుం గ్రామం,84928 వాలిపి ఈశ్వరమ్మ , కొండపురం గ్రామం,23400, కేతంరెడ్డి సుధాకర్ రెడ్డి , జామిన్ కొత్త పాలెం గ్రామం,34562, కార్లపూడి సుభాషిణి , మెటెంబక గ్రామం,28920, తుమ్మల గోపాల్ నాయుడు , కొండపురం గ్రామం,62038, మీజూరు అంకమ్మ , బాలిరెడ్డి పాలెం గ్రామం,84928...చిట్టమూరు మండలం లబ్దిదారుల వివరాలు...గణపర్తి గీత ,చిట్టమూరు గ్రామం,28400 దమ్మాయి మస్థానమ్మ ,చిట్టమూరు గ్రామం,29461 తిపలపూడి మస్థానమ్మ , యెల్లోరు గ్రామం,20000 తలారి అనిల్ , యాకాసిరి గ్రామం,37878 నెలకుర్తి దేవర్ష్ , మల్లం గ్రామం,52284 సర్వరెడ్డి జానకి , మల్లం గ్రామం,103636 కోసన ముతయలమ్మ , మల్లం గ్రామం,37378 దేవల్లా రామి రెడ్డి , ఈశ్వరవాక గ్రామం,44393 తిపలపూడి వెంకటయ్య , సోమసముద్రం గ్రామం,68990 ఈ సందర్భంగా లబ్దిదారులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవటం కోసం ఎమ్మెల్యేని సహాయం కోసం అడిగితే అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని, వారు చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోమని ఈ సందర్భంగా సునీల్ కుమార్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# డీఎస్సీ అక్రమాలపై చంద్రగిరిలో వైఎస్ఆర్సీపీ నిరసన దీక్ష..!

- సీబీఐ విచారణకు భయమెందుకు బాబు..?
- అక్రమాలకు కారకులైన విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలి
- డీఎస్సీ అక్రమాల్లో అర్హత కోల్పోయిన వారికి న్యాయం చేయాలి: చెవిరెడ్డి మోహిత్ రెడ్డి
- చెవిరెడ్డి మోహిత్ రెడ్డి దీక్షకు మద్దతు తెలిపిన భూమన..

ప్రజా భూమి ప్రతినిధి :చంద్రగిరి: డీఎస్సీ--2025 నియామకాల్లో చోటుచేసుకున్న అక్రమాలు, అవినీతి పై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో గురు వారం చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద రిలే నిరాహార దీక్ష చేపట్టారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చంద్రగిరి నియోజక వర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నాయకత్వంలో జరిగిన రిలే, నిరసన దీక్షకు పెద్ద ఎత్తున యువత, విద్యార్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చి సంఘీభావం తెలిపారు. దీక్ష ఆరంభంకు ముందు మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం దీక్షా శిబిరంకు చేరుకుని పార్టీ నేతలతో కలిసి దీక్షను స్వీకరించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యార్థులు, యువతను అన్ని విధాలుగా మోసం చేసిందని తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. డీఎస్సీ పేరుతో నిరుద్యోగుల భవిష్యత్తుతో చంద్ర బాబు ప్రభుత్వం చెలగాటమాడిందని ఆరోపించారు. 16 వేల మందికి ఉద్యోగాలు కల్పించే క్రమంలో చేపట్టిన డీఎస్సీ నియామక ప్రక్రియను పూర్తిగా అక్రమాలు, అవినీతికి వేదికగా మార్చారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో జగనన్న ఒక లక్ష మందికిపైగా గ్రామ సచివాలయ ఉద్యోగులను నియమించినా ఎక్కడా ఒక్క విమర్శ రాలేదన్నారు. శాప్ ఆధ్వర్యంలో ప్రత్యేక జీవోలు తీసుకొచ్చి సంబంధం లేని క్రీడలకు రిజర్వేషన్లు కల్పించడం ద్వారా నిజమైన అర్హులు ఉద్యోగం లేకుండా నష్టపోయారన్నారు. ఈ వ్యవహారంపై స్వతంత్ర దర్యాప్తు సంస్థ అయిన సీబీఐతో సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు.



నారా లోకేష్ రాజీనామా చేయాలి

డీఎస్సీ అక్రమాలకు నైతిక బాధ్యత వహించి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీ నామా చేయాలని, ప్రభుత్వం నిజంగా తప్పు చేయకపోతే కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసి సీబీఐ విచారణ కోరడానికి భయమెందుకని ప్రశ్నించారు. ఎన్నికల ముందు యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగ యువతను నిలువునా మోసం చేసిందని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి విమర్శించారు. రెండున్నరేళ్లుగా నిరుద్యోగ భృతి కూడా ఇవ్వకుండా యువత ఆశలను అణిచివేసిందన్నారు. డీఎస్సీ--2025లో అన్యాయానికి గురైన ప్రతి అభ్యర్థికి న్యాయం జరిగే వరకు వైఎస్సార్‌సీపీ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. పార్టీ కేంద్ర కార్యాలయం పిలుపు మేరకు ఆగస్టు 6 నుంచి 9 వరకు నియోజక వర్గ వ్యాప్తంగా రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయని తెలిపారు.

భూమన మద్దతు..

చంద్రగిరిలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చేపట్టిన రిలే, నిరాహార దీక్షకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి మద్దతు తెలిపారు. దీక్షా శిబిరం వద్దకు చేరుకుని మోహిత్ రెడ్డి దీక్షకు సంఘీ భావం ప్రకటిస్తూ ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఉదయం 10గంటలకు చేపట్టిన నిరసన దీక్ష సాయంత్రం 5 గంటలకు విరమించారు. చంద్రగిరి మండల పార్టీ నేతలు నిమ్మరసం ఇవ్వగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డితో పాటుదీక్ష స్వీకరించిన వారంతా దీక్ష విరమణ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రతినిధులు,యువజన, విద్యార్థివిభాగాల ప్రతినిధులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మార్పుపై పాదయాత్ర లో ప్రజలలో చైతన్యవంతం కోసం ప్రభుత్వంపై పోరాటటానికి సిద్ధం - సిపిఐ.

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.





సిపిఐ దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా మార్పు కోసం ప్రజలలో చైతన్యం తీసుకురావడం కోసం నేటి నుండి 15వ తేదీ వరకు పల్లె నుండి ఢిల్లీ దాకా పాదయాత్ర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ఈరోజు శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిధిలో గల రేణిగుంట మండల కేంద్రమైన రేణిగుంట అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి పాదయాత్ర ప్రారంభమైందని ఈ పాదయాత్రను పార్టీ జిల్లా కార్యదర్శి పి మురళి ప్రారంభించారు. ఆ సందర్భంగా ప్రతి గ్రామంలో ప్రతి వార్డు లో అక్కడ ఉన్న సమస్యలను ప్రత్యక్షంగా చూడటం తెలుసుకోవడం ప్రజలకు వివరించి చైతన్యపరిచి సమస్యలకు కారణాలు వివరించి అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి కృషి చేయడం కోసం జరుగుతున్న ఈ మార్పు కోసం పాదయాత్ర ప్రజల చైతన్యానికి ప్రజలలో మార్పు తీసుకువచ్చి ప్రభుత్వంపై పోరాడటానికి ప్రజలను సిద్ధం చేయడానికి జరుగుతున్న పాదయాత్ర లు సెప్టెంబర్ 1వ తారీఖున ఢిల్లీ రామ్ లీలా మైదానంలో జరిగే భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున జిల్లా నుండి కదలి రావాలి అని ఆయన అన్నారు. రేణిగుంట లో ప్రారంభమైన పాదయాత్ర స్థానిక సమస్యలు పై ప్రజలతో మాట్లాడుతూ నాయకులు సమస్యలను ప్రత్యేకంగా చూడటం అధికారులతో మాట్లాడటం పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని చిన్న చిన్న సభలు సమావేశాలు జరుపుకుంటూ జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో అన్ని ప్రాంతాలలో భారత కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం పాదయాత్రలు జరుగుతాయి సమస్యలను తెలుసుకుంటారని పరిష్కారం కోసం రానున్న కాలంలో పెద్ద ఎత్తున పోరాట కార్యక్రమాలు నిర్వహిస్తామని సమస్యలు పరిష్కారం అయ్యేదాకా భారత కమ్యూనిస్టు పార్టీ కృషి చేస్తుంది అని ఆయన అన్నారు. ఈ పాదయాత్రలు ప్రజల మార్పు కోసం ప్రజల చైతన్యాన్ని అభివృద్ధి పరచడం కోసం ఇచ్చిన హామీలు అమలు పరచడం కోసం ప్రభుత్వం మెడలు వంచి పోరాటాల ద్వారా సమస్యల పరిష్కారం కు కృషి చేయడం ప్రజలలో మార్పు తీసుకురావడం కోసం జరిగే పాదయాత్ర ఇవి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఎన్నికలలో గెలవడం కోసం అనేక హామీలు ఇచ్చారని ఆ హామీలు అమలు కావడం లేదని కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు రద్దువుతున్నాయని ప్రజలు కు ఇచ్చిన ఏ హామీలు అమలుపరచడం లేదని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయనిచదున్న నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఏమైంది అని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని ప్రభుత్వ రంగ సంస్థలను కాలు చౌకగా ప్రైవేటు వారికి అప్పజెప్పడం జరుగుతుందని ఢిల్లీలో విద్యార్థి యువజన గర్జన కాక్రోచ్ జనతా పార్టీ నిర్వహించిన పోరాట స్ఫూర్తితో రానున్న కాలంలో పోరాటాలకు పదును పెడతామని సమస్యలు పరిష్కారమయ్యే దాకా పట్టు వదలని మిలిటెంట్ పోరాటాలకు భారత కమ్యూనిస్టు పార్టీ సిద్ధమవుతోంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కే రాధాకృష్ణ కాళహస్తి నియోజకవర్గం కార్యదర్శి జనామాల గురవయ్య కత్తి రవి రేణిగుంట మండల కార్యదర్శి వై ఎస్ మణి కార్తీక్ చారులత మల్లికార్జున్ చంద్రకళ సుబ్బరాజు రజాక్ భాను సెల్వా రమణ మురళి అమ్ములు తరుణ్ శివగామి రసూల్ గురవయ్య జయరామయ్య తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మినీ లైబ్రరీ కోసం పుస్తకాలు, బుక్ షెల్ఫ్ విరాళం అందజేసిన మన తిరుపతి ప్రెస్ క్లబ్

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

సమాజంలో పుస్తక పఠన సంస్కృతిని పెంపొందించడం, విజ్ఞానాన్ని ప్రతి ఒక్కరికీ చేరువ చేయడం మరియు ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలు, పిటిషనర్లు, విద్యార్థులు, ఉద్యోగులు తమ ఖాళీ సమయంలో విలువైన పుస్తకాలను చదివే అవకాశాన్ని కల్పించాలనే ఉన్నత లక్ష్యంతో మన తిరుపతి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేయనున్న మినీ లైబ్రరీ కోసం పుస్తకాలు మరియు బుక్ షెల్ఫ్‌ను గురువారం సాయంత్రం 6.00 గంటలకు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి మన తిరుపతి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, అడ్వకేట్ – లీగల్ కౌన్సిలర్ గొడ్డిండ్ల వెంకటేశ్వర్లు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పుస్తకం అనేది వ్యక్తి ఆలోచనా విధానాన్ని మార్చగల గొప్ప గురువని, సమాజంలో విజ్ఞానాన్ని విస్తరింపజేయడంలో పుస్తకాల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు ప్రతిరోజూ వందలాది మంది ప్రజలు వివిధ పనుల నిమిత్తం వస్తుంటారని, వారు నిరీక్షించే సమయంలో మంచి పుస్తకాలను చదివే అవకాశం కల్పించడం ద్వారా పఠనంపై ఆసక్తి పెరుగుతుందని తెలిపారు. అలాగే, ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు సేవలందించే కేంద్రాలే కాకుండా విజ్ఞానాన్ని పంచే వేదికలుగా కూడా మారాలని ఆకాంక్షించారు. పుస్తక పఠనం ద్వారా వ్యక్తిత్వ వికాసం, సామాజిక చైతన్యం, బాధ్య తాయుతమైన పౌరసత్వం పెంపొందుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మన తిరుపతి ప్రెస్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు తపసి మురళి రెడ్డి, ఉపాధ్యక్షులు పొన్నా రవికుమార్, చంద్రగిరి బీజేపీ సీనియర్ నాయకులు మేడసాని మోహన్ నాయుడు, ప్రెస్ క్లబ్ సభ్యులు, ప్రతినిధులు మరియు సిబ్బంది పాల్గొని పుస్తకాలు, బుక్ షెల్ఫ్‌ను కలెక్టర్ కార్యాలయానికి అందజేశారు. ఈ సందర్భంగా



ప్రెస్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ, సమాజాభివృద్ధికి విద్య, విజ్ఞానం, పుస్తక పఠనం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఇప్పటికే పలు ప్రభుత్వ కార్యాలయాల్లో మినీ లైబ్రరీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిన మన తిరుపతి ప్రెస్ క్లబ్, రాబోయే రోజుల్లో తిరుపతి జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లు, ప్రభుత్వ కార్యాలయాలు మరియు ప్రజా సేవా కేంద్రాల్లో దశలవారీగా మినీ లైబ్రరీలను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తుందని తెలిపారు. ప్రజల్లో పుస్తక పఠన అలవాటును పెంపొందించడం, యువతను విజ్ఞాన దిశగా ప్రోత్సహించడం, ప్రభుత్వ కార్యాలయాల్లో సానుకూల వాతావరణాన్ని కల్పించడం వంటి లక్ష్యాలతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు వెల్లడించారు. “పుస్తకం జ్ఞానానికి మార్గం – – విజ్ఞానం సమాజ అభివృద్ధికి పునాది” అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మన తిరుపతి ప్రెస్ క్లబ్ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు, పుస్తక దాన కార్యక్రమాలు మరియు అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సేవా కార్యక్రమాన్ని పలువురు అభినందిస్తూ, ప్రజా ప్రయోజనాల కోసం ప్రెస్ క్లబ్ చేపడుతున్న వినూత్న కార్యక్రమాలు ఇతర సంస్థలకు కూడా ఆదర్శంగా నిలుస్తాయని కలెక్టర్ వెంకటేశ్వర్ ప్రశంసించారు.

# పంతుళ్ళపై పగబట్టిన వైసిపి -డా.యం.ఉమేష్ రావు,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్ ఏళ్ల తరబడి పడ్డ కష్టానికి తగిన ఫలితం దక్కి, జీవితంలో స్థిరపడ్డామని సంతోషంగా విధులకు వెళ్తున్న పంతుళ్ళపై పగబట్టి వైసిపి మానసిక అరాచకానికి పాల్పడుతోందని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా. యం. ఉమేష్ రావు ఆరోపించారు. కల్పిత కథనాలతో, అభూత కల్పనలతో అసత్య ప్రచారం చేయడం ద్వారా ఏర్పడే గందరగోళంతో తనకు వ్యతిరేకంగా ఓటు వేసిన యువతరాన్ని ఇబ్బంది పెట్టాలనే జగన్ రెడ్డి, తన సైకో బృందాల చేత దొంగ దీక్షలు చేయిస్తున్నాడని ఎద్దేవా చేశారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఏ ఒక్క జాబ్ క్యాలెండర్ లేకుండా నిరాశ పరచినందుకు గత ఎన్నికల లో జగన్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్పిన ఏపీ యువతపై కక్షతో వైసిపి సైకో టార్చర్ పెడుతున్నదని ఆరోపించారు. సీఎంగా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేసిన వెంటనే తొలి సంతకంతోనే మెగా డియస్సీని ప్రకటించి 15,941 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టిన ఎన్డీయే కూటమి ప్రభుత్వం, వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ ఉపాధి కలలను సాకారం చేసే దిశగా అడుగులు వేస్తుంటే, ఓర్వలేక చౌకబారు దీక్షలు చేస్తూ పాఠాలు చెప్పే గురువుల జీవితాలలో గందరగోళం సృష్టించి,జగన్ రెడ్డి పైశాచిక ఆనందాన్ని పొందుతున్నాడని ఆరోపించారు. కేవలం రెండేళ్ల సుపరిపాలనలో 10 వేలకు పైగా పోస్టులతో జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగ యువతలో కొత్త ఆశలు నింపింది. 5,757 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ పూర్తి చేసి, శిక్షణలో ఉన్న అభ్యర్థుల స్టైఫండ్‌ను రూ.4,500 నుంచి రూ.12,500కు పెంచిన కూటమి ప్రభుత్వం, రెండేళ్ల సుపరిపాలనలో యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా వారి భవిష్యత్‌కు అండగా నిలిచిందని కొనియాడారు. ఉన్నత చదువులు చదివిన లక్షలాది మంది యువతీ యువకులకు తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా, వారిని గంజాయి మరియు డ్రగ్స్ దందాలకు అలవాటు చేసిన ఘనత జగన్ రెడ్డిదే అని, ఐఐటి వంటి ఉన్నత విద్యాసంస్థల ద్వారా ఇంజినీరింగ్ పట్టాలు పొందిన వారి బలహీనతలను అవకాశంగా తీసుకొని, వారిని తన అక్రమ మద్యం వ్యాపారంలో పావులు వాడుకొని వారి జీవితాలను నాశనం చేసిన ఘరానా మోసగాడు జగన్ రెడ్డి అని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి,బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా. యం. ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్,శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి, తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి తదితరులు పాల్గొన్నారు.

# ముసాయిదా ఓటర్ల జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే క్లెయిమ్స్ - అబ్జెక్షన్లు సంబంధిత ఎఈఆర్ఓ, ఈఆర్ఓలకు ఫైల్ చేయవచ్చు..

- జెనరేట్ అయిన నోటీస్ లను రెండు మూడు రోజులలో పంపిణీ చేయాలి
- టెలికాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్..



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం సర్ 2026 కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ప్రక్రియ ముగిసి ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేసి ప్రదర్శించబడిన నేపథ్యంలో క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ కొరకు ఆగస్టు నెల 30 వరకు అవకాశం ఉందని, సదరు ఓటరు జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే క్లెయిమ్స్ మరియు అబ్జెక్షన్లు సంబంధిత ఎఈఆర్ఓ, ఈఆర్ఓలకు ఫైల్ చేయవచ్చని, నోటీస్ లను రెండు మూడు రోజుల్లో పంపిణీ చేసి హియరింగ్ ప్రక్రియ త్వరితగతిన నిబంధనల మేరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ పేర్కొన్నారు. గురువారం సంబంధిత ఈఆర్ఓలతో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ. ఆనంద్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈఆర్ఓలు క్లెయిమ్స్ మరియు ఆబ్జెక్షన్స్ పై, జెనరేట్ అయిన నోటీసులు వెంటనే పంపిణీ చేయాలని, పెండింగ్‌లో ఉన్న నోటీసుల న్నింటినీ జెనరేట్ కాని వాటిని తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. నోటీసుల డెలివరీ పనిని వచ్చే 2--3 రోజుల్లో తప్పనిసరిగా పూర్తి చేయాలని, ప్రతి రోజు కనీసం 1 లక్ష నోటీసులు డెలివరీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బిఎల్ఓల సహకారంతో ఫోన్ నంబర్లు, వివరాలు ఆధారంగా సమర్థవంతంగా పంపిణీ చేయాలని తెలిపారు. నోటీసుల డెలివరీ అనంతరం హియరింగ్ ప్రక్రియను వెంటనే ప్రారంభించి, కేసులను సమాంతరంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యాచరణపై ప్రతి రోజు ఉదయం 9 గంటలకు టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అందరు ఈఆర్ఓలు ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని, నిర్దేశిత కాలవ్యవధిలో ఈ ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో ప్రతి ఈఆర్ఓకి సుమారు ఐదు నుండి ఆరు మంది ఎఈఆర్ఓలను అదనంగా ఎన్నికల కమిషన్ కేటాయించిందని తెలిపారు. దీంతో మొత్తం సుమారు 10 మంది ఈఆర్ఓలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. జిల్లాలో మొత్తం 3,83,391 నోటీసులు జారీ చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు 2,64,640 నోటీసులు జనరేట్ అయ్యాయనీ, ఇంకా 1,16,381 నోటీసులు పెండింగ్ లో ఉన్నాయనీ, ఎక్కువ నోటీస్ లు జనరేషన్ పెండింగ్ ఉన్నవి రెండు నియోజకవర్గాలు- తాడిపత్రి, అనంతపురం అర్బన్ అని, తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్ నోటీసులన్నిటినీ ఇవాళే పూర్తి చేయాలని, జనరేట్ చేసిన నోటీసుల్లో డెలివరీ అయినవి చాలా తక్కువగా ఉన్నాయనీ, 3 లక్షల పైచిలుకు నోటీసులు వచ్చే 2--3 రోజుల్లో తప్పనిసరిగా డెలివర్ కావాలనీ, రోజుకు కనీసం 1 లక్ష నోటీసులు డెలివరీ అయ్యేలా లక్ష్యంగా పెట్టుకోవాలనీ అన్నారు. ఇది ఒక సుదీర్ఘ ప్రక్రియ అని, నోటీసు డెలివరీ అయిన తర్వాత దీూూ ఆ డెలివరీ ఫోటోను, అవసరమైన రికార్డులను తీసుకోవాలన్నారు. నోటీస్ డెలివరీ జరిగిన తర్వాత 7 రోజుల వ్యవధి ఉండేలా హియరింగ్ తేదీ పెట్టాల్సి ఉంటుందన్నారు. సాధారణంగా నోటీసు డెలివరీ చేసినప్పుడే ఈఆర్ఓ లేదా ఎఈఆర్ఓలు హియరింగ్ తేదీ ఫిక్స్ చేస్తారనీ, దాని ఆధారంగా వెంటనే హియరింగ్స్ ప్రారంభించి, కేసులు క్లోజ్ చేయాల్సి ఉంటుందని, ఇలా ముందుగానే మొదలుపెడితే మంచిదన్నారు. సదరు సమాచారం, ఫోటోలు, సంబంధిత పత్రాలు అన్నీ అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని అన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మలోల, ఈఆర్ఓలు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్తను తీర్చిదిద్దడమే లక్ష్యం

## -స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి




ప్రజాభూమి, హిందూపురం టౌన్ ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న స్వయం ఉపాధి పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మెప్మా జిల్లా మిషన్ కోఆర్డినేటర్ (డీఎంసీ) ఎల్. గంగులయ్య పిలుపునిచ్చారు. హిందూపురం పురపాలక సంఘంలో గురువారం తెలుగుతల్లి పట్టణ సమాఖ్య, భరతమాత పట్టణ సమాఖ్యల సభ్యులకు నిర్వహించిన ఉద్యం రిజిస్ట్రేషన్ అవగాహన వర్క్‌షాప్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గంగులయ్య మాట్లాడుతూ, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు స్థాపించాలనుకునే వారు తప్పనిసరిగా ఉద్యం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ రిజిస్ట్రేషన్ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న రుణాలు, సబ్సిడీలు, శిక్షణ కార్యక్రమాలు, ఇతర ప్రోత్సాహకాలను సులభంగా పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాలు, పట్టణ సమాఖ్యలు సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ పంచసూత్రాలను పాటించడం ద్వారా ఆర్థికంగా మరింత బలోపేతం కావచ్చని వివరించారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు ప్రతి కుటుంబానికి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలనే సంకల్పంతో మెప్మా ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల అభివృద్ధి పథకం, ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం ద్వారా 35 శాతం సబ్సిడీతో కూడిన బ్యాంకు రుణాలను వినియోగించుకుని స్వయం ఉపాధి యూనిట్లను స్థాపించాలని సూచించారు. జిల్లా పరిశ్రమల శాఖ ఐపీఓ పి. ఓబులేసు మాట్లాడుతూ, పరిశ్రమల స్థాపనకు ఆసక్తి ఉన్న వారు తప్పనిసరిగా ఉద్యం రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ, ప్రభుత్వ పథకాల అమలు, రుణాల మంజూరు తదితర అంశాల్లో జిల్లా పరిశ్రమల శాఖ అధికారులు పూర్తి సహకారం అందిస్తారని తెలిపారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్లు ఏ. నాగేంద్ర, ఎన్. సదానంద, గంగరత్నమ్మ, జిల్లా పరిశ్రమల శాఖ అధికారులు ఐపీఓ జే.పీ. దుర్గేశ్, సీఓలు, పట్టణ సమాఖ్య ఓబీలు, ఈసీ సభ్యులు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాసాశ్రమానికి పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యం

## ఆశ్రమ అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి - జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్



ప్రజాభూమి, తిరుపతి,

తిరుపతి జిల్లాలో ఆధ్యాత్మిక, విద్యా, సామాజిక రంగాల్లో విశిష్ట చరిత్ర కలిగిన ఏర్పేడు వ్యాసాశ్రమానికి పూర్వ వైభవాన్ని తీసుకురావడమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం సమగ్ర చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం సాయంత్రం స్థానిక వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఏర్పేడు వ్యాసాశ్రమ ప్రస్తుత పరిస్థితి, భవిష్యత్తు అభివృద్ధి, నిర్వహణ, విద్యా కార్యక్రమాల పునరుద్ధరణ, ఆశ్రమ ఆస్తుల పరిరక్షణ, పరిపాలనా వ్యవస్థను పటిష్టం చేయడం తదితర అంశాలపై శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, పీఠాధిపతులు, పూర్వ విద్యార్థులు, ఆశ్రమంతో అనుబంధం ఉన్న స్వామీజీలు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... వ్యాసాశ్రమం వంటి ప్రసిద్ధ ఆధ్యాత్మిక, విద్యా సంస్థ జిల్లాలో ఉండటం మనందరికీ గర్వకారణమన్నారు. గతంలో విద్య, ఆధ్యాత్మికత, సంస్కారం, సేవా కార్యక్రమాల్లో దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిన వ్యాసాశ్రమం కాలక్రమేణా ఆశించిన స్థాయిలో కార్యకలాపాలు కొనసాగించలేకపోవడం బాధాకరమన్నారు. ఆశ్రమానికి పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత వారందరి అభిప్రాయాలను తెలుసుకునేందుకే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వ్యాసాశ్రమంతో అనుబంధం కలిగి, అక్కడ విద్యను అభ్యసించి ప్రస్తుతం వివిధ పీఠాలకు పీఠాధిపతులుగా ఉన్న స్వామీజీల అనుభవాలు, సూచనలు ఎంతో విలువైనవని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రస్తుత నిర్వహణ బాధ్యతలు చూస్తున్న వారి అభిప్రాయాలను కూడా తెలుసుకుని, అన్ని వర్గాలతో చర్చించి సామరస్యపూర్వకంగా పరిష్కారం కనుగొనాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఆలయ ఛైర్మన్ కోలా ఆనంద్ మాట్లాడుతూ.. వ్యాసాశ్రమానికి గతంలో ఉన్న విద్యా, ఆధ్యాత్మిక, సామాజిక ప్రాధాన్యతను తిరిగి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. సద్గురు మలయాళస్వామి వారి ఆశయాలకు అనుగుణంగా ఆశ్రమాన్ని అభివృద్ధి చేయాలని, విద్యా సంస్థలు, గురుకులాలు, వృద్ధాశ్రమం వంటి గతంలోని సేవా కార్యక్రమాలను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యాసాశ్రమానికి దేశవ్యాప్తంగా, విదేశాల్లోనూ పూర్వ విద్యార్థులు, అనుబంధం ఉన్నవారు ఉన్నారని, వారందరి ఆకాంక్షలకు అనుగుణంగా ఆశ్రమాన్ని పునరుద్ధరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్న...

# ప్రజాభూమి వార్తకు స్పందన

## ప్రభుత్వ భూమిలో సూచిక బోర్డు నాటిన రెవెన్యూ అధికారులు



ప్రజాభూమి,పులివెందుల ప్రభుత్వ భూములలో వేసేయ్ బాగా అమ్మే జాగా, ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని జులై 15వ తేదీన ప్రజాభూమి పత్రికలో ప్రభుత్వ భూ ఆక్రమణలు అనే శీర్షికతో ప్రచురితమైన వార్తకు స్పందిస్తూ రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టారు. తహసిల్దార్ నజీర్ అహ్మద్ ఆదేశాల మేరకు బొగ్గుడపల్లి గ్రామ పొలం సర్వే నెంబర్ 29/1 లో గల 1.37 సెంట్ల ప్రభుత్వ రస్తా పురంబోకు భూమిలో సూచిక బోర్డును మండల సర్వేయర్ శివకుమార్ నాయక్ , మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ షేక్ షావలి, గ్రామ రెవెన్యూ అధికారి ఎస్. బాబు గ్రామ రెవెన్యూ సహాయకులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాన్ని ఎవరైనా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు ఇలాంటి సూచిక బోర్డులు మండల వ్యాప్తంగా కొనసాగుతాయని తెలిపారు.ప్రభుత్వ భూములను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత. భూ ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు.

# పాకాల సుబ్రహ్మణ్యస్వామి ఆలయానికి ప్రత్యేక ఆర్టీసీ బస్సు సర్వీసులు..!




ప్రజాభూమిప్రతినిధి, పాకాల: తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలంలో వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి దేవస్థానానికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రత్యేక బస్సు సర్వీసును అందుబాటులోకి తెచ్చింది. భక్తుల విజ్ఞప్తి మేరకు చిత్తూరు-1 డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును ఈ నెల 7వ తేదీ(శుక్రవారం) నడపనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు.బస్సు ప్రయాణించే మార్గం: ఈ ప్రత్యేక బస్సు ఐరాల,కలికిరిపల్లి, పాటూరు, కొత్తపల్లి, అయ్యప్పగారి పల్లి, ఊట్లవారిపల్లి గ్రామాల మీదుగా శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయం వరకు ప్రయాణిస్తుందని పాకాల ఆర్టిసి బస్టాండ్ కంట్రోలర్ బి.నాగరాజ్ తెలిపారు.సమీప పరిసర గ్రామాల భక్తులు ఈ ప్రత్యేక రవాణా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆలయ ప్రాంగణ ప్రతినిధులు మరియు ఆర్టీసీ అధికారులు కోరారు.

# కళాకారులు, చేనేత నేసేవారికి స్టాల్స్ కేటాయింపు - దరఖాస్తులకు ఆహ్వానం

## శిల్పారామం పరిపాలనాధికారి బి. సుధాకర్

ప్రజాభూమి,పులివెందుల

ఆంధ్రప్రదేశ్ శిల్పారామం సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న పులివెందుల శిల్పారామంలో ఖాళీగా ఉన్న కళాకారుల స్టాల్స్‌ను స్థానిక అర్హులైన హస్తకళాకారులు చేనేత నేసేవారు కు కేటాయించేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు శిల్పారామం పరిపాలనాధికారి బి. సుధాకర్ ఒక ప్రకటనలో తెలియజేశారు .ఆసక్తి గల అర్హులైన కళాకారులు ,నేసేవారు తమ ఆధార్ కార్డు, ఆర్టిసన,వీవర్ గుర్తింపు కార్డు, తయారు చేసే ఉత్పత్తుల వివరాలు లేదా నమూనాలు, మొబైల్ నంబర్ తో కలిసి శిల్పారామం, పులివెందుల కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చు అని ఆయన తెలిపారు.స్టాల్స్ కేటాయింపు అర్హతలు పరిశీలించిన అనంతరం, మొదట వచ్చిన వారికి మొదటి ప్రాధాన్యత లేదా మెరిట్ ఆధారంగా ఆంధ్రప్రదేశ్ శిల్పారామం సొసైటీ నిబంధనల ప్రకారం చేపట్టపడుతుందన్నారు.హస్తకళలు, చేనేత ఉత్పత్తులకు మార్కెట్ కల్పించడంతో పాటు కళాకారులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు.మరిన్ని వివరాలకు 8886652010 ఈ నెంబర్కు సంప్రదించాలని ఆయన కోరారు.

# ఆర్జీయూకేటీ విద్యార్థులకు రూ.7 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగాలు

## - క్యాంపస్ నియామకాల్లో 9 మంది విద్యార్థుల ఎంపిక



ప్రజాభూమి, వేంపల్లె ఆర్జీయూకేటీ--ఆర్కే వ్యాలీలో నిర్వహించిన గ్రిడ్‌లెక్స్ సాఫ్ట్‌వేర్ ప్రైవేట్ లిమిటెడ్ క్యాంపస్ నియామకాల్లో 9 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంపికైన వారికి వార్షిక రూ.7 లక్షల (7 ఎల్‌పీఏ) వేతన ప్యాకేజీ అందనున్నట్లు ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్జీయుకేటి డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ్ ప్రకాష్ ఎంపికైన విద్యార్థులను అభినందించారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు విశ్వవిద్యాలయం నిరంతరం కృషి చేస్తోందన్నారు. మరిన్ని ప్రముఖ ఐటీ, కోర్ సంస్థలను క్యాంపస్‌కు ఆహ్వానించి విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. పి. రవికుమార్, డీన్ అకాడెమిక్స్ రమేష్ డొండ్కర్ ఎంపికైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ప్లేస్‌మెంట్ ఇన్‌చార్జ్ ఎన్. సత్యానందరామ్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ జి.ఎస్. సుందర్ సమన్వయంతో క్యాంపస్ నియామక ప్రక్రియ విజయవంతంగా నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.

# మా ప్రాంత సమస్యలపై దృష్టి పెట్టండి

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల తాలూకా ఉద్యోగుల సంక్షేమం, వారు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై ఏపీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు అలపర్తి విద్యాసాగర్ తో పులివెందుల తాలూకా ఏపీఎన్జీవో నేతలు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. బుధవారం విజయవాడలోని ఏపీఎన్జీవో అసోసియేషన్ భవనంలో రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ డీవీ రమణ లను పులివెందుల తాలూకా ఏపీ ఎన్జీవో అధ్యక్షుడు గజ్జల జగన్నాథ రెడ్డి నేతృత్వంలోని బృందం కలిసింది.ఈ బృందంలో రాష్ట్ర పట్టు పరిశ్రమ ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరీ సి. ఎస్.విజయ్ కుమార్, ట్రెజరర్ టి . చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు పి .వి .రమణయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా పులివెందుల తాలూకా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను, వారి సంక్షేమానికి సంబంధించిన అంశాలను అధ్యక్షులకు సవివరంగా వివరించారు. రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉద్యోగుల శ్రేయస్సు కోసం అనునిత్యం పోరాటం చేస్తున్న ఏపీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ డీవీ రమణ లకు పులివెందుల తాలూకా ఏపీఎన్జీవో అధ్యక్షుడు గజ్జల జగన్నాథ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# విద్యార్థిని చావబాదిన సైన్స్ టీచర్ జావిద్ ను సస్పెండ్ చేయాలి - ఏఐఎస్ఎఫ్





ప్రజాభూమి, పులివెందుల

చక్రాయపేట మండలం గండి గురుకుల పాఠశాలలోని ఏడవ తరగతి విద్యార్థి అఖిలానందన్ ను సైన్స్ టీచర్ జావిద్ చావబాదాడని ఏఐఎస్ఎఫ్ ఆరోపించింది. ఏఐఎస్ఎఫ్ కడప జిల్లా అధ్యక్షుడు దినేష్ మాట్లాడుతూ, టీచర్ దాడితో విద్యార్థి స్పృహ కోల్పోయినా పట్టించుకోకుండా వెళ్లిపోవడం ఉపాధ్యా య వృత్తికే మచ్చ అన్నారు. పిల్లల పట్ల మానవత్వం లేని వారు విద్యా సంస్థల్లో కొనసాగడానికి అర్హులు కాదన్నారు.టీచర్ జావిద్ ను వెంటనే సస్పెండ్ చేయాలని, ఈ ఘటనపై ఉన్నతాధికారులతో విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్, డీఈవో , గురుకుల సొసైటీ సెక్రటరీకి ఫిర్యాదు చేస్తామని, 24 గంటల్లో చర్యలు లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరగాలి

## వైకాపా పులివెందుల నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు రామ్ లక్ష్మణ్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరగాలి న్యాయం జరిగే వరకూ మా పోరాటం ఆగదు అని యువజన విభాగం అధ్యక్షుడు రామ్ లక్ష్మణ్ రెడ్డి అన్నారు. వైకాపా అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు వైఎస్ అవినాష్ రెడ్డి నాయకత్వంలో పులివెందుల ఆర్డీవో కార్యాలయం ఎదురుగా రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. రామ్ లక్ష్మణ్ రెడ్డి మాట్లాడుతూ డిఎస్సి నియామకాల్లో అక్రమాలు జరగడంతో అభ్యర్థులకు అన్యాయం జరిగిందన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, నిరుద్యోగ భృతి పై ప్రభుత్వం దృష్టి సాధించాలని కోరారు.



## పారిశ్రామికవేత్తలు పోస్టల్ ఎగుమతి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ డీకే బాలాజి**

**జెండా ఊపి పోస్టల్ పార్సిల్ వాహనాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

ఎగుమతులను ప్రోత్సహించేందుకు కేంద్ర తపాల శాఖ అందిస్తున్న పోస్టల్ ఎగుమతి సేవలు పారిశ్రామికవేత్తలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని, ఈ అవకాశాన్ని జిల్లాలోని ఎగుమతిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి పిలుపునిచ్చారు.గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో తపాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పారిశ్రామికవేత్తలకు పోస్టల్ ఎగుమతి సదుపాయాలపై అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అనంతరం పోస్టల్ పార్సిల్ వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎగుమతులను పెంచే దిశగా ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. దేశీయ మార్కెట్‌లో వ్యాపారం చేయడం ఒక విధమైన సవాలైతే, విదేశీ మార్కెట్లకు ఉత్పత్తులను ఎగుమతి చేయడంలో మరిన్ని సవాళ్లు ఎదురవుతాయని చెప్పారు. విదేశీ మార్కెట్లు, అక్కడి నిబంధనలు, రవాణా విధానాలపై అవగాహన లేకపోవడం, అధిక లాజిస్టిక్స్ వ్యయం, వేగవంతమైన డెలివరీ అవసరం వంటి అంశాలు ఎగుమతిదారులకు ప్రధాన సవాళ్లుగా ఉంటాయని వివరించారు. అలాంటి పరిస్థితుల్లో భారత తపాల శాఖ అందిస్తున్న పోస్టల్ ఎగుమతి సేవలు ఎగుమతిదారులకు విశ్వసనీయమైన, సురక్షితమైన, తక్కువ వ్యయంతో కూడిన ప్రత్యామ్నాయంగా నిలుస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఇంటి వద్ద లేదా వ్యాపార సంస్థ వద్ద నుంచే పార్సిళ్లను సేకరించి విదేశాలకు సురక్షితంగా పంపించే సౌకర్యం, ప్రభుత్వ సంస్థ అందించే విశ్వసనీయ సేవలు, తక్కువ రవాణా వ్యయం వంటి అనేక ప్రయోజనాలు ఈ సేవల్లో ఉన్నాయని చెప్పారు.ఈ సేవల గురించి ఇంకా చాలా మంది పారిశ్రామికవేత్తలకు పూర్తి అవగాహన లేదని, అందుకే ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమాచారం ప్రతి ఎగుమతిదారునికీ చేరేలా పారిశ్రామికవేత్తలు తమ వాట్సాప్ గ్రూపులు, వ్యాపార వర్గాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఎక్కువ మంది ఈ సేవలను వినియోగించుకోవడం వల్ల ఎగుమతిదారులకు లాభం కలగడమే కాకుండా దేశ ఎగుమతుల వృద్ధికి కూడా తోడ్పాటునిస్తుందని అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ పిజిఆర్ఎస్ సమావేశపు వెలుపల పోస్టల్ పార్సిల్ వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించి, తపాల శాఖ చేపడుతున్న ఆధునిక సేవలను అభినందించారు.కార్యక్రమంలో తపాల శాఖ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, అదనపు సూపరింటెండెంట్ శర్మ, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ఆర్ వెంకట్రావు, పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులపై వైసీపీ డ్రామాలు.. పట్టిసీమపై నాటి విషం, నేడు దొంగ దీక్షలు

**కృష్ణా డెల్టాకు భరోసాగా పట్టిసీమ - రూ.50 వేల కోట్ల పంటలకు రక్షణ: టీడీపీ నేతల ధ్వజం**



మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి

నాడు పట్టిసీమ ప్రాజెక్టును 'పట్టి సీమ', 'దండగ' అని తీవ్రంగా విమర్శించి, మోటర్లకు బాంబులు పెడతా మని మాట్లాడిన వైసీపీ నేతలు, నేడు అదే నీటి కోసం దొంగ నిరాహార దీక్షలు చేయడం అత్యంత హాస్యాస్పదమని టీడీపీ జిల్లా నాయ కులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం మచిలీపట్నం టీడీపీ కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ నాని, కాగిత వెంకటేశ్వరరావు, తలారి సోమశేఖర్, వక్కపట్ల శ్రీను విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ప్రాజెక్టుల నిర్వీర్యం చేసిన గత పాలకులే నేడు రైతుల గురించి మాట్లాడటం సిగ్గుచేటని, మంత్రి కొల్లు రవీంద్ర నేతృత్వంలో జరుగుతున్న మచిలీపట్నం అభివృద్ధిని అడ్డుకోవడానికే ఈ నాటకాలాడుతున్నారని మండిపడ్డారు.పట్టిసీమతోనే కృష్ణా డెల్టాకు ప్రాణ వాయువు చంద్రబాబు నాయుడు ముందుచూపుతో చేపట్టిన పట్టిసీమ ప్రాజెక్టు కృష్ణా డెల్టా రైతులను ఎన్నో ఏళ్లుగా కాపాడుతోందని నాయకులు స్పష్టం చేశారు.452 టీఎంసీల నీటి తరలింపు: గత 11 ఏళ్లలో పట్టిసీమ ద్వారా 452 టీఎంసీల నీటిని తరలించి, సుమారు రూ.50,000 కోట్ల విలువైన పంటలను కాపాడారు.13.08 లక్షల ఎకరాలకు రక్షణ: ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావం ఉన్నప్పటికీ, 13.08 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీటి కొరత లేకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోంది.నీటి విడుదల పెంపు: ప్రస్తుతం 20 మోటర్ల ద్వారా 7,080 క్యూసెక్కుల నీటిని కృష్ణా తూర్పు (3,422 క్యూసెక్కులు), పశ్చిమ (2,823 క్యూసెక్కులు) కాలువలకు సరఫరా చేస్తున్నారు. త్వరలోనే దీనిని 8,500 క్యూసెక్కులకు పెంచనున్నారు.రాయలసీమకు మేలు: పట్టిసీమ వల్ల కృష్ణా డెల్టాకు నీరందడంతో, శ్రీశైలం నుంచి రావలసిన నీటిని రాయలసీమకు మళ్లించి అక్కడి రైతులకూ భరోసా ఇచ్చారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యమే నేటి సమస్యలకు కారణంఅంతర్గత వైసీపీ ప్రభుత్వం ప్రస్తుత టీడీపీ ప్రభుత్వంపోలవరం ప్రాజెక్టు70% పూర్తయిన పనులను ఐదేళ్లలో నిర్వీర్యం చేశారు.పనులను తిరిగి వేగవంతం చేసి రైతులకు భరోసా నింపుతోంది.కాలువల నిర్వహణఆధునీకీకరణను గాలికొదిలేయడం వల్ల చివరి భూములకు నీరందలేదు.రూ.350 కోట్లు కేటాయించి కాలువల మరమ్మతులు చేపడుతోంది.పట్టిసీమ ప్రాజెక్టునిర్వహణ పట్టించుకోక విద్యుత్ బకాయిలు పెండింగ్‌లో పెట్టారు.రూముందుగా రైతులకు క్షమాపణ చెప్పాలిపులిచింతల ప్రాజెక్టులో ప్రస్తుతం 28.80 టీఎంసీల నీటి నిల్వ ఉందని, 2027 జూన్ వరకు తాగునీటి అవసరాలకు భంగం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నాగార్జునసాగర్, శ్రీశైలం నీటి లభ్యతను బట్టి దశలవారీగా చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. ఐదేళ్ల పాలనలో రైతులను నిలువునా ముంచి, భూములు దోచుకున్న వైసీపీ నేతలకు దీక్షలు చేసే నైతిక హక్కు లేదని, నిజంగా రైతులపై ప్రేమ ఉంటే పట్టిసీమపై గతంలో చేసిన వ్యాఖ్యలకు ముందుగా క్షమాపణ చెప్పాలని టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు.



## రోడ్డు మార్జిన్‌పై పడేసిన తాటిచెట్లు.. పట్టించుకోని అధికారులు

**మచిలీపట్నం బీచ్ రోడ్డులో ప్రమాదకర పరిస్థితులు**

**తాళ్లపాలెం వద్ద హెచ్చరిక బోర్డులు లేక గుంతలో పడ్డ కారు**

**తక్షణమే స్పందించాలని స్థానికులు, పర్యాటకుల డిమాండ్**

మచిలీపట్నం రూరల్ ప్రజాభూమి ప్రతినిధి

కృష్ణా జిల్లా మచిలీపట్నం బీచ్ రోడ్డులో అధికారుల నిర్లక్ష్యం, కొందరి బాధ్యతారాహిత్యం పర్యాటకులు, వాహనదారుల ప్రాణాల మీదకు తెస్తోంది. నిత్యం వందలాది పర్యాటక వాహనాలతో రద్దీగా ఉండే బీచ్ మెయిన్ రోడ్డుపై కొత్తపూడి దాటినప్పటి నుండి సిరివెళ్లపాలెం వరకు రోడ్డు మార్జిన్ వెంబడి తాటి చెట్లను నరికి పడేశారు.బాధ్యతారాహిత్యంగా చెట్లను నరికి రోడ్డు పక్కనే పడేసినా సంబంధిత పంచాయతీ అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయాల్లో ఈ తాటి చెట్లు కనిపించక ద్విచక్ర వాహనదారులు, కార్లు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. పంచాయతీ డిపార్ట్‌మెంట్ అధికారులు తక్షణమే స్పందించి, రోడ్డు మార్జిన్‌లోని చెట్లను తొలగించడమే కాకుండా, ఈ చర్యకు పాల్పడిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.తాళ్లపాలెం వద్ద మరో ప్రమాదం:మరో వైపు గత రాత్రి తాళ్లపాలెం పంచాయతీ పరిధిలోని ఒక రెస్టారెంట్ అండ్ బార్ సమీపంలో మెయిన్ రోడ్డుపై వాటర్ లీకేజ్ సరిచేసేందుకు గుంత తవ్వారు. అయితే, అక్కడ ఎలాంటి హెచ్చరిక బోర్డులు కానీ, రేడియం సూచికలు కానీ ఏర్పాటు చేయలేదు. దీంతో రాత్రి వేళ ఆ గుంతను గమనించలేక ఒక కారు అందులో పడిపోయింది. ప్రమాద హెచ్చరికలు లేకుండా గుంతలు తవ్వి వదిలేయడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని స్థానికులు మండిపడుతున్నారు.వెంటనే అధికారులు స్పందించి బీచ్ రోడ్డులోని తాటి చెట్లను తొలగించి, తాళ్లపాలెం వద్ద తవ్విన గుంతను పూడ్చి లేదా ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేసి తగిన రక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పామర్రులో పుట్టగొడుగుల సాగుపై మహిళలు, యువతకు ప్రాయోగిక శిక్షణ



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

కృష్ణా జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో పామర్రు మండలంలోని రేసిలియంట్ అగ్రిటెక్ పుట్టగొడుగుల పరిశ్రమలో మహిళలు మరియు యువత కోసం గురువారం పుట్ట గొడుగుల సాగుపై ప్రాయోగిక (ప్రాక్టికల్) శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నిపుణులు, అధికా రులు పాల్గొని పుట్టగొడుగుల పెంపకం మరియు ఉపాధి అవకాశాలపై శిక్షణార్థులకు ప్రత్య క్షంగా అవగాహన కల్పించారు. ప్రధానంగా:పుట్టగొడుగుల సాగు విధానాలు & కంపోస్ట్ తయారీస్పాన్ (విత్తనం) నాటడం & సాగు నిర్వహణకోత అనంతర యాజమాన్యంమార్కెటింగ్ అవకాశాలు & స్వయం ఉపాధి మార్గాలుఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి జె. జ్యోతి , పీడీ డీఆర్‌డీఏ హరిహరనాథ్ , ఉద్యాన శాఖ అధికారులు, రేసిలియంట్ అగ్రి టెక్ వ్యవస్థాపకులు శ్రీ ఆర్. మనోహర్ , సుధ , వారి పరిశ్రమ సిబ్బందితో పాటు మొవ్వ, ఘంటసాల మండలాల ఏపీఎంలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. మహిళలు, యువత ఈ ప్రాయోగిక శిక్ష ణ ద్వారా అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకొని, పుట్టగొడుగుల సాగును స్వయం ఉపాధిగా ఎంచుకొని ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు.

## సుప్రీంకోర్టు జడ్జి పేరుతో మచిలీపట్నంలో భారీ సైబర్ దోపిడీ

**'డిజిటల్ అరెస్ట్' పేరిట రూ.1.43 కోట్లు కాజేసిన కేటుగాళ్ళు**

**వారెంట్లు, ఈడీ విచారణ పేరుతో భయాందోళనకు గురిచేసి వంచన**

**అనుమానం వచ్చి కొడుక్కి చెప్పడంతో బయటపడ్డ నెట్‌వర్క్**



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

సైబర్ నేరగాళ్ళు సరికొత్త వ్యూహాలతో విరుచుకుపడుతున్నారు. ఏకంగా సుప్రీంకోర్టు జడ్జి, ఢిల్లీ పోలీస్, ఈడీ (ED) అధికారుల పేర్లు చెప్పి మచిలీపట్నం పరాస్‌పేటకు చెందిన వెంపటి అలవేలు మంగమ్మ అనే మహిళ నుంచి ఏకంగా రూ.1,43,50,000 కాజేసిన సంచలనాత్మక ఘటన వెలుగులోకి వచ్చింది.కేసు వివరాల్లోకి వెళ్తే...నకిలీ కేసు బెదిరింపు: జూన్ 10న బాధితురాలికి ఫోన్ చేసిన ముఠా.. కెనరా బ్యాంక్ ఖాతా ద్వారా మనీ లాండరింగ్ జరిగిందని, ఆమెపై 'నాన్-బెయిలబుల్ అరెస్ట్ వారెంట్' ఉందంటూ బెదిరించారు.డ్రామా విచారణ: వాట్సాప్, IMO వీడియో కాల్స్ ద్వారా సుప్రీంకోర్టు విచారణ జరుగుతోందంటూ నాటకమాడారు. ముఖాలు కనిపించకుండా నకిలీ పత్రాలు, జడ్జి పేర్లతో భయపెట్టారు.రూ.1.43 కోట్లు బదిలీ: కేసు నుంచి తప్పిస్తామని, డబ్బును "కోర్టుకు ప్లెడ్జ్" చేయాలని నమ్మించారు. దీంతో బాధితురాలు IOB, బ్యాంక్ ఆఫ్ బరోడా, LIC కో-ఆపరేటివ్ బ్యాంకుల్లోని డిపాజిట్లను రద్దు చేసి, జూన్ 15 నుంచి విడతల వారీగా RTGS ద్వారా రూ.1.43 కోట్లు పంపారు.మరో రూ.95 లక్షల డిమాండ్: జూలై ఆఖరులో ఆస్తులు సీజ్ చేస్తామని చెబుతూ మరో రూ.95 లక్షలు కోరడంతో అనుమానం వచ్చిన బాధితురాలు.. అమెరికాలో ఉన్న కుమారుడికి విషయం చెప్పారు. ఆయన సైబర్ మోసమని గుర్తించడంతో వెంటనే బాధితురాలు పోలీసులను ఆశ్రయించారు.పోలీసుల హెచ్చరిక & సూచనలు:కోర్టులు, ఈడీ, సీబీఐ డిజిటల్‌గా అరెస్ట్ చేయవు: ఏ ప్రభుత్వ సంస్థ కూడా ఫోన్ కాల్స్ ద్వారా విచారణలు జరపదు, డబ్బులు బదిలీ చేయమని కోరదు.భయపడకండి: బెదిరింపు కాల్స్ వస్తే తక్షణమే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు గానీ, సమీప పోలీస్ స్టేషన్‌కు గానీ ఫిర్యాదు చేయండి.

## కూటమి ప్రభుత్వంలో క్రీడలకు, సంక్షేమానికి ప్రాధాన్యం

**మచిలీపట్నంలో అమరావతి ఛాంపియన్‌షిప్ పోటీల ప్రారంభం**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

యువతలో నైపుణ్యాలను పెంపొందించడం, క్రీడలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్ తెలిపారు. మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ వార్డులోని ఇండోర్ స్టేడియంలో 'అమరావతి ఛాంపి యన్‌షిప్' జిల్లా స్థాయి చెస్ పోటీలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయకులు, అధికారుల ప్రసంగాల ముఖ్యాంశాలు:అవుట్‌డోర్ స్టేడియం ఏర్పాటు: త్వరలోనే మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి సహకారంతో మచిలీపట్నంలో అవుట్‌డోర్ స్టేడియం ఏర్పాటు చేసి, క్రీడాకారులకు అన్ని రకాల వసతులు కల్పిస్తామని గోపీ చంద్ చెప్పారు.యువత భవిష్యత్తుకు ప్రాధా న్యం: గత వైసీపీ ప్రభుత్వం యువత జీవితాలతో ఆడుకుందని విమర్శించారు. కూట మి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చదువుతో పాటు ఆటల్లోనూ ప్రోత్సహిస్తూ యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తోం దన్నారు.రాష్ట్ర స్థాయికి ఎంపిక: అమరావతి ఛాంపియన్‌షిప్‌లో భాగంగా 12 రకాల ఆటల పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తోందని జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అధికారి కె. ఝాన్సీ లక్ష్మి తెలిపారు. కృష్ణా జిల్లాలోని 7 నియోజకవర్గాల్లో గెలిచిన క్రీడాకారులకు మచిలీపట్నం ఇండోర్ స్టేడియంలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించామని, ఇక్కడ విజేతలుగా నిలిచిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు పంపుతామని వివరించారు.పాలనలో పారదర్శకత – 'ఇంటింటికి తెలుగు దేశం'ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై నేరుగా ఇంటింటికీ వెళ్లి ప్రజలను అడిగి తెలుసుకోవడమే కూటమి ప్రభుత్వ పారదర్శకతకు నిదర్శనమని బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్, 45వ వార్డు ఇంచార్జ్ పి.వి. ఫణి కుమార్ అన్నారు.మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశాల మేరకు 45వ వార్డులో నిర్వ హించిన 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్ర మంలో భాగంగా ఆయన ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కరపత్రాలు పంపిణీ చేస్తూ కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిం చారు. ప్రాజెక్టులలో వేగం: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్ బాబు, మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి నాయక త్వంలో అమరావతి, పోలవరం, బందరు పోర్టు నిర్మాణాలు వేగంగా సాగుతున్నాయని పి.వి. ఫణి కుమార్ పేర్కొన్నారు. ఉపాధి, సంక్షేమానికి పెద్దపీట: రాష్ట్రంలో పెట్టుబడులు ఆకర్షిస్తూ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని, గత పాలనలో జరిగిన నష్టాన్ని పూడుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమాల్లో మైనార్టీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ హసీం బేగ్, జనసేన నగర అధ్యక్షుడు గడ్డం రాజు, క్రీడా కోచ్‌లతో పాటు పిడీలు, క్రీడాకారులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## బద్లావ్ జరూరి హై...మార్పు కావాలి...?

**కేంద్రంలోని బిజెపి ప్రజా వ్యతిరేక పాలనను నిరసించండి**

**ఆగస్టు 6 నుండి 15 వరకు పాదయాత్రలు**

**సెప్టెంబర్ 1 న చలో ఢిల్లీఆగస్టు 17 నుండి 28 వరకు**

**ప్రజాసంఘాల ప్రచార ఆందోళన**



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

బద్లావ్ జరూరి హై... మార్పు కావాలి అంటూ గురువారం మచిలీపట్నం లో సిపిఐ పార్టీ వ్యవసా య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పాద యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు నార్ల వెంకటేశ్వరరావు ర్యాలీని ప్రారంభించారు. చలో ఢిల్లీ మార్పు అవసరం అంటూ సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి అడ్డాడ ప్రసాద్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. బద్లావ్ జరూరి హై.. మార్పు కావాలి..? కేంద్ర ప్రభుత్వంలో బిజెపి ప్రజా వ్యతిరేక పాలన నిరసించండి అంటూ పెరుగుతున్న నిరుద్యోగ తో పాటు ధరల పెరుగుదల కూడా ప్రజలపై మోయలేని భారం గా మారిందన్నారు. మార్కెట్ కి వెళ్ళిన ప్రతిసారి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా తమ ఆదాయాలు పెరగడం లేదని చేదు నిజం ప్రజలకు గుర్తు చేస్తూనే ఉందని ఆయన తెలిపారు. ఆహార పదార్థాలు. వంట గ్యాస్. రవాణా. విద్యుత్. వైద్యం. మరియు విద్యా ఖర్చులు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయన్నారు. జీతగాళ్ల సంపాదన వారి కనీస అవసరాలకు కూడా సరిపోవడం లేదు. మరోవైపు దీనసరి కూలీలు తమ ప్రాథమిక అవసరాలను తీర్చుకోవడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారు. వినియోగదారులు కొనుగోలు శక్తి క్షమించడంతో చిన్న వ్యాపారాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కుటుంబాలు వైద్య చికిత్సలను వాయిదా వేసుకుంటున్నాయి. అవసరమైన ఖర్చులను తగ్గించుకుంటున్నాయన్నారు. కేవలం బతకడం కోసమే పేదలు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని అయినప్పటికీ మోడీ ప్రభుత్వం ఆర్థిక రంగంలో సాధించిన పైపై విజయాలను వేడుకగా జరుపుకుంటుంటే సాధా రణ పౌరులు మాత్రం రోజురోజుకు పెరుగుతున్న ఆర్థిక భద్రత భావాన్ని అనుభవిస్తున్నారని ఆయన కేంద్ర ప్రభుత్వం పై మండిపడ్డారు. మహిళ సాధికారత గురించి పదేపదే పాలకులు హామీలు ఇస్తున్నప్పటికీ వారు ఇప్పటికీ వివక్షను అస మాన అవకాశాలను ఎదుర్కొంటూనే ఉన్నారు అన్నారు. మహిళల రిజర్వేషన్లకు సంబంధించిన రాజ్యాంగం సవరణ ను ఇక ఏ మాత్రం ఆలస్యం చేయకుండా అమలు చేయాలన్నారు. దళితుల. ఆదివాసులు నిరంతరం వివక్షను. దౌర్జన్యాలను మరియు నిర్వాసితత్వాన్ని నివాసాలు కోల్పోవ డాన్ని ఎదుర్కొంటూనే ఉన్నారన్నారు. అభివృద్ధి అంటే ప్రజలను వారి భూములు లేదా నివాసాల నుంచి దూరం చేయడం కాకూడదు. అలాగే నానాటికి పెరుగుతున్న అసమ నా తలతో ప్రజాస్వామ్యం కలిసి జీవించలేదు భారత ఎన్నికల ప్రక్రియ పై ప్రజల్లో విశ్వాసాన్ని పునర్దించుటకు కూడా అంతే అవసరం అన్నారు. బీహార్ పశ్చిమ బెంగాల్లో ఓటర్ల జాబితాలో ప్రత్యేక సవరణ ప్రక్రియ అర్హులైన ఓటర్లను ఏకపక్షంగా తొలగించటం ద్వారా వారి ఓటు హక్కును హరించ వచ్చానే ఆందోళనను విస్తృతంగా వ్యతిరేకించింది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ ఈవీఎం ను తారుమారు చేసే అవకాశం ఉందంటూ వస్తున్న వరుస ఆరోపణలు కూడా ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో అవునమ్మకం పెరగడానికి దారితీసాయని తెలిపారు. ఈ ఆందోళన లను కొట్టి పారేయడానికి బదులుగా ప్రభుత్వం పారదర్శకతను విశ్వాసనీయతను బలోపేతం చేసే సంస్కరణలను స్వీకరించాలి అన్నారు. ఎన్నికల కమిషన్ల ఎంపిక ప్రక్రియలు కార్యనిర్వహణ వర్గం ప్రభుత్వం యొక్క విపరీతమైన ప్రభావం ఉండటం వల్ల ప్రధాన ఎన్నికల కమిషన్ సీఈసీ ఇతర ఎన్నికల కమిషన్ల నియామకం కూడా విమర్శనులకు గురైందని తెలిపారు ఎన్నికలను నిర్వహించే బాధ్యత కలిగిన రాజ్యాంగం సంస్థ సంపూర్తిగా స్వతంత్రంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో ఎంతోమంది నిరుద్యోగులు ఉద్యో గాలు లేక వారి ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్నారని వారందరికీ కూడా ఇంటికో ఉద్యోగం ప్రభుత్వం ఇవ్వాలని కోరారు. ఎలినోవా పేరుతో రైతులకు ఇప్పటివరకు సాగునీరు సరఫరా చేయకుండా నిలుపుదల చేసి సీజన్ దగ్గర పడిన తర్వాత నీరు ఇవ్వలేమని చేతులెత్తేసారని తెలిపారు. నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని అలానే విత్తనాలు సరఫరా లో కూడా రైతులకు అవసరమైతే విత్తన సరఫరా కూడా చేసేందుకు వెసులుబాటు కల్పించుకొని ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోరారు. సెప్టెంబర్ 1న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సురేంద్రనాథ్ బెనర్జీ. సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు లింగం ఫిలిప్. యూనిట్ సభ్యులు ఒంటి పులి లక్ష్మణరావు. అవనిగడ్డ నియోజకవర్గం వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు గుత్తికొండ రామారావు. జిల్లా కార్యవర్గ సభ్యులు చేకూరి శ్రీను. పామర్రు నియోజకవర్గ సభ్యులు నాగేశ్వరరావు. పెనమలూరు నియోజకవర్గం సభ్యులు మున్నంగి నరసింహారావు. జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి రత్నకుమారి. వాసు శ్రీను రాజారత్నం కోసూరు అప్పారావు సాదిక్ విజయరావ్ రామ్మోహన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..


Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Sri Lakshmi Offset Printers, R.S. No.268/2;D.No. 8/180,Surampalli Village, Gannavaram Mandalam, Krishna district, Andhra Pradesh and Published from D.NO. 32-26-85/6, MSR Street Marutinagar, Eluru Road, Vijayawada-520004,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677

ప్రజాభూమి
జనరల్ 13
శుక్రవారం 7 ఆగస్టు 2026

## మల్లికార్జున స్వామికి ప్రత్యేక అభిషేకాలు



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం కృష్ణపక్ష అష్టమి సందర్భంగా గురువారం శోభనాచల గట్టుపై ఉన్న స్వయంభు దుర్గా పార్వతి సమేత మల్లికార్జున స్వామివారికి, బస్టాండ్ సమీపంలోని గంగా అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి సన్నిధిలో మహాన్యాస పూర్వక ఏకవారాభిషేకం పంచామృత, ఫలరసాలతో అభిషేకాలు, స్నపన అలంకరణ, సహస్రనామార్చన తదితర ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ అర్చకులు దేవులపల్లి శ్రీనివాసమూర్తి తీర్థప్రసాద వినియోగం జరిగింది. ఈ కార్యక్రమాలను ఆలయ కార్యనిర్వహణాధికారి సి. హెచ్. సాయి పర్యవేక్షించారు.

## ఇంటింటికీ అభివృద్ధి సందేశం



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశాల మేరకు తోటపల్లి గ్రామంలో ఆగిరిపల్లి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నక్కన బోయిన వేణు నాయకత్వంలో ఇంటింటికీ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి ప్రభుత్వ పనితీరుపై అభిప్రాయాలు సేకరించారు. కార్యక్రమంలో ఆరేపల్లి శ్రీనివాసరావు, రొయ్యల సునీల్ వర్మ, ఆరేపల్లి నవీన్, ఆరేపల్లి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్లలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సమగ్రనివేదికలు సిద్ధం చెయ్యాలి

### జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి



ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు జిల్లా.

ఏలూరు,జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలలో గత రెండు సంవత్సరాలుగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, సాధించిన విజయాలపై సమగ్ర నివేదికలు సమర్పించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టరు కె. వెట్రిసెల్వి ఆదేశించారు. జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో గురువారం ఈ నెల 10వ తేదీ కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలంలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా సంబంధిత శాఖలు అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి వివిధ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఈనెల కలిదిండి మండలంలో పర్యటన సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలు గత రెండు సంవత్సరాలుగా చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన విజయాలను వివిధ శాఖలు అధికారులు నివేదికరూపంలో సిద్ధం చెయ్యాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా జిల్లాలో పట్టాదార్ పాస్ పుస్తకాల జారీకి సంబంధించి ఇప్పటివరకు చేపట్టిన రీ సర్వే, జారీ చేసిన పట్టాదార్ పాస్ పుస్తకాల వివరాలపై సమగ్ర సమాచారం వెంటనే అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, అసిస్టెంటు కలెక్టరు సి. హెచ్. శ్రావణ్ కుమార్ రెడ్డి ,. జిల్లా రెవిన్యూ అధికారి యం.శ్రీదేవి, విజిలెన్స్ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ఎల్.దేవకీ దేవి, వివిధ శాఖలు అధికారులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సమయాత్తం కావాలి

### బీజేపీ జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

స్థానిక ఎలక్ట్రిషియాన్ అసోసియేషన్ భవనం వద్ద పట్టణ అధ్యక్షుడు కొల్లి కొండ ప్రసాద్ అధ్యక్షతన పట్టణ కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ముఖ్య అతిథిగా జిల్లా బీజేపీ అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల కు కార్యకర్తలు సమయాత్తం కావాలని పిలుపు ఇచ్చారు. పార్టీని బలోపేతం చేయడం లో కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని అన్నారు. ఏ స్ ఐ ఆర్ కార్యక్రమం లో బీ ఎల్ ఏ లకు సహకరించి బూత్ లలో పార్టీని బలపరచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉన్నమట్ల కబర్ది, జక్కంపూడి కుమార్,అల్లూరి పద్మవర్మ,వేరుకొండ దుర్గాప్రసాద్ మల్లవోలూ సురేష్,చెరుకూరి శ్రీనివాస్,ఇనుకొండ శేషాద్రి,గవర పవన్ నాయుడు పసుపులేటి నందబాబు,నాళం బాబీ,అడ్డాల మూర్తి, బైల శ్రీధర్,దూడే హోరనాథ్,పీనిశెట్టి శ్రీనివాస్,బుర కిషోర్,బైలా ఆదిత్య,నందా అప్పలస్వామి,అవెన్ జైన్ ,పలివెల భాస్కర్,కోరాడ సూరిబాబు,పడవల ఉమా శ్రీనివాస్,చేగొండి బాబీ,బంగారు బుజ్జి,చందని లక్ష్మీనారాయణ, బేతిరెడ్డి మల్లికార్జున రెడ్డి,పరటాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహంపై అసత్య ప్రచారాన్ని ఖండించిన దళిత సంఘాలు

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు



స్థానిక పాత బస్టాండ్ సెంటర్‌లోని భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని తొలగిస్తున్నారంటూ జరుగుతున్న అసత్య ప్రచారాన్ని నిరసిస్తూ గురువారం వివిధ దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గత నెల 25న స్థానిక ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) అధ్యక్షతన ఎస్సీ నాయకులతో జరిగిన సమావేశంలో విగ్రహాన్ని సెంటర్‌లోకి మార్చే అంశంపై మాత్రమే చర్చించారని, అందరి ఏకాభిప్రాయం ఉంటేనే మార్పు చేస్తానని, లేకపోతే విగ్రహాన్ని తాకబోనని ఎమ్మెల్యే స్పష్టం చేశారని తెలిపారు.అయినప్పటికీ కొందరు కావాలనే విగ్రహాన్ని తొలగిస్తున్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఖండించారు.ఈ కార్యక్రమంలో దాసరి ఆంజనేయులు, మెండెం సంతోష్ కుమార్, ఆలగా రవికుమార్, జుంజు మోజేస్ , పెద్దాడ వెంకటరమణ, అబ్బూరి అనిల్, మత్తె బాబి , దాసరి వందన శ్యామ్, ఎరికిపాటి విజయ్, లంకపల్లి మాణిక్యాలరావు, జలా బాలాజీ, నల్లమిల్లి శంకర్, దొడ్డిగర్ల శుభ మల్లిక్, పులవర్తి డేవిడ్, ధనియాల ఈశ్వర్ అప్పారావు, దళిత, క్రిస్టియన్ మైనారిటీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కుక్కునూరులో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి-కుకునూరు



కుకునూరులో పలు వార్డుల్లో గురువారం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు ములిసెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో టీడీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు బడేటి చంటి ఆధ్వర్యంలో అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల సహకరించాలని తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రమన రాజు, చుంచు సత్యనారాయణ, పి రాజు, ఉదయ్ ,భూపతి సురేష్ ,సరిహద్దు సత్యనారాయణ, పాదం రాము, రమణ, రాజారావు, సీతయ్య ,గంగరాజు, సుజాత, చంద్రమ్మ, రాంబాబు ,బాలాజీ, సూర్యం ,సతీష్ ,ఎడ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఒత్తిడిపై విజయం.. సేవల్లో నాణ్యతకు నాంది.!

### విజయవంతంగా స్ట్రెస్ మేనేజ్‌మెంట్ 11వ సెషన్




ప్రజాభూమి ప్రతినిధి-విజయవాడ

మానవ వనరుల అభివృద్ధి - ప్రత్యేక సామర్థ్య నిర్మాణ (కెపాసిటీ బిల్డింగ్) సెషన్లలో భాగంగా గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. సైకాలజిస్టులు డా. జి.శంకర్ రావు, డా. టీఎస్ రావు, డా. బి.పవన్ కుమార్, డా. బి.నవితశ్రీ, డా. హరిత బృందం రోజువారీ విధుల నిర్వహణలో ఒత్తిడిని అధిగమించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. ఉద్యోగ జీవితంలో ఒత్తిడి సహజమైనదే అయినప్పటికీ, దానిని సమర్థవంతంగా నిర్వహించుకోవడం ద్వారా వ్యక్తిగత పనితీరుతో పాటు ప్రజలకు అందించే సేవల నాణ్యతను కూడా గణనీయంగా మెరుగుపరచవచ్చని నిపుణులు పేర్కొన్నారు. ఆకస్మిక పరిస్థితుల్లో ఆందోళనకు గురికాకుండా పనులకు ప్రాధాన్యత క్రమాన్ని నిర్ణయించడం, సమయానుకూలంగా విరామాలు తీసుకోవడం, సానుకూల దృక్పథాన్ని అలవరచుకోవడం, అవసరమైనప్పుడు మానసిక ఆరోగ్య నిపుణుల సలహా తీసుకోవడం ద్వారా ఒత్తిడిని సమర్థంగా అధిగమించవచ్చని వివరించారు. ఒత్తిడి లక్షణాలను ముందుగానే గుర్తించి వాటికి తగిన పరిష్కారాలను అనుసరించడం, సీనియర్ల సూచనలను విమర్శగా కాకుండా పనితీరును మెరుగుపరచుకునే అవకాశంగా స్వీకరించడం ఉద్యోగుల్లో మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. సమతుల్య ఆలోచన, సమర్థ సమయ నిర్వహణ, సానుకూల దృక్పథమే ఒత్తిడి రహిత పని సంస్కృతికి, నాణ్యమైన ప్రజాసేవలకు బలమైన పునాదులని పేర్కొన్నారు. సిబ్బందిలో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుత పనితీరు, సమస్య పరిష్కార నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసం, డిజిటల్ స్కిల్స్ తదితరాలను పెంపొందించడం లక్ష్యంగా జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ వారి దిశానిర్దేశంతో ప్రత్యేక సెషన్లు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మొత్తం 50 స్వర్ణగ్రామం, స్వర్ణ వార్డు ఉద్యోగులు, సమన్వయకర్త జి.జ్యోతి పాల్గొన్నారు.

## తల్లిపాలే పుట్టిన బిడ్డకు శ్రీరామరక్ష: సీహెచ్‌ఓ మౌనిక

ప్రజాభూమి ప్రతినిధి-శింగనమల



మండల పరిధిలోని శోధనపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం, నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీహెచ్‌ఓ మౌనిక పాల్గొన్నారు . ఈ సందర్భంగా సిహెచ్‌ఓ మౌనిక మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రీ రామ రక్ష అని పేర్కొన్నారు. గర్భిణు లు, బాలింతలు ప్రభుత్వ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న రాగిపిండి, అటుకులు, బెల్లం, పాలు, గుడ్లు ఆకుకూరలు క్యారెట్ వంటి పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు పుట్టిన బిడ్డకు ఆరు నెలలు వరకు తల్లిపాలు స్థాపించాలి అన్నారు గర్భవ తిలు మరియుతల్లులు మంచి పౌష్టికాహారం తీసుకోవడం వల్ల పుట్టబోయే శిశువు ఆరోగ్యంగా, సరైన ఎత్తు, బరువుతోఎదుగుతాడని తెలిపారు. అలాగే పుట్టిన వెంటనే బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం ద్వారా రోగనిరోధక శక్తిపెరిగి,శిశువుఆరోగ్యవంతంగాపెరుగుతాడనివివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ బండారు సరస్వతి అంగన్వాడి హెల్పర్ శ్రావణి ఆశా వర్కర్ శివలక్ష్మి పేట లక్ష్మీదేవి ధనలక్ష్మి రామాంజనమ్మ రాజేశ్వరి లక్ష్మి భాగ్యమ్మ భూమిక జ్యోతి నాగమ్మ ఆసాదు నాగమ్మ అంగన్వాడి విద్యార్థులు సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## పెనుగంచిప్రోలులో ప్రత్యేక గ్రీవెన్స్

-జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి-విజయవాడ



జగ్గయ్యపేట నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ ఎస్) కార్య క్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

కార్యక్రమం పెనుగంచిప్రోలులోని ఆర్కే ఫంక్షన్ హాల్ లో జరుగుతుందన్నారు. ఈ ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని స్థానిక ప్రజల నుంచి అధికారులు అర్జీలను ఉదయం 10 గంటల నుంచి స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లాస్థాయి అధికారులు పాల్గొంటారని ప్రజల సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరించి పరిష్కార చర్యలు చేపడతారని పేర్కొన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు.

## కృష్ణ డెల్టాకు సాగునీరు విడుదల చేయాలి.

-రైతు సంఘం ఆధ్వర్యంలో కొత్తూరులో రైతులు ధర్నా.




ప్రజాభూమి ప్రతినిధి-పెదపాడు.

కృష్ణా డెల్టాకు సాగునీరు విడుదల చేయాలని, పట్టిసీమ నీళ్లను కృష్ణా డెల్టాకు మళ్లించి పంటలను కాపాడాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పెదపాడు మండలం కొత్తూరు సెంటర్ లో రైతులు, కౌలు రైతులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ గోదావరి జలాలు పెద్ద ఎత్తున సముద్రం పాలవుతున్నాయని, కృష్ణా పరిధిలో అనేక ప్రాజెక్టులకు వరద నీరు పెద్ద ఎత్తున వచ్చి చేరుతోందని ఈ పరిస్థితుల్లో కృష్ణా డెల్టా ఆయకట్టు రైతులకు సాగునీరు ఎందుకు అందించలేకపోతున్నారని ఆయన ప్రశ్నించారు. ఏలూరు,పెదపాడు,దెందులూరు మండలాల పరిధిలోని కృష్ణా డెల్టా భూములకు గోదావరి జలాలు అందించే అవకాశం ఉన్నా ప్రభుత్వ ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడం అన్యాయమన్నారు. సూపర్ ఎల్ నినో ప్రభావం తగ్గుతోందని వార్తలు వస్తున్నాయని, ఈ పరిస్థితుల్లో సాగునీరు అందించాలని కోరారు. కృష్ణా డెల్టా పరిధిలో ఖరీఫ్ లోని వరి పంట సాగు చేస్తారని, రబీలో అపరాల పంటలు వేస్తారని, వరి పంట లేకపోతే పశువులకు మేత కూడా దొరికే పరిస్థితి ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణా డెల్టా రైతులు పల్లపోతు రెడ్డియ్య, ఆవాల మోహన రావు, పిలగల సత్యనారాయణ, దన్నే నాగేంద్రరావు, చెనిమేని దుర్గారావు, మానేపల్లి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన..

-దాతల సహకారం అభినందనీయం: ఎమ్మెల్యే బడేటి చంటి



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

పేదలు, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచిత వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రతి గురువారం పవర్‌పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తున్నట్లు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి తెలిపారు.శిబిరాన్ని పరిశీలించిన ఆయన రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేసి, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యుడు వేమా రాము నెల రోజుల పాటు సరిపడా మందులను ఉచితంగా అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.మరింత మంది దాతలు ఇలాంటి సేవా కార్యక్రమాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారథి, టీడీపీ నగర అధ్యక్షుడు చోడే వెంకటరత్నం,కార్యదర్శి రెడ్డి నాగరాజు,మాజీ డిప్యూటీ మేయర్ కర్రీ శ్రీనివాసరావు,బెల్లపుకొండ కిషోర్ పాల్గొన్నారు.

## దెందులూరులో ఎమ్మెల్యే చింతమనేని ఇంటింటికి కూటమి కార్యక్రమం

చల్లపల్లిలో వాటర్ ప్లాంట్ ప్రారంభం




ప్రజా భూమి ప్రతినిధి-దెందులూరు

మండలం సోమవరప్పాడు, చల్లపల్లి, సానిగూడెం, గంగన్నగూడెం గ్రామాల్లో గురువారం నిర్వహించిన “ఇంటింటికి కూటమి” కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. స్థానిక సమస్యలను పరిశీలించి సంబంధిత అధికారులకు పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు.చల్లపల్లి గ్రామంలో రూ.5 లక్షల పీఎంఏజేవై నిధులతో నిర్మించిన నూతన వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు భారీగా నిధులు కేటాయించామని తెలిపారు. రోడ్ల మరమ్మతులు, రైతు సంక్షేమం, విద్య, ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను వివరించారు. పోలవరం నీరు అందుబాటులోకి వచ్చిన వెంటనే చెరువులను నింపేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గారపాటి రామసీత, తెలుగు యువత అధ్యక్షుడు మోతుకూరి నాని, వివిధ ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేటి నుండి రైతన్నా మీ కోసం : ఎడిఏ మురళి కృష్ణ

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు



పాలకొల్లు మండలం లో నేటి నుండి రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహించడం జరుగునని ఏ డి ఏ పి మురళి కృష్ణ తెలిపారు. దీనిలో భాగంగా వరి పంట పై ఎల్ ని నో ప్రభావం అది గమించడానికి కార్యాచరణ ప్రణాళిక రైతులకు తెలియజేయడం కోసం ప్రతీ రైతు సేవ కేంద్రం గ్రామం లో వ్యవసాయ మరియు అనుబంధ శాఖలు అధికారులు ప్రతీ రైతు ఇంటికి వెళ్లి వరి పంట పై జరిగే మార్పులను వివరిస్తారు అని అయన తెలిపారు.వీరితో పాటు నీటి సంఘం సభ్యులు, అభ్యుదయ రైతులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొంటారు. దీనిలో భాగంగా రేపు తిల్లపూడి సొసైటీ వద్ద శాస్త్ర వేత్తలు, వ్యవసాయ అధికారులు, రైతులతో చర్చిస్తారని ఏ డి ఏ మురళి కృష్ణ తెలిపారు.

## అభివృద్ధి సంక్షేమమే కుటమి ప్రభుత్వా లక్ష్యం

-నడకుదుటి జనార్దన్ రావు



ప్రజా భూమి ప్రతినిధి-అవనిగడ్డ

అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా కుటమిప్రభుత్వంపనిచేస్తుందని మండల టిడిపి అధ్యక్షులు నడకదుటి జనార్దన్ రావు,, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి రావి రత్నగిరి చెప్పారు. బుధవారం సాయంత్రం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెదప్రోలు గ్రామంలో ఇంటింటికి వెళ్లి రెండు సంవత్సరాల కాలంలో కోటలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నాదేళ్ళ శరత్ చంద్ర బాబు, నాదేళ్ళ రాజేష్, చందన రంగారావు, డోకిపర్తి కోటేశ్వరావు కొల్లూరు అప్పారావు పుట్టి శ్రీనివాసరావు నీలా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రేణిగుంట జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో హీరోషియా డే.



ప్రజా భూమి ప్రతినిధి-రేణిగుంట

రేణిగుంట జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో 'హిరోషిమా డే ' జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించారు.హిరోషిమా డే సందర్భంగా బాలుర పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు ఓ.వెంకటరమణ మాట్లాడుతూ " ప్రపంచ చరిత్రలో అత్యంత బాధాకరమైన రోజు. అమెరికా మొట్టమొదటి అణుబాంబు జపాను లోని హిరోషిమా పట్టణం పై వెయ్యడం.లక్షానలవై వేలమంది హిరోషిమా లో ,నాగసాకి లో తొంబై వేలమంది మరణించారు. ప్రపంచ మానవాళి ఈ దుశ్చర్య ను నిరసించారు.నేడు ప్రపంచ లో వున్న అణుబాంబులు పేలితే నేటి జనాభా 800 కోట్ల మందిని వందల సార్లు చంపగలిగేంత శక్తి వంతమైనది.భవిష్యత్తు ప్రపంచ మానవాళి మనుగడ కోసం యుద్ధలే ఆపివేయాలని, అగ్ర రాజ్యం అమెరికా యుద్ధకాంక్ష వదలాలని, ప్రపంచ శాంతికై ప్రపంచ మానవాళి" యుద్ధాలు వద్దని నినదించాలని " కోరారు.ప్రధానోపాధ్యాయులు శంకరి మాట్లాడుతూ " ప్రపంచంలో యుద్ధాలకు పెట్టే ధనంతో అందరికీ,విద్యా, వైద్య సేవలకు అందరికీ అందించ వచ్చు" అన్నారు.

## ఆర్జీయూకేటీ విద్యార్థులకు జాతీయ స్థాయి యోగా గుర్తింపు

- కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ ధృవీకరణ పొందిన ఎనిమిది మంది విద్యార్థులు





ప్రజా భూమి ప్రతినిధి-వేంపల్లె

రాజీవ్ గాంధీ విజ్ఞాన సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్జీయూకేటీ) విద్యార్థులు జాతీయ స్థాయి లో మరో ఘనత సాధించారు. ఆర్కే వ్యాలీ యోగా అండ్ వెల్‌నెస్ విభాగం ఆధ్వర్యంలో శిక్షణ పొందిన ఆర్కే వ్యాలీకి చెందిన ఐదుగురు, ఒంగోలు క్యాంపస్‌కు చెందిన ముగ్గురు విద్యార్థులు కలిపి మొత్తం ఎనిమిది మంది కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ పరిధిలోని యోగా సర్టిఫికేషన్ బోర్డు నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణులై యోగ వెల్‌నెస్ ఇన్‌స్ట్రక్టర్ జాతీయ స్థాయి ధృవీకరణ పత్రాన్ని పొందినట్లు యోగా అధ్యాపకుడు సోమేపల్లి అశోక్ తెలిపారు. యోగా విద్యను నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్య పరిరక్షణ, ఉపాధి అవకాశాలతో అనుసంధానిస్తూ విద్యార్థులను తీర్చిదిద్దడంలో యోగా విభాగం చేస్తున్న కృషికి ఈ విజయం నిదర్శనమని డీన్ ఆఫ్ అకడమిక్స్ డి. రమేశ్ తెలిపారు. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయి యోగా ధృవీకరణలు సాధించి విశ్వవిద్యాలయానికి మరింత కీర్తి తీసుకురావాలని డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ ప్రకాష్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆర్జియుకేటి డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ్ ప్రకాష్, పరిపాలనాధికారి డా. పి. రవికుమార్, డీన్ ఆఫ్ అకాడమిక్స్ డి. రమేశ్, డా. రూపస్ కుమార్, డీన్ ఆఫ్ స్టూడెంట్ వెల్ఫేర్ డా. జి. వెంకటేశ్, ఆర్థిక అధికారి జి. రమేశ్ తదితరులు విజేతలను అభినందించారు. ధృవీకరణ పత్రం పొందిన వారిలో ఆర్‌కే వ్యాలీ విద్యార్థులు భూమా నాగ పవన్, భూమిరెడ్డి సారథి, మోచర్ల వర్ష, పూజారి రెడ్డి భారతి, జుటూరు ప్రవల్లిక, ఒంగోలు క్యాంపస్ విద్యార్థులు షేక్ సిద్ధ సాయిబాబా, కడవకల్లు సాయికుమార్, కుసుమంచి శ్రీ హర్షల్ ఉన్నారు.

## చిత్రావతి నుంచి లింగాల కుడి కాలువ ద్వారా వేముల చెరువుకు చేరిన కృష్ణా జలాలు

ప్రజా భూమి ప్రతినిధి-పులివెందుల



కూటమి ప్రభుత్వ చొరవతో చిత్రవతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి లింగాల కుడి కాలువ ద్వారా విడుదలైన కృష్ణా జలాలు వేముల చెరువుకు చేరాయి. దీంతో చెరువులో నీటి నిల్వలు పెరగడంతో రైతులకు సాగునీటి భరోసా లభించింది.వేముల చెరువుకు కృష్ణా జలాలు చేరేలా కృషి చేసిన పులివెందుల టీడీపీ ఇన్‌చార్జ్ బీటెక్ రవి, తుంగభద్ర ప్రాజెక్టు హై లెవల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి అలాగే రైతు సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ నీటి నిర్వహణ చేపట్టిన కూటమి ప్రభుత్వానికి స్థానిక రైతులు కృతజ్ఞతలు తెలిపారు.చెరువుకు నీరు చేరడంతో ఈ సీజన్‌లో సాగునీటి అవసరాలు తీర్చుకోవడానికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు వ్యవసాయానికి మరింత ఊతమిస్తాయని, భవిష్యత్తులో కూడా సాగునీటి సరఫరా నిరంతరంగా కొనసాగాలని వారు ఆకాంక్షించారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేకపాలనను ఎండగట్టాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి పాల్యం నారాయణస్వామి



శింగనమల

కేంద్ర రాష్ట్ర ప్రజా వ్యతిరేక పాలనను నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా ఆగస్టు 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో జీపు జాతాలు నిర్వహించుచున్నారు. అందులో భాగంగా గురువారం సిపిఐ జిల్లా కార్యదర్శి పాల్యం నారాయణ స్వామి ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున, రాజారెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, బి కేశవరెడ్డి, చిన్నప్ప యాదవ్, సంజీవప్ప, రాజేష్ గౌడ్ ,శింగనమల నియోజకవర్గం కార్యదర్శి టి నారాయణస్వామి ల జీపు జాతా బృందం శింగనమలకు చేరుకుంది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాల్యం నారాయణస్వామి మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని కలమందు మెరుగైన భవిష్యత్తును అందిస్తామని ప్రజలకు అనేక వాగ్దానాలు చేసింది కానీ దానికి బదులుగా దేశంలో నేడు పెరుగుతున్న నిరుద్యోగం, భరించలేని ద్రవ్యోల్బణం, విస్తరిస్తున్న అసమానతలు బలహీనపడిన గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుచించకపోతున్న ప్రజాస్వామ్యం మరియు పెరుగుతున్న సామాజిక ఉద్రిక్తతలను ఎదుర్కొంటోంది,మోడీ ప్రభుత్వం నుండి ఈ ప్రశ్నలకు సమాధానం కావాలని డిమాండ్ చేశారు. మత విద్వేషాలు రెచ్చగొడుతూ ప్రజల్లో ప్రశాంతి నెలకొంటుందని, యువత పోటీ పరీక్షల కోసం ఏళ్ల తరబడి సన్నద్ధమైతే అందులో అవకతవకలకు పాల్పడుతూ పేపర్ల లీకేజీల వల్ల , నిరాశ నిస్పృహలకు లోనవుతున్నాడని మండిపడ్డారు. ప్రభుత్వాలు రెగ్యులర్ ఉద్యోగాలు భర్తీ చేయకుండా ఆస్థానంలో కాంట్రాక్టు ఉద్యోగాలు చేరుతున్నాయని, చదువుకున్న యువత చేతిలో డిగ్రీలు, పీజీలు, ఉన్నప్పటికీ ఉద్యోగాలు లేకబజారున పడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో కూడా అస్తవ్యస్త పాలన కొనసాగుతోందని, ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా యువతను నిర్లక్ష్యం చేస్తూ నిరుద్యోగ భృతి ఇవ్వకుండా నిరుద్యోగుల పాలిట శాపంగా మారారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరములు పూర్తి అవుతున్నా, ఎన్నికల ముందు పేదలకు ఇచ్చిన వాగ్దానం నీటి మూటలుగానే మిగిలిపోయాయని, పట్టణాల్లో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్లు అర్హులైన నిరుపేదలకు ఇస్తామన్న మాట ఏమైందని నిలదీశారు. హంద్రీనీవా కాలువ పిల్ల కాలువల పనులు చేపట్టి ఆయకట్టుకు నీరు ఇచ్చి రైతులను తక్షణమే ఆదుకోవాలని, హెచ్ ఎల్ సి కాలువ మరమ్మతు పనులు చేపట్టి చివరి ఆయకట్టు వరకు నిరందించాలని డిమాండ్ చేశారు. కవులు రైతులకు గుర్తింపు కార్డు ఇచ్చి రైతు సంక్షేమ పాలన అందించాలని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రతి కూలికి రోజు వేతనం 700 రూపాయలు ఇచ్చి ఏడాదిలో 200 రోజులు పని దినాలు కల్పించాలని, ప్రతి ఉపాధి కూలీకి ఒక్కో సంవత్సరం 16,000 రూపాయలు ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్లలో గతంలో మాదిరి 27 సంక్షేమ పథకాలు అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు చేతివృత్తుదారులకు బీసీ ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల ద్వారా రుణాలు అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు చిరుతల మల్లికార్జున, రాజారెడ్డి, లు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావం వల్ల సకాలంలో వర్షాలు కురవక, రైతులువిత్తిన విత్తనాలు మొలకెత్తక నష్టాల ఊబిలో కూరుకుపోయారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే రైతులను ఆదుకోకపోతే అధోగతి పాలవుతారని, ప్రత్యామ్నాయ పంటల కోసం తగిన చర్యలు గైకొనాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో సిపిఐ శింగనమల మండల కార్యదర్శి మధు యాదవ్, గార్లదిన్నె మండల కార్యదర్శి రాముడు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు మునిస్వామి, ఓబులపతి,బయన్న, రామాంజనేయులు, రూప్లా నాయక్ , తదితరులు పాల్గొన్నారు.

# దగా డీఎస్సీగా మారిన మెగా డీఎస్సీ

- రిలే నిరాహార దీక్షలు ప్రారంభంలో దీపికా వేణు రెడ్డి
- ప్రజా సంఘాల మద్దతు



హిందూపురం టౌన్

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీ అభ్యర్థులకు అన్యాయం చేసే విధంగా దగా డీఎస్సీ గా మారిందని ఆరోపిస్తూ వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన మూడు రోజుల రిలే నిరాహార దీక్షల్లో భాగంగా గురువారం హిందూపురం పట్టణంలోని సద్భావన సర్కిల్‌లో తొలి రోజు రిలే దీక్షలు ప్రారంభమయ్యాయి. వైఎస్సార్సీపీ హిందూపురం నియోజకవర్గ ఇన్‌చార్జి టీఎన్. దీపికా వేణు రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దీపికా వేణు రెడ్డి మాట్లాడుతూ, డీఎస్సీ నోటిఫికేషన్‌తో నిరుద్యోగ యువత ఆశలను ప్రభుత్వం దెబ్బతీసిందని విమర్శించారు. ఖాళీగా ఉన్న అన్ని ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి అభ్యర్థులకు న్యాయం చేయాలని, నియామక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువత సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. రిలే నిరాహార దీక్షలకు పలు విద్యార్థి సంఘాలు సంఘీభావం ప్రకటించాయి. పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు బాబావలి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి, పీడీఎస్‌యూ నాయకులు నాగ, బాలు, చంద్ర, ఎన్ఎస్‌యూఐ నాయకులు భరత్ తదితరులు దీక్షా శిబిరాన్ని సందర్శించి తమ మద్దతు తెలిపారు. అనంతరం రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని సీనియర్ న్యాయవాది రామచంద్ర రెడ్డి, న్యాయవాది వన్నూరప్ప సందర్శించి దీక్షకు సంఘీభావం ప్రకటించారు. డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరగాల్సిన అవసరాన్ని వారు ప్రస్తావిస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జబీవుల్లా, పార్టీ నాయకులు బాలాజీ మనోహర్, రామ్మూర్తి, మహిళా నాయకులు నాగమణి, షాజియా, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి లోకేష్, శివ, మండల పార్టీ కన్వీనర్లు రాము, నిసార్, రామకృష్ణారెడ్డి, అయూబ్ బేగ్, శివశంకర్ రెడ్డి, రహమత్ తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ బాలికల వసతి గృహంలో వైద్య శిబిరం



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

బొద్దనపల్లి గ్రామంలోని బాలికల మైనారిటీ రెసిడెన్షియల్ హాస్టల్‌ను ఈదర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు జ్ఞాన సందీప్ ఆధ్వర్యంలోని వైద్య బృందం గురువారం సందర్శించింది. హాస్టల్‌లో ఉన్న 181 మంది విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి అవసరమైన వైద్య సేవలు అందించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పారిశుద్ధ్యం, ప్రస్తుత కాలంలో ప్రబలే సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. అనంతరం స్టోర్‌రూమ్, వాష్‌రూమ్‌లు, నీటి ట్యాంకులు, తరగతి గదులను పరిశీలించి హాస్టల్ నిర్వహణపై ప్రిన్సిపాల్‌కు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం 11వ రోజూ విజయవంతం

- 11 రోజుల్లో 30.38 లక్షల ఇళ్లను సందర్శించిన టీడీపీ శ్రేణులు
- అత్యధిక ఇళ్లను (3.40 లక్షలు) సందర్శించిన టీడీపీ నేతలు, కార్యకర్తలు
- కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనా విజయాలను ప్రతి ఇంటికీ వివరిస్తున్న పార్టీ శ్రేణులు
- టెక్నాలజీ ద్వారా కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్

ప్రజాభూమి ప్రతినిధి-అమరావతి

కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో రాష్ట్రంలో సాధించిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ఇంటింటికీ తెలుగుదేశం - 2 ఏళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమం విజయవంతంగా 11వ రోజుకు చేరుకుంది. రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొంటూ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా 11వ రోజు రాష్ట్రవ్యాప్తంగా 3.40 లక్షల ఇళ్లను టీడీపీ శ్రేణులు సందర్శించారు. కార్యక్రమం మొదలైన తర్వాత నేడు అత్యధికంగా ఇళ్లను టీడీపీ శ్రేణులు సందర్శించారు. దీంతో గత 11 రోజుల్లో మొత్తంగా 30.38 లక్షల ఇళ్లకు చేరుకుని, కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో సాధించిన అభివృద్ధి, అందిస్తున్న సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించారు. ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలు తీరును ప్రతి ఇంటికీ చేరవేశారు.ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ టెక్నాలజీని వినియోగిస్తూ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఇంటింటి సందర్శనలు, పార్టీ శ్రేణుల పనితీరుపై ఎప్పటికప్పుడు వివరాలు తెప్పించుకుంటూ పర్యవేక్షిస్తున్నారు.

కార్యక్రమంలో ఉత్తమ పనితీరు కనబరుస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలను నారా లోకేష్ అభినందిస్తూ, ఇదే స్ఫూర్తితో మరింత ఉత్సాహంగా కార్యక్రమాన్ని కొనసాగించాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమాన్ని మరింత పటిష్టంగా అమలు చేసేందుకు నారా లోకేష్ ప్రత్యేక చర్యలు చేపట్టారు.

# ఎంఎస్ఎంఈలకు రుణ ప్రక్రియ సులభతరం చేయండి

- మంత్రి కొండపల్లి శ్రీనివాస్
- సచివాలయంలో బ్యాంకర్లు, ఎంఎస్ఎంఈ అసోసియేషన్ల సమావేశం

ప్రజాభూమి ప్రతినిధి-అమరావతి




ఎంఎస్ఎంఈలకు రుణ ప్రక్రియ సులభతరం చేయాలని బ్యాంకర్లకు రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు. గురువారం మంత్రి అధ్యక్షతన రాష్ట్ర స్థాయి బ్యాంకర్లు, ఎంఎస్ఎంఈ అసోసియేషన్లతో సెక్రటేరియట్‌లోని 5వ బ్లాక్‌లోని కాన్ఫరెన్స్ కార్యాలయంలో జరిగిన సమీక్షలో మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక కుటుంబం - ఒక పారిశ్రామికవేత్త ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లే క్రమంలో ఎంఎస్ఎంఈల ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని వారికి రుణ ప్రక్రియ సులభతరం చేయాలన్నారు. ఇదే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు బ్యాంకు అధికారులతో చర్చించి ఎస్ఎల్‌బీఎస్‌లో చెప్పిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ముఖ్యమంత్రి లక్ష్యానికి అనుగుణంగానే ఈ సమావేశం ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న ఎంఎస్ఈ సీడీపీ, పీఎంఈజీపీ పథకాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న ఏపీ క్లస్టర్ డవలప్‌మెంట్ ప్రోగ్రామ్, ఏపీ చీఫ్ మినిస్టర్ ఎంటర్ ప్రెన్యూర్ ప్రోగ్రామ్ అమలు చేసేందుకు వివిధ బ్యాంకర్ల సహాయ సహకారాలు కోరుతున్నామని మంత్రి తెలిపారు. రుణాలను సీజీటీఎంఎస్ఈ ( క్రెడిట్ గ్యారెంటీ ట్రస్ట్ ఫర్ మైక్రో అండ్ స్మాల్ ఎంటర్‌ప్రైజెస్ ) లో కవర్ చేయడంలో మన రాష్ట్రం దేశంలోనే 4వ స్థానంలో ఉందని.. దీనిని గౌరవ ముఖ్యమంత్రి కోరిక మేరకు మొదటి స్థానంలోకి తీసుకువచ్చేందుకు బ్యాంకర్లు సహకారం అందించాలని మంత్రి కోరారు. ఎంఎస్ఎంఈ అధారిత అసోసియేషన్ల సందేహాలను బ్యాంకర్లు నివృత్తి చేసి.. బ్యాంకు ద్వారా లభ్యమయ్యే సదుపాయాలు వారికి వివరించారు. ఎంఎస్ఎంఈ ఔత్సాహికులకు రుణం దరఖాస్తు కోసం ప్రభుత్వం యూనీఫైడ్ పోర్టల్ తయారు చేసి వాళ్లకు అందుబాటులోకి తీసుకురావాలని ఇండస్ట్రీస్ సెక్రటరీకి మంత్రి సూచించారు. ఈ సమావేశంలో ఎస్ఎల్‌బీసీ కన్వీనర్ శ్రీధర్‌బాబు, ఇండస్ట్రీస్ సెక్రటరీ డాక్టర్ ఎన్. యువరాజ్, ఎంఎస్ఎంఈ డవలప్‌మెంట్ కార్పొరేషన్ సీఈవో విశ్వమనోహరన్, ఏపీ ఎంఎస్ఎంఈ డవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎగ్జిగ్యూటివ్ డైరెక్టర్ సుధాకర్, ఎంఎస్ఎంఈ జాయింట్ డైరెక్టర్ విజయరత్నంతో పాటు ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ పొట్లూరి భాస్కరరావు, క్రెడాయ్ జీఎస్ మోహన్‌రావు, ఫుడ్ ప్రాసెసింగ్ సాంబశివరావు, రాజశేఖర్, కోవై రాధిక, ఏపీ టెక్స్‌టైల్స్ మిల్స్ అసోసియేషన్ సెక్రటరీ యూఎం. కుమార్, వివిధ రాష్ట్ర స్థాయి బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

## విజయవాడ జీజీహెచ్‌లో ఉచితంగా గుండె ఆపరేషన్‌లు చేస్తాం

డాక్టర్ రమేష్ హాస్పిటల్స్ యాజమాన్యం వెల్లడి

మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు సంసిద్ధత లేఖ అందజేత

ప్రజాభూమి ప్రతినిధి-విజయవాడ



విజయవాడ జీజీహెచ్‌లో ఉచితంగా బైపాస్ సర్జరీలు చేసేందుకు డాక్టర్ రమేష్ హాస్పిటల్స్ యాజమాన్యం ముందుకొచ్చింది. తమ సంస్థ 38వ వార్షికోత్సవ వేడుకల్ని పురస్కరించుకుని విజయవాడ జీజీహెచ్ కు వచ్చే పేదల్లో అవసరమైన వారికి తొలి దశలో నెలకు కనీసం 5 చొప్పున గుండెకు సంబంధించిన బైపాస్ సర్జరీలను చేస్తామని డాక్టర్ రమేష్ హాస్పిటల్స్ యాజమాన్యం ముఖ్య ప్రతినిధులు డాక్టర్ సుదర్శన్, రాజశేఖర్ వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు విజయవాడలో సంసిద్ధత లేఖను గురువారం అందజేశారు. శస్త్ర చికిత్సల అనంతర వైద్యాన్ని' టెలీ ఐసియు 'విధానంలో అందిస్తామని లేఖలో పేర్కొన్నారు. రమేష్ హాస్పిటల్స్ యాజమాన్య చొరవను మంత్రి ఆహ్వానించారు.